RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :175 బుధవారం , అక్టోబర్ 15, 2025, పేజీలు -20 వెల :5/-

## ప్రభాకర్ రావు ఐ క్లౌడ్ పాస్వర్డ్ రీసెట్ చేయండి.. సుప్రీం ఆదేశం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో మాజీ ఇంటలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు ఐ క్లౌడ్ పాస్వర్డ్ రీసెట్ చేయాలని సుప్రీం ఆదేశించింది. అలాగే ప్రభాకర్ రావుకు అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ పొడిగించిన న్యాయస్థానం.. తదుపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది.ఫోన్ ట్యాపింగ్ కేసుపై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీవీ నాగరత్నం, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా వాదనలు వినించారు. మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు కేసు దర్యాప్తుకు సహకరించడం లేదని.. ఆయనను కస్టోడియల్ ఇంటరాగేషన్‌కు అప్పగించాలని కోర్టుకు - మిగతా2లో

## మాగంటి సునీతా గోపీనాథ్‌కు బీ-ఫామ్ అందజేసిన కేసీఆర్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఈనెల 11న జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ భార్య సునీతా పేరు ఖరారు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాగంటి సునీతా గోపీనాథ్ కు పార్టీ -మిగతా2లో

## గ్రూప్-2 అభ్యర్థులకు తీపికబురు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గ్రూప్-2 అభ్యర్థులకు తెలంగాణ సర్కార్ తీపి కబురు చెప్పింది. ఈనెల 18న ఉద్యోగాలు పొందిన వారికి స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు వెల్లడించారు. నగరంలోని శిల్పకళా వేదిక కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. మంగళవారం ఈ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ⟶ 2లో

## గన్ వదిలి పెన్ వైపు..

**మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల 50 ఏళ్ళ ప్రస్థానం**



**విష్ణుష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 14, (తెలంగాణ పత్రిక)**

మల్లోజుల వేణుగోపాల్ రావు... 50 ఏళ్ల మావోయిస్టు ప్రస్థానం అనంతరం కొత్త మార్గం ఎంచుకుంది.. పార్టీ టాప్ లీడర్.. గన్ వదిలి పెన్ వైపు.. కదిలారు.. 2025 అక్టోబర్ 14 మహారాష్ట్ర గడ్చిరోలి పోలీసుల ఎదుట 60 మంది మావోయిస్టు క్యాడర్ తో కలిసి లొంగిపోయారు.. ఇది మావోయిస్టు ఉద్యమానికి పెద్ద దెబ్బగా చెప్పవచ్చు.. ఆయన లెటర్‌లలో చెప్పినట్టు, ప్రస్తుత పాత్ 'కంప్లీట్‌లీ రాంగ్ లీడర్‌షిప్ మిస్టేక్స్ వల్ల సెట్‌బ్యాక్స్, క్యాడర్లు అనవసర సాక్రిఫైసెస్ చేయకూడదు అని రాశారు..

**మల్లోజుల 50 ఏళ్ల ప్రస్థానం**

మల్లోజుల వేణుగోపాల రావు, తెలంగాణలోని కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో జన్మించారు. తెలుగు బ్రాహ్మణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన, బీకాం డిగ్రీ పూర్తి చేశారు. ఆయన -మిగతా2లో

## బీసీల వాదన వినకుండా కోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చింది



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీసీల వాదన వినకుండా తెలంగాణ హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందని ఎంపీ, బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి కన్వీనర్ ఆర్.కృష్ణయ్య వ్యాఖ్యానించారు. మంగళవారం బీసీ సంఘాల తెలంగాణ బంద్ పోస్టర్స్‌ని ఆర్.కృష్ణయ్య, కోదండరాం, జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘాల నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్స్‌పై హైకోర్టు స్టే ఇవ్వడంతో న్యాయం జరుగలేదని పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇచ్చి బీసీల నోటికాడి ముద్దను లాక్కుందని విమర్శించారు. బీసీలకు అవమానం, అన్యాయం జరిగిందని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. -మిగతా2లో

## క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఎంపికలో భాగంగా సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ జయ్ కుమార్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్ రావు లు ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. 2లో



## కదులుతున్న బస్సులో మంటలు

**●15 మంది సజీవదహనం**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాజస్థాన్ లోని జైసల్మేర్ లో మంగళవారంనాడు ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తైయాట్ ప్రాంతంలోని మిలటరీ స్టేషన్ సమీపంలో కదుపుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సులో మంటలు చెలరేగి 15 మంది సజీవదహనమయ్యారు.మరో 25 మంది గాయపడ్డారు. బస్సులోంచి దట్టమైన పొగలు రావడంతో డ్రైవరు వెంటనే బస్సులు నిలిపివేశారు. -2లో

## సునీతను అడ్డుకోండి..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సంబంధించి అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో కామెంట్లు చేసుకుంటున్నారు. తాజాగా, రహమత్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఆ సమావేశంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను తల్చుకుని ఆయన సతీమణి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత ఎమోషనల్ అయ్యారు. కన్నీళ్లు సైతం పెట్టుకున్నారు. -2లో

## మాగంటి సునీతని అవమానిస్తారా..

**మంత్రులపై బీఆర్ఎస్ ఫైర్**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , పొన్నం ప్రభాకర్ లు అవమానించారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు.మంగళవారం తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. మంత్రులకి అసలు మానవత్వం ఉందా...? అని ప్రశ్నించారు.ప్రజల నుంచి వచ్చిన స్పందనతో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. కమ్మ సామాజికవర్గం వాళ్లు ఓట్లు వేస్తే అదే సామాజికవర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి అయ్యారని పేర్కొన్నారు. అదే సామాజికవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ -మిగతా2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బయటపడ్డ బోగస్ ఓట్లు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బోగస్ ఓట్లు కలకలం రేపుతున్నాయి. వెంగళరావు నగర్‌లో నకిలీ ఓట్లు బయటపడ్డాయి. బూత్ నంబర్ 125లో 27 బోగస్ ఓట్లు ఉన్నట్లు ఎలక్షన్ కమిషన్ అధికారులు గుర్తించారు. ఒకే ఇంట్లో ఒకే వ్యక్తికి 3 ఓట్లు ఉండడంతో బోగస్ ఓట్ల బాగోతం బయటపడింది. దీంతో ఎన్నికల అధికారులకు ఇంటి యజమాని ఫిర్యాదు చేశాడు. తనకు తెలియకుండానే తన ఇంటి నెంబర్‌పై గుర్తుతెలియని వ్యక్తులు ఓటర్ కార్డులు పొందారని ఇంటి యజమాని చెబుతున్నాడు. ఇంటి ఓనర్ ఫిర్యాదుతో వెంటనే ఎలక్షన్ కమిషన్ అధికారులు విచారణ-మిగతా2లో

## భారత్‌లో మంగోలియా అధ్యక్షుడు పర్యటన



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మంగోలియా అధ్యక్షుడు ఖురేల్సుఖ్ ఉఖ్నా భారత్ నాలుగు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ఢిల్లీకి చేరుకున్నారు. ప్రధాని అతిథి గృహం హైదరాబాద్ వైట్‌హౌస్‌లో మంగోలియా అధ్యక్షుడికి ప్రధాని మోడీ ఘనంగా స్వాగతం పలికారు. ఇరునేతలు కరచాలనం చేసుకున్నారు. ప్రధాని గెస్ట్‌హౌస్‌లో ఇరునేతలు భేటీ అయ్యారు. అనంతరం ఖురేల్సుఖ్ హైదరాబాద్ వైట్‌హౌస్ ఆవరణలో ఇరు నేతలు కలిసి ఒక మొక్కను నాటారు.కాగా, మంగోలియన్ అధ్యక్షునితోపాటు ఆయన వెంట వచ్చిన ప్రతినిధి బృందం మహాత్మాగాంధీ స్మారకవిచిహ్నం రాజ్‌ఘాట్ వద్ద పుష్పగుచ్ఛముంచి మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. రాజ్‌ఘాట్ సందర్శక పుస్తకంలో ఉఖ్నా సంతకం చేశారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహాన్ని, పుస్తకాన్ని ఆయన బహూకరించారు.

## నీటిపారుదలశాఖలో భారీగా ఇంజినీర్లు బదిలీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 106 మంది ఇంజినీర్లను బదిలీ చేస్తూ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్‌వోసీల జారీ విషయంలో ఇంజినీర్లపై వచ్చిన ఆరోపణల-మిగతా2లో

## వైన్ షాపులపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫైర్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మునుగోడు నియోజకవర్గంలో వైన్స్ నడవనివ్వనని స్పష్టం చేశారు. పదవి ఉన్నా లేకున్నా ఒకటే అని.. తనకు ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని స్పష్టం చేశారు. టెండర్ వేసే వాళ్లు నిబంధనలు పాటించాలన్నారు. సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకే పర్మిట్ రూం లేకుండా వైన్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. దొంగ చాటుగా బెల్ట్ దుకాణాలకు సరఫరా, అధిక ధరలతో సిండికెట్‌గా మారి డూప్లికేట్ మద్యం -మిగతా2లో



## గాజా డిక్లరేషన్‌పై సంతకం చేసిన అమెరికా అధ్యక్షుడు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గాజాలో కాల్పుల విరమణను పటిష్ఠం చేయడానికి ఉద్దేశించిన డిక్లరేషన్‌పై తనతో పాటు ప్రాంతీయ నాయకులు సోమవారం సంతకం చేసినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఇది పశ్చిమాసియాకి ఒక అద్భుతమైన రోజని ప్రశంసించారు. ఇజ్రాయిల్ మరియు హమాస్ బందీలు మరియు ఖైదీల మార్పిడిని ప్రారంబించిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ నుండి ఈ ప్రకటన వెలువడింది. ముందుగా ఇజ్రాయిల్ బందీలకు ఆయన స్వాగతం పలికారు. ఇది గొప్పరోజని, -మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# ప్రభాకర్ రావు ఐ క్లౌడ్ పాస్వర్డ్ రీసెట్ చేయండి..

-మొదటి పేజీ **తరువాయి:** ఆయనను కస్టోడియల్ ఇంటరాగేషన్‌కు అప్పగించాలని కోర్టుకు తెలిపారు. కస్టోడియల్ ఇంటరాగేషన్ ద్వారానే నిజాలు బయటికి వస్తాయన్నారు. డిజిటల్ డివైసెస్‌లో డాటా ఫార్మా చేశారని.. ఐ ఫోన్, ఐ క్లౌడ్ పాస్వర్డ్ ఇవ్వడం లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం మారగానే హార్డ్ డిస్క్‌లో డేటా ధ్వంసం చేసినట్లు న్యాయవాదులు తెలియజేశారు. కొత్తగా 50 హార్డ్ డిస్కులు అక్కడ పెట్టారన్నారు. రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, జడ్జిలు, బిల్డర్లు, వ్యాపారుల ఫోన్లో టాప్ చేశారని సుప్రీంలో వాదనలు వినిపించారు. నక్సలైట్ల పేరుతో ఈ కార్యక్రమాలన్నీ చేసినట్లు తెలిపారు. డేటా మొత్తం డిలీట్ చేసి డివైసెస్ తమకు ఇచ్చారని తెలంగాణ ప్రభుత్వం తరపున న్యాయవాదులు వాదించారు. అలాగే.. మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు తరపున న్యాయవాది శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. ప్రభాకర్ రావు డివైస్ రీసెట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని.. ఆయనను 11సార్లు పిలిపించి 80 గంటల పాటు విచారణ జరిపినట్లు తెలిపారు. డేటాను ప్రభాకర్ డిలీట్ చేయలేదని డిపార్ట్మెంట్ డిలీట్ చేసిందని చెప్పారు. ప్రభాకర్ డిపార్ట్‌మెంట్‌లో ఒకరు కాదని..ఆయన్ను పెడతానని ముఖ్యమంత్రి బాహటంగా బెదిరించారంటూ అంటూ లాయర్ వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న సుప్రీం కోర్టు... ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో ప్రభాకర్ రావు ఐ క్లౌడ్ పాస్వర్డ్ రీసెట్ చేయాలి ఆదేశిస్తూ.. ప్రభాకర్ రావుకు అరెస్టు నుంచి మధ్యంతర రక్షణను పొడిగించింది. ఈకేసు తదుపరి విచారణను సుప్రీం కోర్టు నవంబర్ 18న మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది.

# గ్రూప్-2 అభ్యర్థులకు తీపికబురు

-మొదటి పేజీ **తరువాయి:** మంగళవారం ఈ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్-2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారని తెలిపారు. వీరిలో దాదాపు 16 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారని. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులందరినీ ఆహ్వానిస్తున్నట్లు సి.ఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటల లోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, సాధారణ పరిపాలన, రెవిన్యూ, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హెూం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి ప్రభుత్వ సర్వీస్ పట్ల ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

# గన్ వదిలి పెన్ వైపు..

-మొదటి పేజీ **తరువాయి:** మల్లోజుల వేణుగోపాల రావు, తెలంగాణలోని కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో జన్మించారు. తెలుగు బ్రాహ్మణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన, బీకాం డిగ్రీ పూర్తి చేశారు. ఆయన వయసు ఇప్పుడు సుమారు 70 ఏళ్లు. ఆయన అన్నయ్య మల్లోజుల కోటేశ్వరరావు (కిషన్‌జీ) కూడా ప్రముఖ మావోయిస్టు నాయకుడు, 2011లో పోలీసులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించారు. ఇది వేణుగోపాల్‌పై ప్రభావం చూపించి ఉండవచ్చు. 1970 చివర్లో కొండపల్లి సీతారామయ్య నాయకత్వంలో 16 ఏళ్ల వయసులోనే వేణుగోపాల్ మావోయిస్టు భావజాలంతో సంబంధం ఉన్న రాడికల్ స్టూడెంట్స్ యూనియన్‌లో చేరారు. అప్పటి నుంచి ఆయన అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారు. ముప్పాల లక్ష్మణ రావుతో సమకాలికుడిగా ఉద్యమంలో పని చేశారు. అంటే సుమారు 50 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో యాక్టివ్‌గా ఉన్నారు. వేణు గోపాల్ ప్రధానంగా పొలిటికల్, ఐడియాలజికల్ లీడర్‌గా పేరు తెచ్చుకున్నారు. మిలిటరీ ఆపరేషన్స్ కంటే భావజాలం, ప్రకటనలు, లెటర్స్ ద్వారా ఉద్యమాన్ని గైడ్ చేశారు. ఆయన పెన్-నేమ్ 'అభయ్', మరి అలియాస్‌లు సోను, భూపతి, వివేక్, రాజన్. సీపీఐ (మావోయిస్టు)లో ఆయన రైజ్ ఇంప్రెసివ్. సెంట్రల్ కమిటీ మెంబర్‌గా మొదలై, పొలిట్‌బ్యూరో మెంబర్‌గా ఎదిగారు. ఉద్యమం యొక్క చీఫ్ స్పోక్స్‌పర్సన్, ఐడియాలజికల్ హెడ్‌గా పనిచేశారు. వేణుగోపాల్ తర్వాత సెంట్రల్ మిలిటరీ కమిషన్ హెడ్ నంబాల కేశవ రావు (బసవరాజు) మరణం తర్వాత, సీపీఐ (మావోయిస్టు)ను లీడ్ చేసే ఫ్రంట్‌రన్నర్‌గా పరిగణించబడ్డారు. (బసవరాజు 2025 మేలో చత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్‌లో మరణించారు). వేణుగోపాల్‌పై 100కు పైగా కేసులు ఉన్నాయి. ఆయనపై కోటి రివార్డు ఉంది. ఆయన ఉద్యమంలో ఎన్నో లెటర్స్, స్టేట్‌మెంట్స్ ద్వారా పార్టీ పాలసీలను ప్రకటించేవారు. కానీ, ఇటీవల వరుస దెబ్బలతో మావోయిస్టు ఉద్యమం బలహీనపడటం, సెక్యూరిటీ ఫోర్సెస్ ఆపరేషన్స్ తీవ్రతరం కావటం వల్ల ఆయనలో మార్పు వచ్చింది. 2024-25లో 471 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లలో మరణించారు. 1,850 మంది లొంగిపోయారు.. ఈ నేపథ్యంలో 2025 ఆగస్ట్ 15న, వేణుగోపాల్ 'టెంపరరీగా ఆర్మ్‌డ్ స్ట్రగుల్‌ను అబాండన్ చేయడం' అనే టైటిల్‌తో ఒక లెటర్ రాశారు (సెప్టెంబర్ 17న రిలీజ్). ఇందులో ఆర్మ్‌డ్ స్ట్రగుల్‌ను తాత్కాలికంగా ఆపేసి, మెయిన్‌స్ట్రీమ్‌లోకి రావాలని, భవిష్యత్తులో ఇతర పొలిటికల్ పార్టీలతో కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఇది పార్టీలో రిఫ్ట్ క్రియేట్ చేసింది. నార్త్ బస్తర్, గడ్చిరోలి, అబుజ్‌మడ్ డివిజన్లు ఆయనకు సపోర్ట్ చేశాయి. కానీ, జనరల్ సెక్రటరీ తిప్పిరి తిరుపతి (దేవుజీ) రెబ్యూటల్ ఇచ్చి, ఇది ఆయన పర్సనల్ ఒపీనియన్ మాత్రమే అని, సరెండర్ చేయడం ద్రోహం అని అన్నారు. సెప్టెంబర్‌లో మరో లెటర్‌లో ఆయన ఆయుధాలు డౌన్ చేయడం గురించి ప్రస్తావించారు. పార్టీ సెంట్రల్ కమిటీ ఆయనకు ఆయుధాలు సరెండర్ చేయమని హెచ్చరించింది. లేదంటే ఫోర్స్‌ఫుల్‌గా ఆయుధాలు తీసుకుంటామని హెచ్చరిక చేసింది. వేణుగోపాల్ హెల్త్ డెటీరియరేట్ అవుతోంది, స్ట్రగుల్‌కు ఆయాసమవుతోంది అని రాశారు. చివరికి, అక్టోబర్ 6 లేదా అంతకు ముందు మావోయిస్ట్ పార్టీని వదిలేశారు.. వేణుగోపాల్ లొంగుబాటుతో మావోయిస్ట్ అగ్ర నేతలు ఇప్పుడు ఎలా స్పందిస్తారో ఎదురు చూడాలి..

# మాగంటి సునీతా గోపీనాథ్‌కు బీ-ఫామ్ అందజేసిన కేసీఆర్

-మొదటి పేజీ **తరువాయి:** తాజాగా మాగంటి సునీతా గోపీనాథ్ కు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. అదేవిధంగా ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరపున రూ.40 లక్షల చెక్కును కూడా అందించారు.ఈ సందర్భంగా మాగంటి సునీతా గోపినాథ్ వెంట ఆమె కూతుళ్లు, కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరులు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక జరుగుతున్నది.

## క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

-మొదటి పేజీ **తరువాయి:** ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కార్యకర్తల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా పార్టీ అధ్యక్షులు నియామకం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తమ అభిప్రాయాలను అబ్జర్వర్లకు స్వేచ్ఛగా తెలపవచ్చని కార్యకర్తలకు నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కదులుతున్న బస్సులో మంటలు..

-మొదటి పేజీ **తరువాయి:** నేషనల్ హైవేపై బస్సు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకోవడంతో కిలోమీటర్ల వరకూ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమీపంలోని ఆర్మీ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అగ్నిమాపక శకటాలు రంగంలోకి దిగి చుట్టుపక్కలకు మంటలు విస్తరించకుండా వెంటనే అదుపులోనికి తెచ్చాయి. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిపోయింది. అయితే అగ్నిప్రమాదానికి కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు.

# బీసీల వాదన వినకుండా కోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చింది: ఆర్.కృష్ణయ్య

-మొదటి పేజీ **తరువాయి:**

**బంద్‌కి సంపూర్ణ మద్దతు: కోదండరాం**

బీసీ సంఘాలు చెప్పిన అంశాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయని టీజేఎస్ అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. బీసీ బంద్‌కి ఇప్పటికే సంపూర్ణ మద్దతు ప్రకటించామని కోదండరాం పేర్కొన్నారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి: జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ రిజర్వేషన్స్‌ని అడ్డుకోవద్దని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ నెల 18వ తేదీన నిర్వహించే తెలంగాణ బంద్‌కి సంపూర్ణ మద్దతు తెలపాలని బీసీ జేఏసీ తెలంగాణ జన సమితి నేతలు తమ కార్యాలయానికి వచ్చి అడిగారని తెలిపారు. తమ కంటే ముందే బంద్‌కి కోదండరాం సంపూర్ణ మద్దతు తెలిపారని గుర్తుచేశారు. కోదండరాం మద్దతుతో బంద్ వందశాతం సక్సెస్ అయినట్లేనని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన నాయకుడు కోదండరాం అని ప్రశంసించారు జాజుల శ్రీనివాస్ గౌడ్.తెలంగాణలోని రెండున్నర కోట్ల బీసీల హక్కుల కోసం ఈ బంద్ చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ సమాజం ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులగణన చేపట్టిందని గుర్తుచేశారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్స్ కోసం బిల్లు రూపకల్పన చేశారని తెలిపారు జాజుల శ్రీనివాస్ గౌడ్. బీసీల నోటికాడి ముద్దను కొంతమంది లాక్కుంటున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్స్ వ్యతిరేకులారా.. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు. అఖిల పక్షాన్ని రాష్ట్రపతి, ప్రధానిని కల్పించాలని కోరారు. రాష్ట్రపతి, ప్రధాని అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే.. వారి ఇళ్ల ముందు ధర్నా చేపట్టాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ సూచించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. బయటపడ్డ బోగస్ ఓట్లు

-మొదటి పేజీ **తరువాయి:** బోగస్ ఓట్లు బయటపడటంతో వెంగళరావు నగర్ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ ఓట్లు చోరీ అవుతున్నాయంటూ కాలనీవాసులు మండిపడుతున్నారు. కాగా.. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో దొంగ ఓట్లు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. మొన్న యూసఫ్‌గూడలో దొంగ ఓట్లు బయటపడగా.. తాజాగా వెంగళరావు నగర్‌లో బోగస్ ఓట్ల బాగోతం బయటకొచ్చింది. వెంగళరావు నగర్‌లో ఒకే ఇంట్లో 27 ఓట్లు బయటపడగా.. వారిలో ఒక ఓటరు మాత్రమే ఆ ఇంట్లో నివసిస్తున్నాడు. మిగిలిన వారు ఎవరో కూడా తమకు తెలియదని యజమాని చెబుతున్నాడు. ఓనర్ భార్య మరణించడంతో ఆ ఇంట్లో యజమాని ఒక్కరే నివాసం ఉంటున్నాడు. ఓటర్ల జాబితాలో ఉన్న వారు ఎవరూ కూడా తమకు సంబంధించిన వారు కాదని, వాళ్లు ఎవరో కూడా తనకు తెలియదని ఇంటి యజమాని చెబుతున్నాడు. ఈ క్రమంలో దొంగ ఓట్లు ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై ఎన్నికల అధికారులు విచారణ చేపట్టారు.

# సునీతను అడ్డుకోండి..

-మొదటి పేజీ **తరువాయి:** సునీత కన్నీళ్లు పెట్టుకోవటంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఆయన మాట్లాడుతూ..'వేదికల మీద, రాజకీయ ప్రసంగాల మధ్య కన్నీళ్లు పెట్టుకుని సానుభూతి పొందాలని చూస్తున్నారు. రాజకీయ లబ్ధి కోసం కేటీఆర్, హరీశ్‌రావు డ్రామాలు ఆడుతున్నారు. సునీతను ఓదారుస్తున్నట్లు నటిస్తున్నారు. రాజకీయాల కోసం సునీతమ్మను ఇబ్బందిపెట్టడం భావ్యం కాదు. బీఆర్ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ ఎలాంటి అభివృద్ధి చెందలేదు' అని అన్నారు. వైరల్‌గా మారిన వీడియో.. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాగంటి సునీత గురించి మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ విజయ రెడ్డితో మాట్లాడుతున్నట్లుగా ఉంది. ఆ వీడియోలో పొన్నం.. 'కన్నీళ్లు పెట్టుకుంటూ క్యాంపైన్ చేస్తుంది. ఏదో ఒకటి చేసి అడ్డుకోండి. లేదంటే ఇబ్బంది ఐతది' అని అన్నట్లుగా ఉంది.

# మాగంటి సునీతని అవమానిస్తారా..

-మొదటి పేజీ **తరువాయి:** ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చనిపోతే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వచ్చిందని గుర్తుచేశారు. మాగంటి సునీత బిడ్డలు, కొడుకు ప్రచారం చేస్తే యాక్షన్ ఎలా అవుతుంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు శ్రీనివాస్ గౌడ్.మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు వెంటనే మాగంటి సునీతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతుంటే పక్కనే మేయర్ ఉన్నారని.. బీఆర్ఎస్ నుంచి గెలిచి మేయర్ కాంగ్రెస్‌లో చేరారని ఫైర్ అయ్యారు. ఈ విషయంలో మహిళా మేయర్ కనీసం స్పందించి ఉంటే బాగుండేదని చెప్పుకొచ్చారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చనిపోతే దేశవ్యాప్తంగా రాజీవ్ గాంధీ ఫొటోలతో ప్రచారం చేయలేదా..? అని నిలదీశారు. ఆడబిడ్డను మంత్రులు తుమ్మల, పొన్నం ప్రభాకర్ అవమానించారని ఫైర్ అయ్యారు. మంత్రుల భాషను మహిళలు గమనించాలని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

# గాజా డిక్లరేషన్‌పై సంతకం చేసిన అమెరికా అధ్యక్షుడు

-మొదటి పేజీ **తరువాయి:** ఇది కొత్త ప్రారంభమని అన్నారు. రెండేళ్ల గాజా యుద్ధం ముగిసిందా అని మీడియా ప్రశ్నించగా.. అవును అని సమాధానమిచ్చారు. గాజా శాంతి ఒప్పందంపై చర్చించడానికి ట్రంప్ షర్మ్ ఎల్-షేక్‌లోని ఒక రిసార్ట్‌లో పలువురు ప్రపంచ నేతలతో సోమవారం సమావేశమైన సంగతి తెలిసిందే. చర్చల అనంతరం ట్రంప్, ఈజిప్ట్, ఖతార్ మరియు టర్కీ నేతలతో కలిసి గాజా ఒప్పందానికి హామీదారులుగా ప్రకటనపై సంతకం చేశారు. ఈ ప్రకటన నియమాలు, నిబంధనలను మరియు పలు అంశాలను వివరిస్తుందని సంతకం చేయడానికి ముందు ట్రంప్ అన్నారు. గాజా శాంతి ప్రణాళికలో రెండవ దశ ప్రారంభమైందనది అన్నారు. దశలన్నీ ఒకదానితో ఒకటి కొద్దిగా మిశ్రమంగా ఉన్నాయని అన్నారు. హమాస్‌తో చర్చల్లో ఈజిప్ట్ అధ్యక్షుడు చాలా కీలక పాత్ర పోషించారని ట్రంప్ ప్రశంసలు కురిపించారు. అయితే ఈ శిఖరాగ్ర సమావేశానికి ఇజ్రాయిల్, హమాస్ ప్రతినిధులు హాజరుకాలేదు. పాలస్తీనా అధ్యక్షుడు మహమ్మూద్ అబ్బాసతో కూడా ట్రంప్ కొన్ని నిమిషాల పాటు సమావేశమయ్యారు. మొదటి దశలో భాగంగా ఇజ్రాయిల్, హమాస్‌ల మధ్య ఖైదీల, బందీల మార్పిడి ప్రారంభమైంది. ఇజ్రాయిల్ విడుదల చేసిన ఖైదీల్లో సుమారు 250 మంది భద్రతా ఖైదీలు ఉన్నారు. ఇజ్రాయిలీలను హత్య చేశారన్న ఆరోపణలపై వారిని నిర్బంధించింది. యుద్ధ సమయంలోనూ గాజాలో సుమారు 1700 మందిని ఇజ్రాయిల్ సైన్యం అదుపులోకి తీసుకుంది.

# వైన్ షాపులపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫైర్

-మొదటి పేజీ **తరువాయి:** ఊరి బయట ఉండాల్సిన వైన్ షాపులను సెంటర్లో పెడుతున్నారని మండిపడ్డారు. ఇతర జిల్లా, మండలాల వారు మునుగోడు షాప్స్‌కు టెండర్ వేయొద్దని అన్నారు. ప్రజల ఆరోగ్యం మెరుగుపర్చేలా ఎక్సైజ్ పాలసీని మార్చడంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా మద్యం షాపులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈనెల 18 వరకు టెండర్లు వేసేందుకు అవకాశం కల్పించారు. తెలంగాణ వ్యాప్తంగా 2620 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదలవడంతో జిల్లాల వారీగా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. గతంతో పోల్చితే దరఖాస్తు ఫీజు కూడా పెరిగింది. గతంలో ఒక్కో అప్లికేషన్‌కు రూ.2 లక్షలు ఉండగా.. ఈ ఏడాది ఆ ఫీజు కాస్తా మరో లక్ష పెరిగి రూ. 3 లక్షలుగా నిర్ణయించారు. ఈనెల 18 వరకు దరఖాస్తు చేసుకునేందుకు తుది గడువుగా నిర్ణయించగా.. దరఖాస్తు ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఈనెల 23న కొత్త మద్యం షాపులకు డ్రా తీయనున్నారు. ఈ డ్రాలో వైన్ షాపులకు లైసెన్స్ పొందిన వారు అదే రోజు మొదటి విడత చెల్లింపు మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ఆరు విడతలుగా లైసెన్స ఫీజు మొత్తాన్ని చెల్లించేందుకు అవకాశం కల్పించారు.

## నీటిపారుదలశాఖలో భారీగా ఇంజినీర్లు బదిలీ

-మొదటి పేజీ **తరువాయి:**

ఆధారంగా ప్రభుత్వం చర్యలకు తీసుకుంది. బదిలీ అయిన ఇంజినీర్లలో ఈఈలు, డీఈఈలు, ఏఈఈలు ఉన్నారు. గతంలో వచ్చిన ఆరోపణలతోపాటు, క్షేత్ర స్థాయిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు రావడంతో సమూల ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం క్షేతస్థాయి ఇంజినీర్లను బదిలీ చేసింది. హైదరాబాద్ సర్కిల్ పరిధిలోనే 60 మందికిపైగా ఇంజినీర్లపై బదిలీ వేటు పడటం గమనార్హం.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
బుధవారం,
అక్టోబర్ 15 2025
కరీంనగర్



## బోధన్ విజేత కాలేజీలో ఎంపీసీ చదువుతున్న విద్యార్థి అర్జున్ ఈరోజు ఉదయం కాలేజీ గేట్ ద్వారా పారిపోవడం జరిగింది

తెలంగాణ పత్రిక బోధన్. అక్టోబర్. 14:

నిజాంబాద్ జిల్లా బోధన పట్టణంలోని విజేత జూనియర్ కాలేజీలో ఎంపీసీ చదువుతున్న ఎల్ అర్జున్ అనే విద్యార్థి ఈరోజు ఉదయం కాలేజీ నుండి వెళ్లిపోయాడు ఇప్పటివరకు ఎక్కడ ఉన్నాడు కూడా తెలియడం లేదు కాలేజీకి జమాన్యం తన తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరిగింది ఇంటికి వచ్చాడా అని అడగడంతో రాలేదు అని సమాధానం ఇచ్చారు. విద్యార్థి గ్రామం పుణ్య నాయక్ తండ మండల్ కల్హేర్ డిస్టిక్ నారాయణఖేడ్ చెందిన విద్యార్థి తల్లిదండ్రులు క ళాశాలకు వచ్చి తన కుమారుని గురించి కళాశాల యజమానిని ప్రశ్నించగా వారు తల్లిదండ్రులకు నచ్చజెప్పి బోధన్ పోలీస్ స్టేషన్కు వచ్చి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది కంప్లైంట్ తీసుకున్న సీఐ వెంకటనారాయణ విద్యార్థి తను ఒక ఉత్తరం రాయడం జరిగింది అందులో ముఖ్యంగా నాకు కళాశాల నచ్చలేదు నేను వెళ్ళిపోతున్నాను



ఆర్మీలో వెళ్లాలని ఆశతో బయటకెళ్ళిపోయాను అని రాయడం జరిగింది అయితే ఇది కళాశాల యజమాన్యం నిర్లక్ష్యమా లేదా అక్కడ పనిచేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యమా అనే విషయం అంతు పట్టడం లేదు కళాశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విజేత కాలేజీ సిబ్బంది తల్లిదండ్రులు వేల రూపాయలు ఫీజులు కడుతూ చదివిస్తుంటే మా పిల్లవాడు ఈరోజు ఈ కాలేజీ నుంచి ఎలా వెళ్ళిపోయాడు అని ఆందోళన చెందుతున్నారు ఈ కాలేజీ పై ప్రభుత్వ అధికారులైన ఎడ్యుకేషన్ ఆఫీసర్ మరియు జిల్లా కలెక్టర్ తక్షణమే కాలేజీలో సదుపాయాలు కరెక్ట్ గా ఉన్నాయా లేదా మరియు విద్యార్థుల పట్ల సిబ్బంది ఎలా ప్రవర్తిస్తున్నారు పై అధికారులు అడిగి తెలుసుకోవాల్సిందిగా వారి యొక్క తల్లిదండ్రులు మరియు ప్రజలు ఆందోళన చెందుతున్నారు మా కుమారుడు మాకు అప్పచెప్పాలని తల్లిదండ్రులు తమ బాధను వెళ్ళబోసుకుంటున్నారు

## మృతుని కుటుంబానికి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేత

చిన్నకోదూరు/సిద్దిపేట, అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక):

ఇటీవల సిద్దిపేట జిల్లా చిన్న కోదూర్ మండల గ్రామాల భవన నిర్మాణ కార్మిక యూనియన్, అనంతసాగర్ భవన నిర్మాణ కార్మికుడు మెట్ల సాయిలు మేస్త్రీ మృతి చెందాడు. ఈమేరకు మంగళవారం మృతుని భార్య లచ్చవ్వక రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చెరుకు నారాయణ మాట్లాడుతూ భవనాలు నిర్మించటంలో కార్మికులే ముఖ్యపాత్ర పోషిస్తారు



కాబట్టి వారికి కష్టసుఖాలు తెలుసుకుని ప్రభుత్వాలు ఆదుకోకుండా మమ్ములను చిన్నచూపు చూడడమే దారుణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు దాని కార్మికులను గుర్తించి కార్మికులకు లేబర్ ఆఫీస్ దారా మాకు ఏ పని అయినా గుర్తించి మాకు పనులు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జె. శంకరయ్య, ఎం.ఎల్లం, జె.రమేష్, ఎం.లింగం, కె.రాజు, బి.లింగం, బత్తుల మల్లేశం, అనంతసాగర్ గ్రామ అధ్యక్షులు మెట్ల వేణు, డి కనకయ్య, జి భూమయ్య, భక్తుల రమేష్, నరసయ్య, మండల కమిటీ సభ్యులు 19 గ్రామాల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఎస్ సి రెండో దశ కాలువకు భీమ్ రెడ్డి నరసింహారెడ్డిపేరు పెట్టాలి

**-కలెక్టర్కు వినపత్రం అందజేసిన జబ్బర్**

కామారెడ్డి ,అక్టోబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

కామారెడ్డి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ పార్లమెంటు సభ్యులు, ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు,అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి (బి.ఎన్) పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పుడు ప్రస్తుత సూర్యపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం పనిగిరి (ప్రగతి నగర్) వద్ద శ్రీరాంసాగర్ రెండవ దశ (ఎస్సారెస్పీ)కు 1996 మార్చ్ 6న శంకుస్థాపన చేశారు. దీనివల్ల గోదావరి నది జలాలతో వరంగల్, ఖమ్మం,నల్గొండ జిల్లాలలో 30 మండలాలలో 4 లక్షల 30 వేల ఎకరాలకు సాగునీటిని అందించే నీటి పారుదల పథకం ఇది.ఈ గొప్ప మహత్తర కార్యక్రమానికి బి ఎన్ కల్పించి పూనుకున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ అన్నారు. 2008లో కామ్రేడ్ బి ఎన్ అమరులు అయిన నాటినుండి నేటి వరకు ఈ ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్టుకు కామ్రేడ్ బి ఎన్ గారి పేరు పెట్టాలని ఎం సి పి ఐ(యు) ఆధ్వర్యంలో



ఆనాటి రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవిస్తూనే ధర్నాలు, నిరాహార దీక్షలు, పాదయాత్రలు లాంటి అనేక కార్యక్రమాలు చేయడం ప్రజలను భాగస్వామ్యం చేస్తూ డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి ఎం సి పి ఐ (యు) తీసుకెళ్లడం జరుగుతూ వచ్చింది. కానీ నిన్న 12/10/2025 తుంగతుర్తి లో జరిగిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎస్సారెస్పీ రెండవ దశకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి పేరు పెడతామని ప్రకటించారు.24 గంటలు ఇందుకోసం జీవోను తెస్తామని బహిరంగంగా ప్రకటించారు. వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో తుపాకీ చేతపట్టి దొరలకు భూస్వాములకు నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసి దున్నే వానికి భూమి కావాలని 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర బిఎన్ కి ఉంది. చివరి ప్రాణం పోయే వరకు ప్రజల కోసం తపించి జీవించిన ఉత్తమ పార్లమెంటెన్, అలుపెరుగని కమ్యూనిస్టు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి గారు. ఆ ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టాలని 17 సంవత్సరాలుగా ఎం సి పి ఐ (యు)చేస్తున్న పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం పక్కనపెట్టి వారి రాజకీయ ప్రయోజనాల కోసం మెజార్టీ ప్రజల అభిప్రాయాన్ని కాదని ఈరోజు రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి పేరు పెట్టడం సవాబు కాదంటూ,రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకొని కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి పేరు ను ఎస్ ఆర్ ఎస్ పి రెండవ దశ కు ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నరసింహులు పరుశురాం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# క్షిపణి పీతమహుడు కలామ్ జయంతి నేడు

**-శేషారావు లెక్చరర్ ఇన్ సీవీక్స్**

కామారెడ్డి ,అక్టోబర్ 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నేడే ఏ.పి.జె. అబ్దులకలాం జయంతిఆయన ప్రతి అడు గు ఆలోచ న భారత దేశాన్ని 2020 వర కు అన్ని రంగాలలో అభివృ ద్ధిని ఆకాంక్షించారు. మరియు ప్రయత్నించారు.అది నిజం అయిందా అంటే కొంత సందే హం తప్పదు.అవుల్ పకీర్ జైనులోద్దిన్ అబ్దుల్ కలామ్. ఆయన ఒక పడవ నడిపే తండ్రి, తల్లి సాధారణ పేద ఉమ్మడి కుటుంబం లో పుట్టి తండ్రి కి సహాయంగా పేపర్ బాయ్ గా పనిచేసిన కష్ట జీవి.తల్లి తను చిన్న కొడుకు చదు వు కోవడం తో కొంచం ఎక్కువ అన్నంపెట్టేది.మొదట్లో తిరు చిరాపల్లి లో ఎం.ఎస్సి ఫిజిక్స్ పూర్తి చేసిన ఆయనకు సంతృ ప్తి లేదు.మద్రాస్ యూనివర్సిటీ లో "ఏరో నాటికల్ స్పేస్ ఇంజినీర్ "పూర్తి చేసినారు.ఇస్రో లో శాస్త్ర వేత్తగా చేరి అనేక పరిశోధన లకు ఆద్యుడు గా మరినారు. పి.ఎస్.ల్.వి, ఎస్.ఎల్.వి 3 లాంటి స్వదేశీ పరిజ్ఞానంతో క్షిపణుల తయారీ లోకీలక పాత్రవహించారు.1998 లో పోఖ్రన్ అణు పరీక్షల నిర్వహ ణలో బాగస్తుడు అయ్యి అణ్వయుధ లు



కల్గిన దేశాల స్థానంలో నిల్పినారు.ది హిస్టరీ ఛానెల్ మరియు జియో ఛానె ల్ వారు నిర్వహించిన దానిలో 2 వ స్థానంలో ఉంది.ఆయన ముస్లిం గా ఖురాన్ ఎంత చది వేవారో భగవత్ గీత అంతే చదివే వారు.పరమత సాహ నం తోపాటు మానవత్వం మెండు గల వాడు 11 వ రాష్ట్రపతిగా 90 శాతం పైగా మెజారిటీ తో ఎన్నికయ్యారు పూర్తి స్థాయిలో కర్తవ్యానిర్వ హన తో పనిచేసి వ్యక్తి భారత దేశం లో ఏ ఒక్క వ్యక్తి వ్యతిరే కించనివ్యక్తిత్వంఅతనిది.ముస్లిం పద్ధతి ప్రకా రం వివాహం చేసుకోక పోవడం తప్పు కానీ జీవితాంతం బ్రహ్మచారి గా ఉన్నారు.ఆయన శకాహారి. ఒక లక్ష మంది విద్యార్థులతో సంభాషించాలని లక్ష్యం తో పనిచేసినడు బోధన వృత్తి అంటే ఎంతో ఇష్టం రాష్ట్ర పతి తర్వాత ఎన్నో విశ్వవిద్యా లయల్లలో వివిధ అంశాలపై మాట్లాడినాడు.40 విశ్వవిద్యా లయల నుండి 7 గౌరవ డాక్టరే ట్స్,పద్మభూషణ్,పద్మవిభూషణ్ తో పాటు భారత రత్న కూ డా అందుకున్నారు.ఇవన్నీ ఒకే ఎత్తు కేవలం ఒక డ్రెస్ ,లాప్ టాప్ ,గ్రంథాలు తప్ప ఏమీ ఉంచుకోలేదు.ఎన్నో అద్భు తమైన పుస్తకాలు రాసినారు రు.2015 జులై 27 నాడు షిల్లాంగ్ లో ఐ.ఐ.ఎం లో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కుప్పకూలినడు. కలలు కనండి,వాటిని చేరడా నికిప్రయత్నించండి.ఆయన లాంటి ఒక వ్యక్తిత్వం ఉన్న భారతదేశం చేసుకున్న పుణ్య ఫలం.ఆయన ఆశయాలు సాధనకు నిబద్ధతతో కూడిన యువత తో సాధ్యం. అప్పుడే అతనికి నిజమైన జయంతి మరియు నివాళి.ఆయన భార తదేశాన్నిఏస్థాయిలోఉహించారో ఆ స్థాయి లో నిలిపే బాధ్య త నిస్సందేహంగా యువతదే.

# రోడ్డుపై వెళ్లాలంటే ముక్కు మూసు కోవాల్సిందే

సదాశివపేట, అక్టోబర్ 14,(తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణంలోని ప్రధాన జాతీయ రహదారి రోడ్డు పక్కన పందులు స్వైర విహారం చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో చెత్త వేయడానికి డంపింగ్ యార్డ్ ఉన్న కొంతమంది స్థానిక అయ్యప్ప గుడి సమీపంలోని ప్రధాన జాతీయ రహదారి పక్కన రోడ్డుపై చెత్త వేయడంతో పందులు స్వైరవేరం చేస్తూ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది



ఏర్పడుతుంది రోడ్డుపైకి పందులు రావడంతో ప్రమాదం వాటిల్లుతుందని, అలాగే రోడ్డుపై ప్రయాణించాలంటే దుర్వాసనతో ముక్కు మూసుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదంటే ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 14

జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల పట్టణం లో అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణంలో వివిధ వార్డులలో టియుఎఫ్ఐడిసి జనరల్ ఫండ్ తో చేపట్టిన రోడ్ల డ్రైనేజీ పనులు వర్షాల వల్ల నిలిచిపోయాయి. అట్టి పనులు రేపటి నుండి యదావిధిగా ప్రారంభించాలి.ప్రజలకు అత్యవసరం ఉన్న చోట పనులు త్వరిత గతిన ప్రారంభించాలి.పలు సమస్యలు వివిధ కారణాలతో నిలిచిపోయిన కొన్ని పనులు వేరే వార్డులకు, వార్డులో ఇతర ప్రాంతాలకు మార్చాలని అన్నారు.నాణ్యతతో పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పూర్తి అయిన పనులకు త్వరిత గతిన బిల్లులు చెల్లించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్,డిఇ లు ఆనంద్, వరుణ్ ఎఇ లు శరన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీ ఎం అర్ ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

తెలంగాణ పత్రిక(బోయినిపల్లి అక్టోబర్,14)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి వెళ్ళి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అందజేసిన పోలీసులు

వాంకిడి అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన తాక్సాండె ప్రేమ్ సాగర్ 5 రోజుల క్రితం బస్టాండ్ ప్రాంగణంలో తన రెడ్ మీ13 సీ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నారు. తర్వాత "మీ సేవ" ద్వారా మొబైల్ మిస్సింగ్ గురించి పోలీసులకు దరఖాస్తు ద్వారా పిర్యాదు ఇవ్వగా, సీఈఐఆర్ పోర్టల్ ద్వార ట్రేస్ చేసి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను గుర్తించి, సోమవారం ఉదయం బాధితునికి మండల ఎస్సై దుర్గం మహేందర్ అందజేశారు. ఈ సందర్భంగా టెక్ టీమ్ కానిస్టేబుల్ నయీమ్ ను ఎస్ఐ అభినందించారు. ఎవరైన తమ సెల్ఫోన్ పొగుట్టుకున్నా చోరికి గురైనా వెంటనే పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ ను గుర్తించి అప్పగిస్తామని ఎస్సై మహేందర్ తెలిపారు.

## షబ్బీర్ అలీ ని కలిసిన మెకానిక్ అసోసియేషన్ వారు

కామారెడ్డి , అక్టోబర్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని కలిసిన మెకానిక్ అసోసియేషన్ సభ్యులుమెకానిక్ అసోసియేషన్ సభ్యుల సమస్యల ను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించవలసిందిగాజిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు షబ్బీర్ అలీ వారికి వివరించారు గత కొన్ని సంవత్సరాలుగా తాము ఎన్నో సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నామని వారు సభ్యురాలికి విన్నవించగా ఈ మేరకు షబ్బీర్ అని జిల్లా కలెక్టర్తో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా సూచించారు

## మున్సిపల్ సిబ్బందికి అండగా బీజేపీ నాయకుడు సుధాకర్

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక



జిన్నారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు నాలుగు నుంచి ఐదు నెలలుగా జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిలో వారికి అండగా బీజేపీ నాయకుడు, సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు పూడూరి సుధాకర్ ముందుకు వచ్చారు. జిన్నారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి నెలరోజులపాటు సరిపడా బియ్యం, సబ్బులు మరియు నిత్యావసర వస్తువులను సుధాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కార్మికులు సమాజానికి ఎంతో ముఖ్యమైన సేవ అందిస్తున్నారు. ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్, ఏర్పుల విరేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 70 మందిపై కేసులు



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 14

హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు గురువారం నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 72 ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు నమోదయ్యాయి. ఇందులో 70 మంది మద్యం తాగి వాహనాలు నడపగా, ఇద్దరు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతారెడ్డి తెలిపారు. ఈ కేసులపై కోర్టు జరిమానాలు విధించినట్లు ఆయన పేర్కొన్నారు.

## లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మాధవరం



కూకట్‌పల్లి అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారి ఆపదలో సంజీవనిలా ఆదుకుంటున్నదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్ కు చెందిన షయిస్తా సమ్రీన్ కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోని ప్రజలందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా ఇస్తుందన్నారు. బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందే విధంగా తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



మఠంపల్లి, అక్టోబర్ 14(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు మంగళవారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హెూమములు జరిగినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కల్యాణంలో పీటలపై పాల్గొన్న దంపతులు సిహెచ్ వేణు వారలు పాల్గొన్నారు. ఈరోజు దేవాలయం నిత్య అన్నదానంలో 110 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

## ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

-జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 14



శాంతి భద్రతలు,సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువత,ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా తీసిన మూడు ఫోటోలు,3 నిమిషాలు నిడివి గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 23 వ తేదీ సాయంత్రంలోగా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు. 10 x 8 సైజ్ ఫోటోలను,షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో మీ పూర్తి వివరాలతో అందజేయాలని జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫోటోలను రాష్ట్ర స్థాయి పోటీల గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందన్నారు.

## నూతన బూత్ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన గచ్చిబౌలి కార్పొరేటర్,







-బూత్ స్థాయి ప్రచారమే విజయానికి మూలం,
-బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న గచ్చిబౌలి కార్పొరేటర్,
-జూబ్లీహిల్స్ గడ్డపై కాషాయ జెండా ఎగరాలి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 14.

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా లో బీజేపీ కార్యాలయం లో బిజెపి బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హాజరైనారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో యువత, బిజెపి కార్యకర్తలు,నాయకులు బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలపై బూత్ కమిటీ సభ్యులు చేపట్టవలసిన కార్యక్రమాలను, బిజెపి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు బూత్ స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం పై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టడంతో పాటు బూత్ స్థాయిలో ప్రతి ఓటర్ ను కలవాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించాలని తెలిపారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెల్లాలని కార్యకర్తలకు సూచించారు. ఎన్నికలు గెలవాలంటే బూత్ కమిటీల పనితీరు మెరుగుగా ఉండాలని అభిప్రాయపడ్డారు. రెండు పార్టీల పాలనలో ప్రజలు విసిగిపోయి బిజెపి వైపు చూస్తున్నారు. ఈసారి జూబ్లీహిల్స్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. క్షేత్ర స్థాయిలో కష్టపడ్డ వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని అలా కష్టపడ్డ వారిని ఈ రోజు ఈ బూత్ స్థాయిలో నియమించడం జరిగిందని తెలిపారు. పదవులు దక్కించుకున్న వారికి అభినందనలు తెలుపుతూ వారికి నియామక పత్రాలు అందజేశారు. ఓ బి సి మోర్చా అధ్యక్షులు రాకేష్, ఉపాధ్యక్షులు కులదీప్ సింగ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సునీల్ సింగ్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు శ్యామ్ రాథోడ్, ఉపాధ్యక్షులు నర్సింగ్ నాయక్, జనరల్ సెక్రెటరీ శ్రీశైలం, ఎస్సీ మోర్చా అధ్యక్షులు గోపాల్,జనరల్ సెక్రెటరీ సహదేవ్, ట్రెజరర్ సాయినాథ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు వంశీ గౌడ్, విక్రమ్ గౌడ్, జనరల్ సెక్రెటరీ విష్ణు, రాకేష్ గౌడ్, సెక్రెటరీ జ్ఞానేశ్వర్, ట్రెజరర్ సాయితేజ. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్, మాదాపూర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్,రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, మాజీ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకురాలు శ్రీమతి వరలక్ష్మి ధీరజ్, ఉదయలక్ష్మి, అసవరి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, నరసింహారావు, సురేష్, అశోక్, సంజీవ,నరేందర్ ముదిరాజ్, నరేందర్ యాడ్, శ్యామ్ యాదవ్, కిషన్ గౌలి, బబ్లూ సింగ్, దినేష్ యాదవ్,శ్రీకాంత్ రెడ్డి, సుమన్ , ప్రకాశ్,సామ్రాట్ గౌడ్, శ్రీను, రాజు, సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధి దిశగా చర్యలు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్టలో ఉన్న శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలపై చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ గారు దేవస్థానం అభివృద్ధి ప్రణాళికలపై బిహెచ్ఇఎల్ కంపెనీకి చెందిన ఉన్నతాధికారులను ఈ రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ పరిసరాల అభివృద్ధి, సౌకర్యాల విస్తరణ, రహదారి సదుపాయాలపై వివరణాత్మకంగా



చర్చించగా అధికారులు సానుకూలంగా స్పందించారు. సమావేశంలో బిహెచ్ఇఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఫైనాన్స్) కె. భారనిధర రాజా, జనరల్ మేనేజర్లు పీ.వి. అరుణ్ కుమార్ (ఫైనాన్స్), సుమిత్ హాజ్రా (సీఎం), అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు వి. మాధవరావు, బి. రమేష్ (ఫైనాన్స్), మేనేజర్లు నంద కిషోర్ యాదవ్, పంతులు విశ్వనాథం, సతీష్ పూరెళ్ల (ఫైనాన్స్) తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద పంతులు, ఆలయ సహాయకుడు మల్లికార్జున్ రెడ్డి, ధర్మకర్తలు దండు నిర్మల రమేష్ యాదవ్, టి. లక్ష్మీకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు ప్రారంభించండి

-పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్
-టెండర్ ప్రక్రియలను వేగవంతం చేయండి

సంగారెడ్డి అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో కలెక్టర్ సమీక్ష. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలని, జిల్లాలో రోడ్డు రవాణా సౌకర్యాలు లేని గిరిజన తండాలకు వెంటనే రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రధాన రోడ్లతో ఆ గిరిజన తండాలు అనుసంధానమయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ,ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి, జిల్లా



గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ౹ జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, మట్టి రోడ్లను త్వరితగతిన మరమ్మతు చేసి, రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు కలుగకుండా పునరుద్ధరించాలని కలెక్టర్ సూచించారు. ఎస్టీ-ఎస్డిఎఫ్ నిధులు సమర్థవంతంగా వినియోగించి, రహదారి కనెక్టివిటీ కల్పించాలని అన్నారు . గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పంచాయతీరాజ్ విభాగం నుండి మంజూరైన రహదారుల పనులకు టెండర్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పాడైపోయిన రోడ్లు ,కల్వర్ట్స్ లకు ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదనలు తీసుకుని తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను కూడా సమీక్షించారు. గిరిజన తండాలకు రహదారి కనెక్టివిటీ, అన్ని ప్రధాన తండాలలో రహదారులు అందుబాటులోకి వచ్చేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న రోడ్ పనులపై వివరాలను అధికారులు సమర్పించారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగాధిపతులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీని ఓడిస్తాం

-జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో నేడు నామినేషన్ వేసిన... ఓయూ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, భూ పరిరక్షణ సమితి అధ్యక్షుడు సపావట్ సుమన్ నాయక్...

మఠంపల్లి, అక్టోబర్ 14(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో నామినేషన్ వేసిన గిరిజన లంబాడి ముద్దుబిడ్డ సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్య తండా గ్రామానికి చెందిన ఓయూ జెఏసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సఫావట్ సుమన్ నాయక్, ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రజా ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు కావస్తున్న లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వని పరిస్థితి ఇప్పటికైనా ముఖ్యమంత్రి కళ్ళు తెరిచి లంబాడీలకు తక్షణమే మంత్రి పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్




చేశారు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం గుర్రంపోడు 540 సర్వే నెంబర్లు లో సేద్యం చేసుకుంటున్నా లంబాడీలకు పోడు భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాలు మంజూరు చేయాల ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న గిరిజన తెగలు ఆదివాసులకు, లంబాడీలకు మధ్య చిచ్చు పెట్టి మంత్రివర్యులు సీతక్క డైరెక్షన్లో నడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి దీని మీద వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తామని చెప్పడం జరిగింది.. అదేవిధంగా కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గప్రజలు నా పిల్లలు అంటున్న మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ రెండు నియోజకవర్గాల నుండి లంబాడీలకు ఉపముఖ్యమంత్రి లేదా మంత్రి పదవి ఇవ్వకుండా మా గిరిజనులని మోసం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నలభై లక్ష్యలు జనాభా కలిగిన ఏకైక సింగల్ లార్గెస్ట్ కామ్యూనిటీ అయినా లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.. లేనిపక్షంలో జూబ్లీహిల్స్ బై ఎలక్షన్లు కాంగ్రెస్ పార్టీని ఓడిస్తామని డిమాండ్ చేశారు.

## నార్నే శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ దొడ్ల

కూకట్‌పల్లి అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)

హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా అల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, హైదర్ నగర్ 123 డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్ ను అన్నిరంగాల్లో గణనీయంగా అభివృద్ధి చేస్తున్నారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, కాశినాథ్ యాదవ్, బాబు, బాలు తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధ రాములు విద్యార్థి దశ నుండే పోరాట ప్రతిమ గల వ్యక్తి

**-బి ఎల్ టి యు రాష్ట్ర అధ్యక్షుడిగా సిద్ధ రాములు**

కామారెడ్డి ,అక్టోబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

విద్యార్థి దశ నుండే సిరిగాధ సిద్ధ రాములు విద్యార్థుల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ ధర్నాలు రాస్తారోకోలు చేస్తూ తను ఆకర్షితుడై ప్రస్తుతం బీడీ కార్మికుల సమస్యలపై అలిపిరి పోరాటాలు చేస్తూ కార్మికులందరికీ మద్దతును పొందుతున్నారు ఈ సందర్భంలో బహుజన బీడీ కార్మిక సంఘం సభ్యులు కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం మల్కాపూర్ కు చెందిన సిద్ధరాములు రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకున్నారు పదవి దక్కడం ఈ ప్రాంత ప్రజలకు ఆనందం కలిగించి ది.అక్టోబర్,11,12,తేదీల్లో నిజామాబాదు లో జరిగిన తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైనా సిరిగాద సిద్దిరాములుసిద్దిరాములు పోరాటాల చరిత్ర నక్సలిజం నుండి బహుజననిజం వరకు మూడున్నర దశాబ్దల ఉద్యమ జీవితంలో కామ్రేడ్ సిరిగాద సిద్ది రాములు ఎన్నోఎన్నెన్నో ఆటుపోట్లను అధిగమిస్తూ మార్క్సిజం అంబేద్కరిజం ఆలోచన విధానంతో కూడిన రాజకియ పోరాటం చేస్తున్న బహుజన కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు, కామ్రేడ్ సిరిగాద సిద్ది రాములు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సిపిఐ ఎంఎల్ జనశక్తి పార్టీ అనుబంధ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం -పిడిఎస్ యూ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్ల లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అవిశ్రాంతంగా కృషి సల్పిన సిద్ది రాములు. కార్మిక ఉద్యమ పోరాటం అనుభవాలు కామారెడ్డి జిల్లా బీబీ పేట మండలం, మల్లాపూర్ గ్రామానికి చెందిన సిరిగాద నర్సవ్వ,నాగయ్య లకు చిన్న కూమరుదు సిద్ది రాములు 1972,మే 1 న ప్రపంచ కార్మిక దినోత్సవం నాడు జన్మించారు. తాను చిన్న వయసులోనే 1987,88,సంవత్సరంలో 9,వ తరగతిలో నే, విప్లవ విద్యార్థి ఓనామలు నేర్చుకున్న సిరిగాద సిద్దిరాములు9,వ తరగతిలోనే విద్యార్థి సంఘం ఎన్నికలలో పిడిఎస్యు ప్యానల్ పై స్కూల్ ల్లో ఎన్నికలలో పోటీ చేసి,ప్రదాన కార్యదర్శి గెలిచారు. ఆ తర్వాత 1999,సంవత్సరంలో తన ఊరుకి నక్సలైట్ల చుద్దులు మొసుకొచ్చారు, ఒకటి రెండు సంవత్సరం పాటు పోలీసు నిర్బంధం వల్ల ఆజ్ఞత జీవితంలో ఉన్నారు...అనంతరం దోమకొండ జూనియర్ కళాశాల లో పిడిఎస్యు పోరాటం సాగించారు, 1990,సంవత్సరంలో ఏబీవీపీ దాడుల్లో తీవ్రమైన గాయాలతో హాస్పిటల్లో చేరారు. ఏపీ విపిలోని కొన్ని ఆరాక మూకలు కళాశాలలో విద్యార్థి, విద్యార్థులను ర్యాగింగ్ చేస్తే దాని వ్యతిరేకంగా విద్యార్థులను కూడగట్టి ఏపీ విపి దాడులను విద్యార్థులతో కలిసి ప్రతిఘటించారు. 1990 లో పిడిఎస్యు నిజామాబాద్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి గా ఎన్నికయ్యారు. కామ్రేడ్ మరోజు వీరన్న రాష్ట్ర అధ్యక్షులు గా,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఉన్న కాలంలో అయన నాయకత్వ న రాష్ట్ర కమిటీ లో సిద్ది రాములు 1988,నుండి,1998,సంవత్సరం ,దాదాపు 10,సంవత్సరాల పాటు,ఉమ్మడి జిల్లాలో విద్యార్థుల సమస్య పై సాంఘీక సంక్షేమ విద్యార్థుల సమస్య పై 33 మండల్లో స్తైకిల్ యాత్ర ద్వారా సర్వే చేయడం జరిగింది. కామారెడ్డి డిగ్రీ కళాశాల ప్రభుత్వ భూమి దురాక్రమణ,చేరాదు చేసిన పోరాటం, ప్రభుత్వ భవనం లో కోంత మంది బాల్సిన వర్గాల వారు జూదం,(ప్యాకట ) ను రద్దు చేయించి,ఆ భవనం ను ప్రభుత్వం స్వాదినం చేసుకునే వరకు పోరాటం చేయడం వల్ల ఇప్పుడు ఆ భవనం లో కామారెడ్డి తహసీల్దారు కార్యాలయం ఏర్పాటు చేశారు సార వ్యతిరేక ఉద్యమం లో ముందు భాగంలో ఉండి పోరాటం సాగించారు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ఐక్య వేదిక ఆద్వర్యంలో వేలాది మంది ప్రజలు ను సమీకరణ చేయడం జరిగింది,బీబీ పేట మండలం ను ప్రత్యేక మండలం ఎర్పాటు చేయాలని పోరాటం చేశారు, విద్యుత్ చార్జీలు పెంపుకు వ్యతిరేక పోరాటం సాగించారు కామారెడ్డి లో అక్రమ పైనాన్స్ ల ద్వారా ప్రజల ను నిలువు దోపిడీకీ వ్యతిరేకంగా,మద్యపాన నిషేధం ఉద్యమం, గుట్కా,మట్కా,వ్యతిరేక ఉద్యమం చేశారు. క్యాపిటేషన్ పిజు ,మెడికల్ డెంటల్ కాలేజ్ అక్రమ డోనేషడ్లకి వ్యతిరేక పోరాటం ముఖ్య మంత్రి జర్దన్ రెడ్డి ప్రభుత్వం ను భర్త రాప్ చేసే వరకు అమరుడు కామ్రేడ్ మరోజు వీరన్న తో కలిసి పోరాటం లో సిద్దిరాములు పాత్ర కీలకపాత్ర పోషించారు.



చుండూరు, కారంచేడు, పదిరాకుప్పం లో జరిగిన దళితుల పై అక్రవర్గ దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేశారు, దోమకొండ మండలం గొటిమ్ముల గ్రామంలో దళితుల భూమి ఆక్రమించిన భూస్వామి కి వ్యతిరేకంగా పోరాటం చేశారు, కామారెడ్డి జిల్లా రాజాంపేట మండలం శివాయిపల్లి,లో బిసి,మంగళి,మహిళపై అగ్రవర్ణాలు,ఐదుగురు గ్యాంగ్ రేప్ చేసిన దుండగులను శిక్షించాలని,వర్ని మండలం చింతకుంట లో ఇద్దరూ దళిత స్త్రీలను పోలీసు లు వివస్థ చేసిన పోలీసులను శిక్షించాలని పోరాటం సాగించారు, వారిని సస్పెండ్ చేదే వరకు పోరాటం లో ముందు భగాంలో ఉన్నారు మచరెడ్డి మండలం ఘన్ పూర్ లో దళితుని భూమి ఊరు,పట్వారీ, దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాటం చేసి,దళితుని ,భూమి తిరిగి ఇప్పించారు..ఇదే గ్రామంలో బిసి మహిళ ను ఒక రెడ్డి కులం కు చేందిన వ్యక్తి పెళ్ళి చేసుకుంటా అని మొసం చేయడం ద్వారా, “ఆ మహిళతో ఘనపూర్ లో తన ఇంటి ముందు ఆ మహిళల ను కూర్చో బెట్టిమౌన పోరాటం” చేయించి తిరిగి ఎమ్మార్వోసమక్షంలో పెళ్ళి చేయించి, అతని భూమి ఆమె పేరు పై చేయించడం జరిగింది. కామారెడ్డి ఎమ్మార్వో ఒక మహిపై అసభ్యంగా ప్రవర్తిస్తే అ ఎమ్మార్వో ను మహిళల తో దేహ శుద్ధి చేయించారు.విద్యార్థి ఉద్యమం తీవ్రం చేయడం ద్వారా సిద్దిరాములు పై తీవ్రమైన నిర్బంధం, పెరిగింది “సిద్దిరాములు, ను పట్టిస్తే రివార్డులు ప్రకటించారు పోలీసు లు” తలలకు వేలలు కట్టే “తాలరి రాజ్యం కు” వ్యతిరేకంగా హైదరాబాద్ లో పిడిఎస్యురాష్ట్ర సదస్సు నిర్వహించడం జరిగింది,అక్రమ పోలీసు కేసులు, పెట్టి,అనేక సార్లు జైల్ కు పంపడం,అనేక సార్లు జైల్లో జీవితం గడపడం జరిగింది, పోలీసు లు రెండు మూడు సార్లు బూటకపు ఎన్ కౌంటర్ పేరుతో చంపాడం కోసం కుట్రలు చేశారు,ఎన్ని సార్లు అరెస్టులు చేసిన,చిత్రహింసలు పెట్టిన తను పోరాటం చేస్తున్నారు అనేఉద్దేశం,తప్పడు కేసులో ఇరికించి ,చిత్రం హింస లకు , గురించి , తాడ్ డిగ్రీ చేశారు, జైయిల్లో వేసిన అయినా మనుమ్ముందు పోతున్నారు అనే ఉద్దేశం తో ఉమ్మడి జిల్లా పోలీసు లు,సిద్దిరాములు ను ,జిల్లా బహిష్కరణ చేశారు, సిద్దిరాములు పై PD,కేసు పెట్దారు,పోలీసులు పేట్టిన అక్రమ కేసులులు తప్పు దు కేసులని అప్పటి ఉమ్మడీ నిజామాబాదు జిల్లా కలెక్టర్ కి 10,మంది అడ్వకేట్స్ పోయిన సిద్దిరాములు పై తప్పు దు కేసులు అని సిద్దిరాములు పై ఒక హత్య కేసులో ఇరికించారు,ఆ హత్య జరిగిన రోజు సిద్దిరాములు, నాటి ముఖ్య మంత్రి,చంద్రబాబునాయుదు కు బీడీ కార్మికుల సమస్యల పై వినతిపత్రం అందజేసినారు, ఆ రోజు నే,గుర్తు తేలి యని నక్సలైట్ల హత్య చేశారు, ఈ హత్య కు సిద్దిరాములు కు సంబంధం లేదు,ఆసమయంలో ముఖ్య మంత్రి దగ్గర లో ఉన్న వ్యక్తి ఎలా హత్య చేస్తాదు జిల్లా కలెక్టర్ కి వివరాలు చంపడం నిరుపన చేయడం ద్వారా, జిల్లా కలెక్టర్ సిద్దిరాములు పై జిల్లా బహిష్కరణ ఎత్తివేశారు, పిడికేసు ఎత్తి వేశారు, సిద్దిరాములు,1988,నుండి 1998,వరకు PDSU, విద్యార్థి ఉద్యమం, అమరుడు మరోజు వీరన్న తో కలిసి పనిచేశారు 1998, సంవత్సరంలో నెల్లూరు లో జరిగిన పిడిఎస్యురాష్ట్ర జార్రల్ కౌన్సిల్ లో తన ఆద్వర్యంలో అమరుడు చర్చల ప్రతి నిది,” రిహాజ్, పెళ్ళి , చేసి, పిడిఎస్యు ,నుండి రిలివ్ అయ్యినారు ,ఆతర్వాత బీడీ కార్మిక రంగంలో బాధ్యతలు తీసుకుని 1998 ,నుండి ఈ రోజు వరకు దాదాపు, 27,సంవత్సరాల పాటు,బీడీ కార్మిక సంఘం లో బీడీ కార్మికులకోమే కాదు,అనేక , ప్రజ సమస్యల పై అనేక సంగిభవ పోరాటాలు చేశారు సిద్దిరాములు ,ప్రజల సమస్యల పై పాదయాత్ర లు, ప్రజలకు తాగు నీరు, సాగు నీరు కోసం “జల వనరుల సాదానక్తె, మొదటి సారి ,బాసర్ నుండి కరీంనగర్ వరకు పాదయాత్ర చేశాడు, సాగునీరు తాగునీరు కోసం పాదయాత్ర చేసారు, కామారెడ్డి కి సింగురూ నీరు కావాలని, బీబీ పేట నుండి నిజామాబాదు జిల్లా కేంద్రం వరకు జరిగిన పాదయాత్ర లో పాల్గొన్నారు కామారెడ్డి జిల్లా భవానీ పేట నుండి సిరిసిల్ల వరకు రైతులు ఆత్మహత్య లు చేసుకోరాదాని “రైతులకు బరోస ఇవ్వడం” కోసం పాదయాత్ర చేయడం జరిగింది, బీడీ కార్మికుల కు కనీస వేతనాల పెంపుదల కోసం,100,మంది బీడీ కార్మికులతో నిజామాబాదు జిల్లా కేంద్రం నుండి, హైద్రబాద్ వరకు పాదయాత్ర చేశాడు పాదయాత్ర హైద్రబాద్ ముగింపు సందర్భంగా వేల మంది బీడీ కార్మికులతో బహిరంగ సభ చేయడం జరిగింది, బీడీ కట్టల పుర్రె బొమ్మ పెట్ట రాదు అని పాదయాత్ర చేశాడు ఆశ వర్కర్స్ కు వేతనాలు పెంచాలని కామారెడ్డి నుండి 100,మంది ఆశలతో కామారెడ్డి నుండి హైద్రబాద్ వరకు పాదయాత్ర చేశాడు కులనిర్మూలన కోసం, స్తైకిల్ యాత్ర లు చేశారు ఆశ,అంగన్ వాడి,మద్యాహ్న భోజన కార్మికులు, బీడీ బిల్డింగ్, గ్రామ పంచాయతీ,మున్సిపల్, ఆటో,సినిమ కార్మికులు,గల్ఫ్ వ్ కార్మికుల హక్కుల కోసం, ప్రజలకు కు కార్మికుల కు ఎక్కడ కష్టం వచ్చిన నేను ఉన్న అని బారోస ఇవ్వడం జరిగింది, వరకట్నం దురాచారాన్ని నీరు ములన కోసం,ముడనమ్మకల ను నమ్మందు అని,పెళ్ళి లు,బ్రహ్మ నుతో చేసుకోరాదు,అని, కులాల నిర్మూలన కోసం, సిద్దిరాములు, అమవస్య రోజు పెళ్ళి చేసుకున్నాదు, అను చేసుకుని ఇతరులకు కూడా దాదాపు 20,మంది కి ఆదర్శ, కులాంతర ,మతంతర పెళ్ళి లు చేశారు, నీరు పేద విద్యార్థులను 30,మంది కి ఉచితంగా చదివించారు తన స్వంత ఊరు మల్కాపూర్ లో పక్కన ఉన్న ఊరు, యడవరంలో పేద విద్యార్థులకు, పాఠశాల భవనం నిర్మించారు, తను చదువుకున్న బీబీ పాఠశాల నిర్మాణం కోసం తనవంతు ఆర్దిక సహాయం అందించారు, భూమి లేని నీరు పెద ప్రజలకు, ప్రభుత్వ భూమి సాగు చేయించారు, ఇండ్లు లేని పెద ప్రజలకు, నిజామాబాదు లో గుడిసెలు వేయించి, సుందరయ్య కాలనీ, పేరు పెట్టారు, కామారెడ్డి జిల్లా కేంద్రం, గుడిసెలు వేయించి, పూలే అంబేద్కర్ కాలనీ ఏర్పాటు చేశారు, నవీపేట్, బొంకన్ పల్లి,లో బీడీ కార్మికుల కు ఇంటీ స్థలం,మరియు,ఇల్లు లోన్స్ ఇప్పించారు, బీడీ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ, హైద్రబాద్ లేబర్ కమీషనర్ కార్యాలయం ముట్టడి సందర్భంగా, పోలీసు లాఠీ చార్జి, అక్రమ అరెస్టు సందర్భంగా, సిద్దిరాములు “వెలు తేగి కింద పడింది,” బీడీ కార్మికుల పోరాటం కు సిద్దిరాములు తమ రక్తం దారా పోసి వేతనాలు పెంపుదల కు కృషి చేయడం జరిగింది,. 2001,సంవత్సరంలో గుజరాత్ లో భూకంపం వచ్చిన సందర్భంగా ,బీడీ యాజమాన్యం వారు , భూ కంపం , బాధితులకు అదుకోనేందు, బీడీ కార్మికుల దగ్గర లక్షల రూపాయలు వాసులు చేసి బీడీ సేట్ల , దిగ మింగితే ,లక్షల ,ఆ డబ్బులు బీడీ కార్మికుల సంక్షేమ కోసం ఖర్చు వేయాలని, నిజామాద్ జిల్లా కలెక్టర్ కార్యలయం ముందు,నీరసన దీక్షలు,చేసి, బీడీ సేట్ల నుండి లక్షల రూపాయలను దాదాపు కోటీ రూపాయల ను బీడీ సేట్ల నుండి వాసులు చేసిన డబ్బులను ,తప్పించి ప్రభుత్వం జోక్యం తో బీడీ కార్మికుల సంక్షేమం కోసం కర్చు చేయాలని పోరాటం సాగించారు, విజయం సాధించారు, బీడీ పరిశ్రమ లో సంవత్సరాల తరబడి కనీస వేతనాలు బీడీ యాజమాన్యం పెంచానీచో,రెండు సార్లు బీడీ ప్యాకర్లతో 33,రోజు సమ్మె, 2010, సంవత్సరంలో మొత్తం బీడీ కార్మికులతో సమ్మె చేయించి, వేతనాలు పెంపుదల కు కృషి చేశారు, 2020,సంవత్సరంలో “కారోన,సందర్భంగా బీడీ పరిశ్రమ, బందు ఉన్న రోజులకు ,బీడీ ప్యాకర్లు, బట్టి, చటన్ కార్మికుల కు వేతనాలు ఇప్పించారు 2023,సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికల్లో, కామారెడ్డి నియోజకవర్గం నుండి బిఎల్ ఎఫ్,అభ్యర్థి గా,ఇద్దరు ముఖ్య మంత్రులపై పోటీ చేశారు..నక్సలిజం నుండి బహుజనిజం వరకు సిరిగాద సిద్ది రాములు ఉద్యమ ప్రయాణం..!సిపిఐ ఎంఎల్ జనశక్తి రాజకీయ విధానంతో ప్రారంభమైన సిద్ది రాములు ఉద్యమ జీవితం మార్క్సిజం అంబేద్కరిజం సైద్ధాంతిక ఆలోచన పునాదులపై నిర్మితమైన బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) అనుబంధ కార్మిక సంఘం బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బి ఎల్ టి యు అనుబంధ బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుగా,బిఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకులు గా తెలంగాణలో బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా చేసుకొని ఉద్యమిస్తున్నారు. సిరిగాద సిద్ది రాములు.

## మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ కి ప్రొజెక్టర్ విరాళం



మేడిపల్లి తెలంగాణ పత్రిక అక్టోబర్ 14

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు డిజిటల్ బోధనా సౌకర్యం కోసం వల్లంపల్లి తాజా మాజీ సర్పంచ్ వెల్మ సమత నవీన్ రెడ్డి మన ఊరు ఫౌండేషన్ – వల్లంపల్లి ఆధ్వర్యంలో 32,000 రూపాయల విలువ గల ప్రొజెక్టర్ విరాళంగా ఇవ్వడం జరిగింది. నేటి ఆధునిక కాలంలో నిత్యం మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి డిజిటల్ మాధ్యమం తోడ్పడుతుందని, కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా పాఠ్యాంశాల బోధనకు ఇది ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు మరియు ఉపాధ్యాయ బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు కాలేజీ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మార్గం నర్సారెడ్డి, చేపూరి నాగరాజు, పుల్లూరి దేవయ్య గారు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్ ఎం పి, పి ఎం పి హుజుర్ నగర్ జోనల్ ఉపాధ్యక్షుడు గా కుర్రి కాశయ్య ఎన్నిక

మఠంపల్లి, అక్టోబర్ 14(తెలంగాణ పత్రిక)



హుజుర్ నగర్ నియోజకవర్గ జోనల్ ఆర్ ఎం పి, పి ఎం పి జోనల్ కమిటీ ఉపాధ్యక్షుడు గా మఠంపల్లి మండలం యాతావాకిళ్ల గ్రామానికి చెందిన సీనియర్ ఆర్ ఎం పి కుర్రి కాశయ్య ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ ఎం పి, పి ఎం, పి సమస్యలపై రాజిలేని పోరాటాలు నిర్వహిస్తానని, తన ఎన్నికకు సహకరించిన తోటి మిత్రులకు ధన్యవాదములు తెలిపారు.

## సమస్యలు పరిష్కారం కోసం ఏబీవీపీ నిరహార దీక్ష




చిట్యాల, అక్టోబర్ 14( తెలంగాణ పత్రిక )

మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చౌరస్తాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ముఖ్యఅతిథిగా ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజు కుమార్, విభాగ్ కన్వీనర్ సుజిత్ నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడుతూ.. మండలకేంద్రంలో బడి పక్కనే బార్ ఉన్న అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. నూతనంగా బస్టాండును నిర్మించి ఏండ్లు గడుస్తున్న ప్రారంభించడం లేదని, వెంటనే అధికారులు స్పందించకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రారంభిస్తామని హెచ్చరించారు. విద్యార్థినిలకు పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయాలని అలాగే ప్రభుత్వం జూనియర్ కళాశాలలో టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో నగర కార్యదర్శి అజయ్, కళాశాల అధ్యక్షుడు కౌశిక్,శేషి వర్ధన్, అబిరామ్,గణేశ్,హేమంత్,జయ ప్రకాష్, వినయ్,సూరజ్, సాయిచరణ్, నాని, కిరణ్, ప్రణయ్, మహేష్, శంకర్, అభినయ్, రామకృష్ణ , వరుణ్, తేజ , అజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు వడ్లకొండా శంకరమ్మ స్లాబ్ పూర్తి నిర్మాణం.

**-ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామ శాఖ నాయకులు.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 14.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు వడ్లకొండ శంకరమ్మ స్లాబ్ పూర్తి చేసినారు. లబ్ధిదారులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఇల్లు లేక చాలా ఇబ్బందులకు గురి అయినానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇల్లు నాకు రావడం జరిగిందని ఈరోజు స్లాబు పూర్తిగా నిర్మాణం చేసుకున్నామని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇల్లు పూర్తి అయినందున చాలా సంతోషంగా ఉన్నదని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ పెద్దలు ఎస్కే రసూల్ పులిపాలుపుల రాములు గౌడ్ కాడిగళ్ల లింగయ్య ఆకుల మల్లేశం రవి గ్రామ సెక్రెటరీ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల్లో సమయపాలన, నిబద్ధత అవసరం: విద్యాధికారి శివ చరణ్



వాంకిడి, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాల మండల విద్యాధికారి శివ చరణ్ మంగళవారం సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, రికార్డులు పరిశీలించడంతో పాటు విద్యార్థుల అభ్యాస ఫలితాలు, మధ్యాహ్న భోజన నిర్వహణ, తరగతి గదుల శుభ్రతపై సమీక్షించారు. బోధనా విధానాలపై ఉపాధ్యాయులతో చర్చిస్తూ, విద్యార్థుల్లో నేర్చుకునే నైపుణ్యాలు అభివృద్ధి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విధుల పట్ల నిబద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఉప్రే వినేష్ , ఉపాధ్యాయులు ఉన్నారు.

## గీతంలో నైతిక హ్యాకింగ్‌పై నైపుణ్య శిక్షణా శిబిరం



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక

గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లోని కృత్రిమ మేధస్సు - డేటా సైన్స్ (AI & DS) విభాగం ఆధ్వర్యంలో నైతిక హ్యాకింగ్‌పై సాంకేతిక శిక్షణా శిబిరం ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణా శిబిరం గీతం శిక్షణా - యోగ్యతాభివృద్ధి విభాగం ప్రోత్సాహంతో, న్యూఢిల్లీలోని ఎడ్యు స్కిల్స్ సౌజన్యంతో, ఏఐ -డీఎస్ విద్యార్థి విభాగం హ్యాక్ ఆప్స్ క్లబ్ సహకారంతో నిర్వహిస్తున్నారు. కోర్ ఇంజనీరింగ్ డీన్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల పర్యవేక్షణలో, ఏఐ -డీఎస్ విభాగాధిపతి డాక్టర్ వి. శిరీష ఆధ్వర్యంలో, డాక్టర్ టి. శశివర్ధన్ సమన్వయకర్తగా ఈ మూడు రోజుల శిబిరం కొనసాగుతుంది. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో సైబర్ భద్రత, నైతిక హ్యాకింగ్ పద్ధతులు, ఆచరణాత్మక నైపుణ్యాలపై లోతైన అవగాహన కల్పించి, భవిష్యత్తులో సైబర్ ప్రపంచంలో సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయడమే లక్ష్యంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.

## బీరంగూడలో ముదిరాజ్ మహిళా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తన తండ్రి నందారం మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం సొంత నిధులతో నిర్మించిన ముదిరాజ్ మహిళా భవనాన్ని మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “ముదిరాజ్ సమాజ అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వ పథకాలలో ముదిరాజ్ వర్గానికి తగిన ప్రాధాన్యత ఇస్తున్నాము” అన్నారు. తండ్రి జ్ఞాపకార్థంగా మహిళా భవనం నిర్మించడం అభినందనీయమని నరసింహా గౌడ్‌ను ప్రశంసించారు. కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగారెడ్డి 18న బంధు జయప్రదం చేయాలి బీసీ సంఘాలు

సంగారెడ్డి అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ ఈ నెల 18వ తేదీన బందుకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ పిలుపునిచ్చింది. సంగారెడ్డి లోని సంఘ భవనంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. జీవో నెంబర్ 9ని వెంటనే అమలు చేయాలని సంఘం డిమాండ్ చేసింది. ఈనెల 18న అన్ని వర్గాల ప్రజలు బిసి వర్గాలు అందరూ సహకరించాలని బందుకు కోరారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు అందరూ పాల్గొన్నారు.

## కులగణన సర్వే దరఖాస్తులు ఆన్లైన్ చేసిన డబ్బులు ఇప్పియాలని వినతి పత్రం అందజేత

-మండల బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 14:



కోటగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డికి నిరుద్యోగ యువకులు కుల గణన సర్వే దరఖాస్తులను కంప్యూటర్ ద్వారా ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క ఆన్లైన్ దరఖాస్తుకు 30 రూపాయలు చొప్పున మండల అధికారులు పేమెంట్ అందజేస్తామని తెలపడంతో ఆన్లైన్ దరఖాస్తులు పూర్తి చేయడం జరిగిందని పాత్రికేయులతో తెలిపారు. నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం పేమెంట్ అందించకపోవడంతో ఆన్లైన్ చేసిన నిరుద్యోగులు మండల బిఆర్ఎస్ యువజన విభాగం నాయకుల ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన నేటి వరకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ అమలుపై స్పష్టత లేకపోవడంతో నిరుద్యోగ యువకులతో రాష్ట్రప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపడ్డారు. వెంటనే ఆన్లైన్ చేసిన డబ్బులను నిరుద్యోగుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో నిరుద్యోగులతో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వానికి ఆన్లైన్ చేసిన నిరుద్యోగుల సమస్యను మండల ప్రజా పరిషత్ కార్యాలయం ద్వారా నివేదికను పంపిస్తామన్నారు. ఆన్లైన్ సర్వే డబ్బులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువకులు లాలు సాయి బిఆర్ఎస్ మండల నాయకులు గంగాప్రసాద్ గౌడ్ కప్ప సంతోష్ మోరే గౌతమ్ సమీర్ తేలచిన్న అరవింద్ మహేష్ రెడ్డి సందీప్ యోగేష్ వెంకటేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల బతుకులు దుర్భరమైనాయి

- ఇచ్చిన హామీలు మరిచి ఆటోన్నలను సంక్షోభంలో నెట్టిన కాంగ్రెస్ సర్కారు..
- ఆటో కార్మికులకు బాకీ ఉన్న 24వేలు వెంటనే చెల్లించాలి
- ఆటో కార్మికుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం
- సిద్దిపేటలో ఆటో అన్నలకు కాంగ్రెస్ బాకీ కార్డు స్టిక్కర్స్ ఆటో లకు వేసుకొని ప్రదర్శన
- మద్దతుగా నిలిచిన సిద్దిపేట ఆటో కో ఆపరేట్ సోసైటీ అధ్యక్షులు పాల సాయిరాం.

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఆటో కార్మికుల బతుకులు దుర్భరమైపోయాయని సిద్దిపేట ఆటో క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ గౌరవ అధ్యక్షుడు పాల సాయిరాం అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో సిద్దిపేట ఆటో క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో అన్నలకు బాకీ కార్డు గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షుడు పాల సాయిరాం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇస్తామన్న 12వేల రూపాయలు ఇప్పటివరకు చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతి ఆటో కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం 24 వేల రూపాయలు బాకీ పడిందని తెలిపారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువైన చంద్రబాబు నాయుడు 15 వేల రూపాయల చొప్పున ఆటో కార్మికులకు ఇస్తున్నారని.... చంద్రబాబు శిష్యుడైన రేవంత్ రెడ్డి తెలంగాణలో ఆటో కార్మికులకు జీవనభృతి ఎందుకు ఇవ్వడం లేదన్నారు. ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయం ఆలోచించకుండా మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో జరిగిన ఆటో కార్మికుల ఆత్మహత్యలన్నీ ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. ఇప్పటికైనా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుచేసి కార్మికులకు ఇస్తామన్న జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆటో కార్మికులంతా ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆటో లకు కాంగ్రెస్ బాకీ కార్డు స్టిక్కర్స్ వేసుకొని పట్టణం లో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలందరికి వివరిస్తామని ఆటో కార్మికులు తెలిపారు.

## సౌర విద్యుత్ వినియోగం పెంపే లక్ష్యం

నర్సంపేట అక్టోబర్ తెలంగాణ పత్రిక





వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో మంగళవారం జరిగిన సౌర విద్యుత్ అవగాహన సదస్సు విద్యుత్ సబ్ ఇంజనీర్ నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రతి ఇంటికి సౌర విద్యుత్ వ్యవస్థను అందించడమే లక్ష్యంగా “ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన” పథకం అమల్లోకి వచ్చింది. ఈ క్రమంలో రెడ్‌కో జిల్లాల్లో అధికారులు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇదే దిశగా రెడ్‌కో జిల్లా నేతృత్వంలో పలు గ్రామాల్లో సౌర విద్యుత్ వినియోగంపై సమావేశాలు జరిగాయని అందులో భాగంగా నే విద్యుత్ బిల్లులు తగ్గించుకోవడానికి, పర్యావరణ పరిరక్షణకు సౌరశక్తి వినియోగం అవసరం. “సౌర విద్యుత్ వినియోగం పెంచడం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గడమే కాకుండా గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయని, పౌరులు సబ్సిడీతో సులభంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలను పొందడానికి https://pmsuryaghar.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతీ గ్రామం కనీసం పది ఇళ్లలో అయినా సోలార్ ప్యానెల్స్ అమర్చడం లక్ష్యంగా అధికార యంత్రాంగం కృషి చేస్తోందని ,విద్యుత్ వినియోగం తగ్గించడం ద్వారా భవిష్యత్తులో ప్రజలకు ఆర్థిక భారం తగ్గించాలని ప్రభుత్వాలు ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. ఎక్కువ సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకున్న గ్రామానికి ప్రభుత్వం ప్రోత్సాహంగా ఒక కోటి రూపాయలు ఆ గ్రామ అభివృద్ధి కోసం ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. ఒగ్గు దారా వచ్చే కరెంటు వల్ల పర్యావరణం నష్టం కలుగుతుందని, నీటి డ్యాములతో ఖర్చు అధికమవుతుందని, సోలార్ భారత భూభాగానికి అనుకూలంగా ఉందని సూర్యగ్రహానికి భూగ్రహం దగ్గరగా ఉండటం వల్ల వేడి ఎక్కువగా ఉంటుందని ఇది మనకు ఒక వరం లాంటిదని అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. జిల్లాలో సోలార్ కోసం తెలంగాణ రెడ్ కో పథకం కింద గ్రామాలను ఎంపిక చేయడం కోసం కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పడి ఆ కమిటీ ఎంపి చేసిన గ్రామాలలో నెక్కొండ ఒకటని ఆయన అన్నారు. త్వరలో ప్రభుత్వం రైతుల కోసం పీఎం కుసుమ అనే పథకం ద్వారా పెంపు మోటార్లకు సోలార్ ద్వారమర్చే కార్యక్రమం అన్ని వర్గాల రైతులకు ఇవ్వనున్నదని ఆయన తెలిపారు. ఈ పథకానికి మూడు కిలో వాట్ల వరకు సబ్సిడీ పోను మిగతా డబ్బులు బ్యాంకు రుణం ఏమైనాదని ఈ రుణానికి బ్యాంకు ఎలాంటి షరతులు విధించేయాలి ఆయన అన్నారు.కార్యక్రమంలో సోలార్ ఫీల్ అధికారి నవీన్, నెక్కొండ నగర పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం, పిఎసిఎస్ సీఈవో మోడెం సురేష్ , కుసుమ చెన్నకేశవులు, చల్ల నవీన్ రెడ్డి, తోట సాంబయ్య కదురు సాంబయ్య, తోకల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

లక్షెట్టిపేట,అక్టోబర్ 14, తెలంగాణ పత్రిక:



ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్, లక్షెట్టిపేట మండల కేంద్రాలలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో అన్ని సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ గైర్హాజరు అయినట్లయితే, అందుకు గల కారణాలను తెలుసుకోవాలని, విద్యార్థుల హాజరు శాతం పెంపొందించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాల తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. సెలవులు పూర్తిచేసుకుని తిరిగి పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల తల్లిదండ్రులను ఫోన్ లో సంప్రదించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చర్యం తీసుకోవాలని తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసనా సామర్థ్యాలను పరీక్షించారు. జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలో విద్యనభ్యసించి నీట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నిర్మల్ జిల్లాలో ఎం.బి.బి.ఎస్. సీటు సాధించిన విద్యార్థినిని స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా ఎసిబి వలలో సర్వేయర్ పట్టివేత

**-20 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత**

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 14, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మెరుపుదాడి చేసి ఓ అవినీతి సర్వేయర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సిరిసిల్లలో పనిచేస్తున్న సర్వేయర్ వేణు, ఓ బాధితుడి నుండి లంచం తీసుకుంటుండగా ఏసీబీ వలలో చిక్కారు. చిన్న బోనాలలో మూడు ఎకరాల భూమికి సంబంధించిన సర్వే పూర్తి చేయడానికి సర్వేయర్




వేణు, బాధితుడిని లంచం డిమాండ్ చేశాడు. మొదటగా ?10 వేలు తీసుకున్న వేణు, సర్వే పూర్తయిన తర్వాత మరో ?20 వేలు తీసుకున్న సర్వేయర్ వేణు. దీంతో విసిగిపోయిన బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు పక్కా వ్యూహంతో రంగంలోకి దిగారు. బాధితుడు సర్వేయర్ వేణుకు 20 వేలు లంచం ఇస్తుండగా, ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న సర్వేయర్ వేణును అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు త్వరలో అధికారికంగా వెల్లడించనున్నారు.

# భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్

కథలాపూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 14

వేములవాడ రాజన్న ఆలయం యొక్క అభివృద్ధిలో భాగంగా దర్శనాలను భక్తులకు నిలిపివేస్తూ ఏకాంత సేవలు చేస్తూ అర్జిత సేవలు మరియు భక్తులు రాజన్న దర్శించుకునేదంతా భీమన్న ఆలయంలోకి మార్చడం అన్న విషయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ చేసిన ఆందోళనను మరియు గౌరవ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ గారి యొక్క సూచనలను తీసుకొని ఈరోజు హిందువుల మనోభావాలను దెబ్బ తినకుండా అదే రకంగా భక్తుల యొక్క నమ్మకాలను వమ్ము చేయకుండా రాజన్న ఆలయ ఆవరణలోనే దర్శనాలను ఏర్పాటు చేస్తూ అదే రకంగా అర్జిత సేవలను కూడా ఏర్పాటు చేస్తూ ఏదైతే రాష్ట్రప్రభుత్వం తీసుకున్న



నిర్ణయాన్ని మేం ఆహ్వానిస్తూ ఉన్నాం అదే రకంగా భారతీయ జనతా పార్టీ హిందువుల మనోభావాలు భక్తులను నమ్మకాల పట్ల విశ్వాసంతో చేసే కార్యక్రమాలు తప్ప అభివృద్ధికి ఎప్పుడూ భారతీయ జనతా పార్టీ ఆటంకం కాదు వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం యొక్క అభివృద్ధిని భారతీయ జనతా పార్టీ ఆహ్వానిస్తుంది కాంక్షిస్తుంది కానీ అందులో భాగంగా భక్తులకు రాజన్నను దూరం చేస్తాం అంటేనే భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుంది భీమన్న ఆలయంలో అర్జిత సేవలను భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుంది కానీ ఈరోజు మా యొక్క ఆందోళనను గౌరవ పార్లమెంటు సభ్యులు సూచనలు తీసుకొని సూచనలు తీసుకొని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షదాయకం మరి దాన్ని భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తున్నది ఎల్లవేళలా హిందువుల భక్తుల మనోభావాలను కాపాడే భారతీయ జనతా పార్టీ యొక్క ఏకైక లక్ష్యంగా ముందుకు పోతున్నాం కనుక ప్రభుత్వాన్ని కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో గడ్డం జీవన్ రెడ్డి,కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్,కల్లెడ ప్రసాద్,కంటే రాజం,ముంజ వీరేందర్,కొడిపెల్లి అనీల్, వంగరి సాంతారం,అందే భూమేష్,ఎల్లాల రత్నాకర్ పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలో కుక్కల నిర్మూలన కోసం వినతి పత్రం

**-కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన మాజీ కౌన్సిలర్ హోనుమండ్ల జయశ్రీ.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 14

జగిత్యాల పట్టణంలో మున్సిపల్ కౌన్సిల్ ఉన్నప్పుడు పట్టణంలో 48 వార్డులలో కుక్కల బెడద గురించి కౌన్సిల్లో ప్రస్తావన చేయగా అప్పుడు కుక్కలను పట్టి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయాలని, ప్రతి ఒక్క కుక్కకు ఆపరేషన్ కోసం ఆయ్యే ఖర్చు కూడ పొందుపర్చి కౌన్సిల్ ఆమోదం తీసుకోవటం జరిగింది.ఆ తర్వాత ప్రతి వార్డులో తిరుగుతూ కుక్కలను పట్టి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశామని చెప్పుతున్నారు.కాని కుక్కలను పట్టే వారిని అడిగిన సందర్భంలో అన్నింటిని పట్టలేదు కేవలం 2,000 వేల కుక్కలను మాత్రమే పట్టి ఆపరేషన్ చేశామని చెప్పారు.కాని పట్టణం లో ఇప్పటికి ప్రతి వార్డుల్లో చాలా కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ పిల్లలను,పెద్దలను



భయాందోళనకు గురి చేస్తున్నాయి. కుక్కలకు రోగం వచ్చి చర్మం లేని కుక్కలు ఎన్నో తిరుగుతున్నాయి.కుక్కల నిర్మూలన తప్పనిసరి అని సుప్రీం కోర్టు కూడ అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ మధ్య కాలంలో రేబిస్ వ్యాధి సోకి చాలా మంది చనిపోతున్నారు. కావున ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రతి వార్డులలో తిరుగుతూ కుక్కలను పట్టి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వాటిని పట్టణానికి దూరంగా వదిలి పెట్టాలని లేకపోతే ప్రజలు బయట తిరిగే పరిస్థితి ఉండదు.రాత్రి పూట విపరీతంగా అరుస్తూ వీధుల్లో తిరుగుతూ ఇబ్బంది పెడుతున్నాయి కావున వెను వెంటనే మున్సిపల్ కమీషనర్ కి ఆదేశాలు ఇచ్చి ప్రతి వార్డులో కుక్కలు పట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మా మనవి జగిత్యాల పట్టణంలో రోగం లేని కుక్కలు లేవు వాటి వల్ల ప్రజల ఆరోగ్యంకు,ప్రాణాలకు కూడ నష్టం జరుగుతుంది కావున వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి కుక్కలను నిర్మూలించాలని ప్రజలందరి పక్షాన నా మనవి అని ఈ సందర్భంగా తెలియచేశారు.

# విద్యార్థులు మొబైల్ లో వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దు

**-ఏఎస్ఐ అన్వర్**

లక్షెట్టిపేట,అక్టోబర్14, తెలంగాణ పత్రిక:

విద్యార్థులు మీయొక్క మొబైల్లో వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దని స్థానిక ఏఎస్ఐ అన్వర్ విద్యార్థులకు సూచించారు. సోమవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల,కళాశాల విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాలం లో ప్రతి ఒకరి ఇంట్లో స్మార్ట్ మొబైల్స్ ఉండడం సహజమేనని ఆ ఫోన్లో ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నెంబర్లు, తదితర ముఖ్యమైన విషయాలన్నీ అందులో ఫీడ్ చేస్తారని, అందువల్ల సైబర్ మోసగాళ్లు పలు రకాల లింకులను పంపించడం జరుగుతుందని అన్నారు. మీయొక్క



తల్లిదండ్రులు సరిగ్గా విద్య రానివారైతే అలాంటి లింకులు ఓపెన్ చేసినట్లయితే డబ్బులు అన్ని దోచేసుకుంటారని తెలిపారు. మీరు చదువుకున్నారు కాబట్టి మీ తల్లిదండ్రులకు ఇట్టి విషయాన్ని క్లుప్తంగా వివరించాలని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులు ఫోన్లో, ఫ్రీ ఫైర్, తదితర యాప్ లు ఉంటాయని, వచ్చే క్రీడలతో పాటు పలు రకాల యాప్ లు ఉంటాయని ఓపెన్ చేసి ఆడినట్లయితే వాటి ద్వారా కూడా డబ్బులు మోసపోయే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఎవరు కూడా తెలియని మెసేజ్లు కానీ లింకులు గానీ వచ్చినట్లయితే వాటిని ఓపెన్ చేయవద్దని కోరారు. విద్య నేర్చుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి కానీ డ్రగ్స్ గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు కావద్దని అన్నారు. అనంతరం పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ మంగ, ఏటీపీ తిరుమల్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు .

# నిజామాబాద్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు







విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 14, (తెలంగాణ పత్రిక)

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సిరికొండ, భీంగల్, కమ్మర్ పల్లి మండలాల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను సందర్శించి, వసతి సదుపాయాలను పరిశీలించారు. సిరికొండ మండలం చిమన్ పల్లి గ్రామంలో కొనసాతున్న జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులు, డార్మెటరీ, కిచెన్, టాయిలెట్స్ లను పరిశీలించారు. సరైన వసతులు లేకుండా కిచెన్, టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వహణ తీరును చక్కదిద్దాలని, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే ప్రాంగణంలో కొనసాగుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, అవసరమైన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. అనంతరం కమ్మర్పల్లి మండలం బషీరాబాద్, భీంగల్ మండల కేంద్రాలలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలకు అనుసంధానంగా నూతనంగా నెలకొల్పిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)లను కలెక్టర్ సందర్శించారు. ఈ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఇంకనూ అవసరం ఉన్న మౌలిక వసతుల గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భీంగల్ ఏ.టీ.సీ కేంద్రం తుది దశ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయించాలని, ఆయా కోర్సులలో పూర్తి స్థాయిలో అభ్యర్థులు ప్రవేశాలు పొందేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## సంచార జాతుల చిన్నారులకు నూతన వస్త్రాలు ఏర్పాటు చేసిన ఎంబిసి జిల్లా అధ్యక్షుడు రామ్ జోషి హనుమంతు

సంగారెడ్డి అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



సేవా భారతి ఆధ్వర్యంలో సంచార జాతుల బాలికలకు మరియు నూతన వస్త్రాలను అందించిన ఎంబీసీ కుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్ జోషి హనుమంతు, ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను అందించడం జరిగినది హనుమంతు జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ సంచార జాతర కోసం అనేక పథకాలు చేస్తూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ ముందుకు వెళ్లడం జరుగుతుంది. సంచార జాతులను పట్టించుకునే నాథులు లేకుండా అయిపోయిన ఈ సమయంలో రామ్ జోషి హనుమంతు ముందడుగు వేసి ప్రజలలో సంచార జాతులు అంటే ఏంది అని ఒక నిర్ణయంతో ముందుకు వెళుతున్నాడని తెలపడం జరిగినది. ఇలాంటి అప్పుడు వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ సంచార జాతర యొక్క అభివృద్ధి కోసం పాటుపడుతూ జిల్లాలోని అనేక కార్యక్రమాలు చేస్తున్నారని తెలపడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దా రాఘవేంద్ర, కొండాపురం జగన్, కూన వేణుగోపాల్. సంచార జాతి వివిధ పెద్దలు హాజరయ్యారు.

## బోధన్ పట్టణంలోని టి టి డి పి కళ్యాణ మండపంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది




తెలంగాణ పత్రిక బోధన్.అక్టోబర్ 14:

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఈరోజు బోధన్ మండలంలోని బోధన్ అర్బన్ అండ్ రూరల్ 245 కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గారి సమక్షంలో అందజేయడం మరియు ఇ ట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గడుగు గంగాధర్ మరియు బోధ ఎమ్మార్వో విట్టల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ శీల శంకర్ బోధన్ మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వరరావు మందర్న రవి మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవలేబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేయాలని విద్యార్థి సంఘాల జేఏసీ ధర్నా.

తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 14.




రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవలేబుల్ స్కీమ్ ఫండ్స్ 250 కోట్ల రూపాయిల బకాయిలను వెంటనే విడుదల చేయాలని విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది... ధర్నాను ఉద్దేశించి విద్యార్థి నాయకులు మాట్లాడుతూ దాదాపు 4 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న 250 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల భవిషత్తును కాపాడాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేపడుతమని ప్రభుత్వంన్ని డిమాండ్ చేయడం జరిగింది... అనంతరం కలెక్టర్ గారికి విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది... ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నాగరాజు, గౌతమ్, సంజయ్, బాల్ రాజ్, శ్రీకాంత్,మోసిన్, మోహన్, ప్రశాంత్, కిరణ్, మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## కుటుంబ సభ్యులకు బీమా చెక్కుల అందజేత




ముధోల్:14అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బీమా చేసుకున్న ఇద్దరు రైతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చెక్కును పీఏసీఎస్ అధ్యక్షులు తీగల వెంకటేష్ గౌడ్ మంగళవారం అందజేశారు. ఇటీవలే మండలంలోని తరోడ, బోరిగాం గ్రామాలకు చెందిన బోయికర్ దత్తు, జాజికర్ బాబులు మృతి చెందారు. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో రూ 803 తో ఎల్ఐసి ఇన్సూరెన్స్ చేశారు. దీంతో ఇద్దరు రైతుల కుటుంబాల నామినీలకు ఒక్కొక్కరికి రూ. 2లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా బీమాను చేసుకోవాలని కోరారు. కుటుంబానికి భీమ ఎంతో ఆసరాగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, అర్గుల లక్ష్మి, బ్యాంక్ మేనేజర్ రీచా రాణి, సీఈవోలు సాయ రెడ్డి,నాగేశ్వరరావు తోపాటు నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా గంటీల వెంకటేష్ నియామకం

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 14(తెలంగాణ పత్రిక):-



తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం మండలం, పోల్కంపల్లి గ్రామానికి చెందిన గంటీల వెంకటేష్ మంగళవారం నియామకమయ్యారు.ఈ సందర్భంగా గంటీల వెంకటేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన భూముల పరిరక్షణ సమితి చైర్మన్ పల్లపు విజయ్, రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు .ఈ సందర్భంగా గంటీల వెంకటేష్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## బోధన్ మండలంలో ఊట్పల్లి గ్రామానికి చెందిన నాయన నాయక్. బంజారా సేవా సంఘం తరపున దసరా, దీపావళి శుభాకాంక్షలు

తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 14.



నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం ఊట్పల్లి గ్రామానికి చెందిన నాయన నాయక్ సినిమా నిర్మాతగా గుర్తింపు సాధించి. బంజారా సేవా సంఘం సభ్యుడైన ప్రజాసేవా దృక్పథంతో సమాజ కోసం కృషి చేస్తున్నారు.దసరా, దీపావళి పర్వదినాల సందర్భంగా ఆయన బంజారా సేవా సంఘం తరఫున ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.”ఈ పండుగలు ప్రతి ఇంటిలో ఆనందం, ఐకమత్యం నింపాలని, కోరుకున్నారు. మన బంజారా సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను.” అని నాయన నాయక్ అన్నారు.గ్రామ మండల స్థానికులు ఆయన సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో సినీ రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ద

## సీసీ రోడ్డుపై మట్టిని తొలగించాలని , తెలంగాణ పత్రికలో వచ్చిన వార్తకు గ్రామ సెక్రటరీ స్పందన



ఇల్లంతకుంట, అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట గ్రామంలోని సీసీ రోడ్లపై పేరుకుపోయిన మట్టిని వెంటనే తొలగించాలని గ్రామస్థులు కోరారు. వాహనాలు వెళ్ళేటప్పుడు దుమ్ము అధికంగా ఎగిసిపడటంతో శ్వాసకోశ సంబంధమైన సమస్యలు వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ పత్రికలో ప్రచురిత వార్తకు స్పందించిన గ్రామ సెక్రటరీ చంద్రశేఖర్, పంచాయతీ సిబ్బందితో సీసీ రోడ్లపై పేరుకుపోయిన మట్టిని తొలగించే చర్యలు ప్రారంభించారు.గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## బీబీఏ విద్యార్థులకు సేల్స్ నైపుణ్యాల అవగాహన వర్క్‌షాప్



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీబీఏ విద్యార్థుల కోసం సేల్స్ మేనేజ్మెంట్ పై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని, మార్కెట్‌లో వివిధ ఉత్పత్తుల అవగాహన, రిటైల్ మేనేజ్మెంట్ నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు. “ద సేల్స్ గురుకుల్” వ్యవస్థాపకుడు శ్రీ భరత్ ఒగిరాల సేల్స్ స్కిల్స్, కమ్యూనికేషన్, కస్టమర్ అవసరాల గుర్తింపు, సమస్యల పరిష్కారం వంటి నైపుణ్యాలపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. విద్యార్థులు సేల్స్ ద్వారా కెరీర్‌లో నిరుద్యోగం నుండి దూరంగా ఉండవచ్చని సూచించారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు, కోఆర్డినేటర్లు మరియు 100 మంది బీబీఏ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారానికి మూడు సదరం క్యాంపులు : పి ప్రావిణ్య, సంగారెడ్డి జిల్లా కలెక్టర్

-ప్రతి క్యాంపులో 100 మందికి వైద్య పరీక్షలు.
-సదరం క్యాంపులు ఎకో ఫ్రెండ్లీ విధానం లో నిర్వహించాలి

సంగారెడ్డి అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.





సదరం క్యాంపులు వారానికి మూడు రోజులు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి వారానికి మూడు సార్లు సదరం క్యాంపు ఏర్పాటు చేసి ప్రతిరోజు 100 మందికి సదరం క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహించి ఆన్లైన్ లో నమోదుచేసి ధ్రువపత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు . సదరం క్యాంప్ కు వచ్చే వికలాంగులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వికలాంగుల సదరం క్యాంపులు ఎకో ఫ్రెండ్లీ విధానంలో నిర్వహించాలని తెలిపారు. సదరం క్యాంపులో పాల్గొనడానికి ఇప్పటివరకు 1249 మంది ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు.ఈ నెలలో 14,16,18 21, 23, 25,28,30 తేదీల్లో సదరం క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇంకా క్యాంపులు ఏర్పాటుచేసి పెండెన్సు ని పూర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు . ఇంకా పెండింగ్‌లో ఉన్న అభ్యర్థులందరికీ సదరం సేవలు అందించేలా క్యాంపులు ఏర్పాటు చేసి, పూర్తిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిడి డిఆర్డిఓ జ్యోతి ,డి డబ్ల్యూ ఓ లలితా కుమారి . డి ఏం -హెచ్ ఓ నాగనిర్మల , జి జి హెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## బీజేపీ ఇంటికి వెళ్ళే సమయం రాబోతోంది

-రాహుల్ ప్రధాని కావడం ఖాయం
-ఏఐసీసీ పరిశీలకులు రిజ్వాన్ అర్షద్

విఫ్మేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 14, ( తెలంగాణ పత్రిక)





నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం లో బ్లాక్ ఏ బ్లాక్ బి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘటన శ్రీజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కర్ణాటక ఎమ్మెల్యే, ఏఐసిసి పరిశీలకులు రిజ్వాన్ అర్షద్ పాల్గొన్నారు. అనంతరం డిసిసి అధ్యక్ష పదవి నియామకం కోసం అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడానికి కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా డిసిసి, సీసీసీల నియామకం చేపట్టిందని, ప్రజల మధ్య ఉంటూ పార్టీ కోసం పనిచేసే పలికే పదవి దక్కుతుందని అన్నారు. దేశంలో బీజేపీ ఎలక్షన్ కమిషన్ ను, సిబిఐ ను తమవద్ద ఉంచుకొని ఎవరూ తమను ఓడించలేమని అహంకారంతో ఉన్నారని మరోవైపు దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ ఉన్నారని ఆయన అన్నారు. దేశ ప్రజలు ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్న వ్యక్తులని వారికి నచ్చిన వారికి అధికారం ఇస్తూ నచ్చని వారి ఇంటికి పంపిస్తారని త్వరలోనే బిజెపి ఇంటికి పోయి రోజులు వస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ ఎవరు తమను ఊహించలేము అనే అహంకారంలో ఉన్న సమయంలో తెలంగాణ ప్రజలు %ఎతీం% ను ఇంటికి పంపి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ఎంతో ముందంజలో ఉంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్,డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,వ్యవసాయ కమిషన్ మెంబర్ గడుగు గంగాధర్,అరెపల్లి మోహన్ , రవి బాబు, డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి,పిసిసి డెలిగేట్ గంగా శంకర్,అంత రెడ్డి రాజారెడ్డి మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## మానేరు వాగులో మంచినీటి బావిని పరిశీలించిన

-మున్సిపల్ కమిషనర్ టి.రమేష్

పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కరీంనగర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తడంతో సుల్తానాబాద్ మండలంలోని గట్టెపల్లి మానేరు వాగులో ఉన్న మంచినీటి బావిలో మోటర్లు కాలిపోవడంతో సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు. పైనుండి వరద ఉధృతి అధికం కావడంతో బావి చుట్టూ ఉన్న ఇసుక కొట్టుకుపోయి మోటార్లు కాలిపోవడంతో వరద తగ్గిన అనంతరం మంగళవారం గట్టెపల్లి మంచినీటి బావిలో గల మోటర్లు ను బాగుపరిచారు.గత వారం రోజులుగా మున్సిపల్ ప్రాంతంలోని ప్రజలకు త్రాగునీరు కు కొంత ఇబ్బందులు ఎదుర్కోవడంతో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరుకు అంతరాయం లేకుండా సరఫరా చేసి బావిలో ఉన్న మోటార్లను ఆధునికరించిన అనంతరం యధావిధిగా మంచినీరు అందించేందుకు చర్యలు చేపట్టారు.మంచినీటి సరఫరాలో స్థానిక మున్సిపల్ ఏ.ఈ.రాజ్ కుమార్,సరఫరా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు త్వరగా విడుదల చేయాలి

కామారెడ్డి టౌన్, అక్టోబర్ 14 ( తెలంగాణ పత్రిక )



కామారెడ్డి పట్టణ కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజుకి కామారెడ్డి మధ్యాహ్న భోజన ఏజెన్సీ సంఘం ఆధ్వర్యంలో గత ఆరు నెలల నుండి బిల్లులు రావడం లేదు అని ప్రతి నెల వంట చేయడానికి డబ్బులు సరిపోక అప్పులు చేసి వంట చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని మధ్యాహ్న భోజన ఏజెన్సీలు వాపోతున్నారు ఏజెన్సీకి ఒక్కరికి? 3000/- రూపాయల చొప్పున వంట చేసినందుకు చెల్లించాల్సిన డబ్బులు రావటం లేదు ఏజెన్సీ ఇస్తున్నటువంటి మూడు వేల రూపాయలలో కేంద్ర ప్రభుత్వం వాట వెయ్యి రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వాట రెండు వేల రూపాయలు కలిపి రావాల్సిన జీతం బకాయి ఉన్నది. ఇట్టి రూపాయలను ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒక్క ఏజెన్సీకి ?10500 రూపాయలు చెల్లిస్తామని ఎన్నికల ముందు ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదు, మధ్యాహ్న భోజనం పిల్లలకు ఇచ్చే స్లాబ్ రేటు 1to 5e 6,78. 6 to 8వ 10.17 పైసలు, 9 to 10వ ? 10.70 పైసలు ప్రస్తుతం స్లాబ్ రేటుగా కొనసాగుతున్నది నాణ్యత పరంగా చూసినట్లయితే ఈ స్లాబ్ రేటును రెండు విధంగా ప్రైమరీ స్కూళ్లకు పిల్లలకు?10 రూపాయలు హైస్కూల్ పిల్లలకు 15 రూపాయలు చెల్లించాలని కోరుచున్నారు. మధ్యాహ్న భోజనం లో పౌష్టికాహారం లో పిల్లలకి ఇవ్వాల్సిన గుడ్లు ఏజెన్సీ వారే ఇస్తున్నారు ఇట్టి అమౌంటు ప్రభుత్వమే భరిస్తూ సప్లై చేయాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా వంట చేయటానికి కావలసిన గ్యాస్ సప్లై ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నారు. జిల్లాలో భోజన ఏజెన్సీ వారికి గడచిన 6 నెలల బిల్లులు సుమారుగా 1 కోటి 70 లక్షల వరకు పెండింగ్ లో ఉన్నాయి అని మధ్యాహ్న భోజన ఏజెన్సీల సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల కిష్ట గౌడ్ ప్రధాన కార్యదర్శి కూడలి వెంకటేశం జిల్లా ఉపాధ్యక్షులు పోగుల ప్రమీల, సోమలింగం, బాపురెడ్డి, రాజమండ్రి పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అవహగాన తప్పనిసరి

-మానసిక వైద్య నిపుణుడు డాక్టర్:రమణ

సదాశివనగర్, అక్టోబర్14(తెలంగాణ పత్రిక):



ఆరోగ్యమే మహాభాగ్యం అని అవగాహనతోనే మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని సదాశివనగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ అస్మా అన్నారు.మానసిక వ్యాధిగ్రస్థులకు మంగళవారం ఆసుపత్రి ఆవరణలో జిల్లా మానసిక వైద్య అధికారి డాక్టర్ రమణ ఆధ్వర్యంలో వైద్య చికిత్సలు నిర్వహించారు.అవగాహనతోనే సంపూర్ణ ఆరోగ్యం,మానసిక ఆరోగ్యం కలుగుతుందని అన్నారు.ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు మత్తుపదార్థాలకు బానిసలుగా మారి విలువైన జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకుంటున్నారని అన్నారు.యువత రకరకాల మానసిక ఇబ్బందులతో ఒంటరితనంతో సతమతం అవుతున్నారని వీరిలో సంపూర్ణ ఆరోగ్యం పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు.మానసిక ఆరోగ్యం కూడా మానవ వికాసానికి మానసిక ఆరోగ్యం ఎంతో కీలకమన్నారు.జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ రాహుల్ కుమార్,సీహెచ్ఓ నాగరాజు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులపై పోలీస్ లకు పిర్యాదు



హుజురాబాద్ అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపి నాయకులపై టీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. అనంతరం సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావులు మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కౌశిక్ రెడ్డిపై అవాకులు, చెవాకులు పేలితే సహించేది లేదన్నారు. ప్రజల్లో ఎమ్మెల్యేకు ఉన్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. మరో మారు తమ నాయకుడిపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో చిలుముల రామస్వామి, ఎండి జానీ, మొలుగూరి వసంత్, మంద రాజేష్, జే కే పొనగంటి శ్రీధర్ సందీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ ముద్దుబిడ్డ ఎడీసీసీ సీఈఓ గా సూర్యప్రకాష్ కు చిరు సన్మానం



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 14 :-

బోథ్ ముద్దుబిడ్డ సూర్యప్రకాష్ అంచెలు అంచేలుగా ఎదుగుతూ ఇప్పుడు ఆదిలాబాద్ జిల్లా కోఆపరేటివ్ సహకార బ్యాంక్ సీఈఓ గా పదోన్నతి పొందిన శుభసాందర్భంగా కాంగ్రెస్ బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, ఆత్మ డైరెక్టర్ అబూద్, కాంగ్రెస్ పార్టీ మాజీ బ్లాక్ అధ్యక్షులు మేరుగు నర్సింహాదాస్ కలిసి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

## ఘనంగా వజ్జ సారయ్య జన్మదిన వేడుకలు

-కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 14.
(తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఎస్ రోలర్ కన్వీనర్ వజ్జ సారయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, పలు గ్రామాల కమిటీ కార్యకర్తలు హాజరైనారు. కార్యకర్తలు వజ్జ సారన్న కు పూల బొకేలు అందజేసి, ఆయనతో బారీ కేక్ కట్ చేపించి, స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుని అనుగ్రహంతో




ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు ఉండాలని వారి సేవలు కాంగ్రెస్ పార్టీకి, గ్రామ ప్రజలకు అందించాలని కోరుకుంటూ.. మండల నాయకులు కార్యకర్తలు ప్రేమానురాగాలతో.. జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు సుంకరబోయిన మొగిలి, కొత్తగూడ మాజీ ఎంపీపీ, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భానోత్ విజయ రూప్సింగ్, మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ రైతుల కోసం జిల్లా కలెక్టర్ ను కలిసిన టి జి ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మల రెడ్డి

సంగారెడ్డి అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం లో భూములు కోల్పోతున్న రైతులకు ప్లాట్లు, పట్టాలు ఇవ్వాలని టీజీ ఐఐసి చైర్పర్సన్ నిర్మలారెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వినతి పత్రం సమర్పించారు. తొగరపల్లి, ఆదిలాబాద్ గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆమె కోరారు. అలాగే రైతులు భూములు కోల్పోతున్న రైతులకు ప్లాట్ల పట్టాలు ఇవ్వాలని అలాగే వారికి RRR



భూములు పోవడం వల్ల వారు అనుచిత వాక్యాలు చేయడం సరికాదని వారికి నష్టపరిహారం తప్పకుండా కట్టేయాలని కలెక్టర్తో ఆమె మాట్లాడారు. కొండాపూర్ మండలంలో ఏ రైతులు భూమిలో పోయిన వారికి కచ్చితంగా వేరే ప్లాట్లు ఇవ్వాలని లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కోరడం జరిగినది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని కోరారు. ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చూడాలని కలెక్టర్కు కోరడం జరిగినది.

## సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

- వైద్యాధికారి డాక్టర్ వరుణ

హుజురాబాద్ అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)

వావిలాల గ్రామంలోని రైతు వేదికలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో అన్ని డిపార్ట్మెంట్స్ వారికి సిపిఆర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. జమ్మికుంట మండల పరిధిలోని ఉద్యోగులు,ఐసిడిఎస్ ఉద్యోగులు, యువకులు, పంచాయతీ కార్యదర్శులు,గ్రామ ప్రజలకు, మరియు వివిధ విభాగాల సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో డాక్టర్ వరుణ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,కార్డియో పల్మనరీ రీసస్టి టేషన్ (సిపిఆర్) పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల



ప్రాణాలను ఎలా కాపాడగలమో అనే విషయాన్ని గ్రహిస్తే ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించుటకు వీలు కలుగుతుందన్నారు. గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్స గుండెపోటు లేదా ఇతర అకస్మాత్తుగా సంభవించే సంఘటనల వంటి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ చేయడం చాలా ముఖ్యమైన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, ఏఈఓ అర్చన, హెల్త్ సూపర్వైజర్ సదానందం,నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఫార్మసిస్ట్ రాజశ్రీధర్ రావు, ఏఎన్ఎం రమ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్, యూత్ మెంబర్స్, ఆశ కార్యకర్తలు, వివిధ విభాగాల సిబ్బంది, గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఆటో నడిపి వ్యక్తి మరణానికి కారణమైన ఆటో డ్రైవర్ కు ఒక సంవత్సరం జైలు శిక్ష

-రూ 7500 జరిమానా విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ కే ప్రభాకర్ రావు
-18 మంది సాక్షుల వాంగ్మూలం నిందితుడు
-జక్కుల వార్ రీకేష్(29) ఎస్/ఓ విజయ్, జైనథ్ మండలం.

అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)

వివరాలలో గత సంవత్సరం ఏప్రిల్ ఆరవ తారీఖున ఆదిలాబాద్ నుండి జైనథ్ కు వెళ్తుండగా మార్గమధ్యలో తర్నం బ్రిడ్జి వద్ద మద్యం మత్తులో అతివేగంగా అజాగ్రత్తగా ఆటో నడిపి ఆటో బోల్తా కొట్టించిన ఘటనలో బాధితుడు జైనథ్ మండలానికి చెందిన ఇప్ప భరత్ కుమార్ మృతి చెందగా



అందులో ఉన్న మిగతా ప్రయాణికులకు గాయాలు అయినాయి. ఈ ఘటనలో జైనథ్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 55/24 తో 304-II, 338, మరియు 181, 185 (a), 196 , కేసు నమోదు కాగా దీనిని జైనథ్ సిఐ డి సాయినాథ్ దర్యాప్తు పూర్తి చేసి కోర్టు నందు చార్జిషీటు దాఖలు చేయడం జరిగింది. ఈ ఘటనలో కారణమైన జైనథ్ కు చెందిన ఆటో డ్రైవర్ జక్కులవార్ రీకేష్ కు మంగళవారం రోజు ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష మరియు రూ 7500/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినారు. ఇట్టి కేసులో పిపి ఏ ఏ రహీం వాదనలు వినిపించగా, కోర్టు డ్యూటీ అధికారి ఎం ఎ జమీర్ 18 మంది సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగింది అని కోర్టు లైసెన్ అధికారి ఏం గంగా సింగ్ తెలిపినారు. ఈ ఘటనలో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## నేటి నుండి ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 14 :-

పశు వైద్యశాల ఇచ్చోడ వారి ఆధ్వర్యంలో రేపటి నుండి అనగా 15.10.2025 నుండి 14.11.2025 వరకు నెల రోజులపాటు మండలం లోని 33 గ్రామాల వారిగా పశువులలో(ఆవులు, ఎడ్లు మరియు బర్రెలు) ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుంది. కావున ఇట్టి అవకాశాన్ని మండలంలోని రైతు సోదరులందరూ కూడా వినియోగించుకోవాలి..

## రోడ్డు పనులు ప్రారంభం



భిక్నూర్, అక్టోబర్ 14 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్నూర్ మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల దాటికి దాసనమ్మకుంట కట్ట గిద్ద హరిజనవాడకి వెళ్లే రోడ్డు పూర్తిగా తెగిపోయిన విషయం అందరికీ తెలిసిన విషయమే ఈరోజు దాసనమ్మ కుంట కట్ట రోడ్డు మరమ్మతులకు గాను 26 లక్షల రూపాయలు నీటిపారుదల శాఖ మంజూరు చేసినది అట్టి నిధులతో మరమ్మత్తులు మొదలు పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, పట్టణ అధ్యక్షులు అందే దయాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, మాజీ సర్పంచ్ పెద్ద బచ్చా గారి నరసింహారెడ్డి, పాముల లింబాద్రి, నీలా ఆంజనేయులు సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్‌కు ఘన నివాళులు



వాంకిడి,అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుండా మల్లేష్ 5 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. దళిత కార్మిక కుటుంబం నుండి వచ్చిన గుండా మల్లేష్ మూడు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రజల మనస్సు గెలిచిన నేతగా నిలిచారు. 1983లో ఆసిఫాబాద్ నుంచి, 1985, 1994లో వరుసగా విజయం సాధించారు. 2009లో బెల్లంపల్లి నుండి కూడా విజయం సాధించారు. ఆయన సేవలు అనేక మందికి ఆదర్శంగా నిలిచాయని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్, కార్యదర్శి విజయ్ ఉప్రే, తెలిపారు. గౌరవ అధ్యక్షులు జయరాం, రోషన్ ఉప్రే, శ్యామ్ రావు లహుజీ, శ్యామ్ రావు దొండుజీ పాండు జాడే తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



గుండాల, తెలంగాణ పత్రిక: ప్రతినిధి( యాదాద్రి)

మండల కేంద్రంలోజిల్లా అదనపు కలెక్టర్ (పౌరసరఫరాల శాఖ) భాస్కరరావు పర్యటించారు. గుండాల మండల కేంద్రంలోని పాచిల్ల, గుండాల గ్రామంలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గుండాలప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల ప్రాథమికోన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ విద్యాలయం, అంగన్వాడి కేంద్రం, ఇందిరమ్మ ఇండ్లనిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅధికారులు సకాలంలో విధులకు హాజరు కావాలని, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని మెరుగు చండీరాణి, మండల పంచాయతీ అధికారి ఎంఏ. సలీం, మండల వైద్యాధికారి పి ప్రవీణ్ కుమార్,హౌసింగ్ ఏఈ పి.కావ్యశ్రీ, కస్తూరిబా గాంధీ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, మండలాధికారులు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

## జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో ఇల్లంతకుంట నాయకులు



ఇల్లంతకుంట, అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక

జూబ్లీ హిల్స్‌లో జరుగుతున్న ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం నుంచి మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ సిద్ధం వేణు, పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు కేతిరెడ్డి వెంకట నర్సింహ రెడ్డి పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో గంజాయి చాక్లెట్ల పట్టివేత

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 14:



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఎస్టీఎఫ్‌డీటీమ్ సీఐ నాగరాజు, సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు.రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం 10పైన అనుమానంగా ఉన్న ఒక సంచిని పరిశీలించగా అందులో 1.600 కేజీల గంజాయి చాక్లెట్స్ ఉన్నట్లు గుర్తించారు. గంజాయి చాక్లెట్లను తీసుకవచ్చిన వ్యక్తి ఎక్సైజ్ పోలీసులను చూసి పరారీ అయినట్లు గుర్తించారు.పట్టుకున్న గంజాయి చాక్లెట్లను సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

## దొంతి కాంతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన

-గౌడ సంఘం పెద్దలు



నర్సంపేట అక్టోబర్ తెలంగాణ పత్రిక

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి గత పది రోజుల క్రితం స్వర్గస్తులు అయినందున మంగళవారం రోజు నర్సంపేట గౌడ సంఘం కమిటీ, కుల పెద్దలు కీర్తిశేషులు దొంతి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు అధ్యక్షులు కూల వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి మద్యల శ్రీనివాస్, వేముల ఆయిల్ సాంబయ్య గౌడ్ నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఆర్థిక కార్యదర్శి గిరిగాని కిరణ్ కుమార్, గిరి గాని చంద్రమౌళి గౌడ్, కొయ్యడి కిరణ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్, గండు స్వామి గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కాధగోని సాంబయ్య గౌడ్, వేముల కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ లో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



ముధోల్:14అక్టోబర్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ కు చెందిన (లైన్ఇన్స్ పెక్టర్) సిరిగిరి సాయినాథ్ - అనితల కుమార్తె సిరిగిరి సౌమ్య అనే విద్యార్థిని ఇటీవల నిర్వహించిన వైద్యవిద్య ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆదిలాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ లో సీటు పొందింది.దీంతో మంగళవారం బాల్య మిత్రులు,గ్రామస్తులు ఎంబిబిఎస్ లో సీటు సాధించిన విద్యార్థిని సౌమ్యకు వేద పండితులు ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యంలో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారు ఆశీర్వచనాలతో పూజలను జరిపించి ఘనంగా శాలువాతో సన్మానించారు. మరిన్ని ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానంలో ఎదగాలని కోరారు. అనంతరం విద్యార్థిని అభినందించి మిఠాయిలను తినిపించారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు పోతన్న యాదవ్, శంకర్, ఫరూక్,భీమన్న తోపాటు తదితరులున్నారు.

## గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో మాదిరి పృథ్వీరాజ్ పాల్గొన్నారు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక



పటాన్‌చెరు కర్వాత బస్తీలో ఘనంగా నిర్వహించిన గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో మాదిరి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని, సామాజిక సమగ్రత, మత సామరస్యం పట్ల తన అభినివేశాన్ని వ్యక్తం చేశారు. ఈ వేడుకలో హిందూ-ముస్లిం సోదరభావానికి ప్రతీకగా అందరూ ఒకే వేదికపై కలసి ప్రార్థనలు చేశారు.స్థానిక యువకులు మాదిరి పృథ్వీరాజ్ ని షాలువతో సన్మానించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, గ్యార్వీ షరీఫ్ వంటి పండుగలు సమాజంలో ఐక్యత, ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం మాదిరి పృథ్వీరాజ్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బుద్ధుని మార్గం, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

చిట్యాల, అక్టోబర్14( తెలంగాణ పత్రిక):

నేటి యువత బుద్ధుడు చూపిన మార్గంలో నడుస్తూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగంధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుల్ల మల్లయ్య పాల్గొని అంబేద్కర్ బౌద్ధ మతం స్వీకరించిన రోజు సందర్భంగా గౌతమ బుద్ధుడి చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గౌతమ బుద్ధుడి బోధనలు, సూక్తులు, సిద్ధాంతాలు నచ్చి బౌద్ధ మతాన్ని 14 అక్టోబర్ 1956న, 5 లక్షల మందితో మహారాష్ట్రంలోని నాగపూర్ లో బౌద్ధ మతాన్ని స్వీకరించారని తెలిపారు.సమానత్వం, సామాజిక న్యాయం, అహింస మానవతా విలువలకు ప్రాధాన్యమిచ్చారని, బుద్ధుడు చూపిన మార్గంలో నడుస్తూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించుటకు నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గడ్డం సదానందం, కట్కూరి మొగిలి, పాముకుంట్ల చందర్ ,మొగిలి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు కేజీబీవీ ఎస్.ఓ పై చర్యలు తీసుకోవాలి

-డిఇఓ కు వినతి పత్రం అందజేసిన,ఎస్.టి.వి.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్న నాయక్

-ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు అంగోత్ చందూలాల్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం లోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ) ఎస్.ఓ బియ్యం అమ్మకం ఘటనపై, ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. నెల రోజుల క్రితం బియ్యం అమ్మకంలో పట్టుబడినప్పటికీ ఇప్పటివరకు



సంబంధిత అధికారుల నుండి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షుడు అంగోత్ చందూలాల్, ఎస్.టి.వి.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్న నాయక్ లు అన్నారు. ఈ విషయమై వారు మహబూబాబాద్ జిల్లా విద్యాధికారి (డిఈఓ) కు వినతి పత్రం సమర్పించారు. సంఘటిత అవినీతి పై సమగ్రమైన విచారణ జరిపించి, బ్రాహ్మణపల్లి కేజీబీవీ ఎస్.ఓ పోలేపల్లి సునీత ను వెంటనే సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ వ్యవహారంపై సంబంధించిన శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ.. పాఠశాలల్లో ఇలాంటి అవినీతి ఘటనలకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# రోడ్డున పడ్డ 26 వేల మంది ఎస్సీ ఎస్టీ బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థులు

-220 కోట్ల బకాయిలను రెండేళ్ల నుండి చెల్లించని రాష్ట్ర ప్రభుత్వం...

-తెలంగాణ గిరిజన సంగం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలు నాయక్

మఠంపల్లి, అక్టోబర్ 14(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన పేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను అందించే దుకు గత 25 క్రితం బెస్ట్ అవైలబుట్ స్కీంను ప్రవేశపెట్టాతన్నారుగిరిజన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మాలోతు బాలునాయక్ అన్నారు. మంగళవారం ఆయన మఠంపల్లి మండల కేంద్రం లో మాట్లాడుతూ ప్రాథమిక తరగతిలో ఒక్కో విద్యార్థికి ఏటా రూ.28.000, ప్రాథమికోన్నత తరగతిలో వసతితో కలిసి రూ.42,000 చొప్పున చెల్లిస్తారని



అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎంపిక చేసిన 230 ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య,భోజనం, పుస్తకాలు, బట్టలు, వసతి కల్పిస్తున్నారాని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిధులను చెల్లించడం వలన ఈ పథకం సజావుగా సాగుతూ వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 220 కోట్ల రూపాయలను ప్రైవేటు పాఠశాలలకు బకాయి పడిందని అన్నారు. దళిత గిరిజన విద్యార్థి సంఘాలు గత ఏడాది కాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా కాలయాపన చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బకాయిలను చెల్లించకపోవడంతో ఈ పథకంలోని విద్యార్థులకు విద్యతో పాటు భోజనం, వసతి కల్పించలేకపోతున్నామని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తూ అక్టోబర్ 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించేంతవరకు ఎస్సీ ఎస్టీ విద్యార్థులను పాఠశాలల్లోకి అనుమతించక పోవడంతో పాఠశాలల బయటే పిల్లలు వారి తల్లిదండ్రులు పడిగాపులు కాస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది దళిత,గిరిజన విద్యార్థులు చదువుకు దూరమై రోడ్డున పడ్డా కాంగ్రెస్ ప్రభుత్వంమానవత్వం లేకుండావ్యవహరిస్తుందన్నా రు.

# డిసిసి అధ్యక్షుడిగా ఇనగాలకే ఇవ్వాలి

-యూత్ కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్ అక్టోబర్ 14, (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ పార్టీకి విధేయుడై ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన ఇనగాల వెంకటరామిరెడ్డికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ నాయకులు కోరారు. మంగళవారం రాష్ట్ర అబ్జర్వర్ ఏఐసీసీ పరిశీలకులుగా రాష్ట్రాన్ని విచ్చేసిన నవజ్యోతి పట్నాయక్, పిసిసి పరిశీలకులు దుర్గం భాస్కర్ లకు యూత్ కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇనగాల వెంకట్రాంరెడ్డి గత 20 సంవత్సరాల



నుండి పార్టీ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రతి కార్యకర్తకు వెన్నంటి నేనున్నానంటూ భరోసా ఇస్తూ ప్రతి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ చేసిన గొప్ప త్యాగాలను, ఎన్నో సంక్షేమ పథకాలను వివరించారన్నారు. అందుకోసం తామంతా ముక్తకంఠంగా ఇనగాల వెంకటరామిరెడ్డికి డిసిసి పదవి ఇవ్వాలని కోరామని తెలిపారు ఈ కార్యక్రమంలోయూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండాల క్రాంతి, యూత్ కాంగ్రెస్ ఆత్మకూరు మండల అధ్యక్షుడు తనుగుల సందీప్, యూత్ కాంగ్రెస్ దామెర మండల అధ్యక్షుడు నల్ల సుధాకర్, అసెంబ్లీ ప్రధాన కా ర్యదర్శులు దామెర రాజు కొమ్ము శ్రవణ్ కొమ్ము రాజు ఉపాధ్యక్షుడు పాక్స్ డైరెక్టర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉడత రాజేందర్, మండల సెక్రెటరీ సిలువేరు రాజు, ప్రధాన కార్యదర్శి బుస్సా శివకుమార్, బాగాది రమేష్,పోలేపాక వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)

నాచారం డివిజన్లోని ఈఎస్ఐ హాస్పిటల్ లోపల నుండి చాలాకాలంగా ఉన్న ఓపన్ నాలా పూడిక ఏర్పడి పూర్తిగా డ్రైనేజీలు రోడ్లపైకి ప్రవహించడంతో ఈ సమస్య పరిష్కారానికి 90 లక్షల రూపాయల వ్యయంతో భారీ వర్షపు నీటి డ్రైనేజీ నిర్మాణానికి. అలాగే అన్నపూర్ణ కాలనీలో సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి





పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ఎం రమేష్ బాబు నాచారం డివిజన్ బారాస పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రామ్ రెడ్డి నగర్ కాలనీ సభ్యులు అన్నపూర్ణ కాలనీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# వరంగల్: ఈనెల 18 వరకు పలు రైళ్లు రద్ద

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 14



నేటి నుంచి ఈనెల 18 వరకు WGL, KZP మీదుగా ప్రయాణించే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. శాతవాహన, ఇంటర్ సిటీ, KZP-DRKL పుష్పుల్ రైళ్లు రద్దు చేశామన్నారు. గోల్కొండ ఎక్స్ప్రెస్ కాజీపేట నుంచి సికింద్రాబాద్ వరకే నడుస్తుందని, కోణార్క్, షిర్డీ ఎక్స్ప్రెస్లు దారి మళ్లించినట్లు పేర్కొన్నారు. డోర్నకల్-పాపట్పల్లి మధ్య నాన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పౌర సేవ కేంద్రం ప్రారంభించిన

**-మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ శ్రీదేవి, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక





పటాన్చెరు నియోజకవర్గంలో నగరీకరణ పెరుగుతున్న నేపథ్యంలో గ్రామపంచాయతీలను అప్ గ్రేడ్ చేస్తూ నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని.. వీటి ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పౌర సేవా కేంద్రాన్ని మంగళవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రెటరీ శ్రీదేవితో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. రాబోయే తరాలకు మెరుగైన సౌకర్యాలు, అభివృద్ధితో కూడిన పట్టణాలను అందించాలన్న లక్ష్యంతోనే గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పెద్ద ఎత్తున నిధులతో పాటు సమీకృత అభివృద్ధి మున్సిపాలిటీల ద్వారా సాధ్యం అవుతుందని తెలిపారు. పౌర సేవ కేంద్రాల ద్వారా ప్రజలు నిత్యం ఎదుర్కునే సమస్యల పరిష్కారానికి సత్వరమే పరిష్కారం అందించేందుకు వీటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ శాఖలో జవాబుదారితనం పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. నూతన మున్సిపాలిటీలకు సైతం నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో పరిపాలన సౌలభ్యం, సమీకృత అభివృద్ధి కోసం నూతనంగా ఐదు మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం పదిహేను కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతీల కంటే మెరుగైన పరిపాలన అభివృద్ధి మున్సిపాలిటీల ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 2047 విజన్ ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి పైసాకు అకౌంటబిలిటీ ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పౌర సేవ కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ఫల్గుణ కుమార్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు

**-మేడిపల్లి,భీమారం మండల అధ్యక్షులు చిట్యాల సురేష్, నాగం శివకుమార్**

మేడిపల్లి తెలంగాణ పత్రిక అక్టోబర్ 14



వేములవాడ రాజన్న ఆలయం యొక్క అభివృద్ధిలో భాగంగా దర్శనాలను భక్తులకు నిలిపివేస్తూ ఏకాంత సేవలు చేస్తూ అర్జిత సేవలు మరియు భక్తులు రాజన్న దర్శించుకునేదంతా భీమన్న ఆలయంలోకి మార్చడం అన్న విషయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ చేసిన ఆందోళనను మరియు గౌరవ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ యొక్క సూచనలను తీసుకొని హిందువుల మనోభావాలను దెబ్బ తినకుండా అదే రకంగా భక్తుల యొక్క నమ్మకాలను వమ్ము చేయకుండా రాజన్న ఆలయ ఆవరణలోనే దర్శనాలను ఏర్పాటు చేస్తూ అదే రకంగా అర్జిత సేవలను కూడా ఏర్పాటు చేస్తూ ఏదైతే రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేం ఆహ్వానిస్తూ ఉన్నాం అదే రకంగా భారతీయ జనతా పార్టీ, హిందువుల మనోభావాలు భక్తులను నమ్మకాల పట్ల విశ్వాసంతో చేసే కార్యక్రమాలు తప్ప అభివృద్ధికి ఎప్పుడూ భారతీయ జనతా పార్టీ ఆటంకం కాదు వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం యొక్క అభివృద్ధిని భారతీయ జనతా పార్టీ ఆహ్వానిస్తుంది కాంక్షిస్తుంది కానీ అందులో భాగంగా భక్తులకు రాజన్నను దూరం చేస్తాం అంటేనే భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుంది భీమన్న ఆలయంలో అర్జిత సేవలను భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుంది కానీ మా యొక్క ఆందోళనను గౌరవ పార్లమెంటు సభ్యులు సూచనలు తీసుకొని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షదాయకం మరి దాన్ని భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తున్నది ఎల్లవేళలా హిందువుల భక్తుల మనోభావాలను కాపాడే భారతీయ జనతా పార్టీ యొక్క ఏకైక లక్ష్యంగా ముందుకు పోతున్నాం కనుక ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని మండల అధ్యక్షులు చిట్యాల సురేష్, నాగం శివకుమార్ పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్, ఎన్ రెడ్డి, ధర్మ రెడ్డి, తిరుపతి, వంశీ, పవన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.20 లక్షలతో ఉప్పల్ భారత్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

**-అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 14 ( తెలంగాణ పత్రిక )





ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు అందులో భాగంగానే మంగళవారం రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ ఓల్డ్ భరత్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో 20 లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారి సత్యనారాయణ బస్తీ వాసులతో కలిసి పరిశీలించారు తొందరలోనే ఓల్డ్ భారత్ నగర్ లో స్ట్రోమ్ వాటర్ డ్రెన్ సీసీ రోడ్లు నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ సత్యనారాయణ సల్లా ప్రభాకర్ రెడ్డి,ముత్యంగారి రామ్ లక్ష్మణ్, ప్రశాంత్ రెడ్డి,గౌరిగ చిరంజీవి,కరే రాజు,హరి బాబు, చిన్న,నవీన్ గౌరిగ కళమ్మ,ఆలే మల్లేష్,ఆలే వెంకటేశ్,బట్కిరి శివ,కణమైన నరేష్,రంగుల శేఖర్ ముదిరాజ్, వంశీగౌడ్,శివ పాల్గొన్నారు.

# ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తున్న బిజెపి సర్కార్

**-బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి,**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 14 :-





కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వం ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కు అయినటువంటి ఓటు హక్కును దొంగలించి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ నేతలు దుయ్యబట్టారు ఏఐసిసి పిలుపుమేరకు బోథ్ మండల కేంద్రంలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా వారసంతలో వివిధ వర్గాల వారిని కలిసి ఎన్నికల కమిషన్, బిజెపి పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అత్యుత్తమ భాగస్వామ్యంతో ప్రభుత్వాలను ఎన్నుకునే ఓటు హక్కును బిజెపి ప్రభుత్వం తన వ్యతిరేక శక్తులను గుర్తించి అక్రమ మార్గాల్లో వారి ఓట్లను తొలగిస్తూ, అధికారంలోకి వస్తుందని దానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్ తప్పులను సాక్షాలతో ప్రజల ముందు పెట్టాడని గుర్తు చేశారు స్వయం ప్రతిపత్తిగా ఉండవలసిన ఎన్నికల సంఘం బిజెపి పార్టీకి అనుకూలంగా మారి ప్రజాతంత్ర హక్కులకు విఘాతం కలిగిస్తుందని ఇది రాజ్యాంగ వ్యతిరేకమని ప్రజాస్వామ్య హక్కుల కాపాడడం కోసం కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, దొంగ ఓట్లను, ఓట్ చోరిని అడ్డుకొని తీరుతామని, రానున్న ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి వస్తామనికాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపిటిసి చట్ల ఉమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, దళిత కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్యాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర స్వాములను కలిసి బిక్ష ఏర్పాటు చేసిన సదాశివపేట గురుస్వాములు

సదాశివపేట,అక్టోబర్ 14,(తెలంగాణ పత్రిక)

మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ వద్ద సంగారెడ్డి నుండి శబరిమల వరకు పాదయాత్ర చేస్తున్న సాహితి రాము స్వామి ఆధ్వర్యంలోని స్వాములను సదాశివపేట గురు స్వాములు కలిసి బిక్ష ఏర్పాటు చేసి వారి బాగోగులు తెలుసుకున్నారు. పాదయాత్ర విజయవంతం కావాలని అలాగే ఆరోగ్యం కాపాడుకుంటూ క్షేమంగా శబరి యాత్ర పూర్తి చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గురు స్వామి ,గోనె శంకర్ గురు స్వామి , నాయుడు గురు స్వామి, రాజు గురు స్వామి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్ గురు స్వామి, , సంక్షయ్ గౌడ్, నందు స్వామి, కార్తీక్ గౌడ్, శ్రావణ్ స్వామి వారి శిష్య బృందం పాల్గొన్నారు.



# రాయికల్ లో ఘనంగా పోషణ మాసం వేడుకలు



రాయికల్ అక్టోబర్ 14(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని 3 ,7 అంగన్వాడీ సెంటర్లలో పోషణ మాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.రక్తహీనత ఉన్న గర్భిణీలు విటమిన్-సి ఉన్న నిమ్మ, దానిమ్మ, క్యారెట్,బీట్రూట్, ఆకుకూరలు, మొలకెత్తిన గింజలు,అటుకులు, బెల్లం,ఖర్జూరం,నువ్వులు,పల్లీలు, పుట్నాలు,చిరుధాన్యాలు,పప్పులు వంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు.ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్ ద్వారా పండించే ఆకుకూరలు, కూరగాయలను ఆహారంలో చేర్చుకోవాలని అవగాహన కల్పించారు.గర్భిణీలు రెండు టిటీలను తప్పనిసరిగా వేయించుకోవాలని, అవసరమైతే 102, 108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణీ రోజుకు కనీసం రెండు గంటలు విశ్రాంతి తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని,రెండు సంవత్సరాల వయస్సు వరకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు.రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లులకు సూచించారు. పిల్లలమేధో,భాషా,సాంస్కృతిక అభివృద్ధికి మట్టి బొమ్మలు,చెక్క బొమ్మలు,పూసలు గుచ్చడం,కాగితాల చింపడం వంటి సృజనాత్మక ఆటల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.కిశోర బాలికలకు రక్తహీనత నివారణ,వ్యక్తిగత పరిశుభ్రత, బాల్యవివాహాల నివారణపై అవగాహన కల్పించారు. సామ్యా పిల్లలకు ప్రతినెల బాలామృతం ప్లేస్ అందించబడుతుందని, ప్రతి నెల 1వ, 15వ తేదీల్లో పిల్లల బరువులు తూకం వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బి.వనిత,ఏ.రజిత,ఏఎన్ఎం విజయలక్ష్మి,జుబేదా ఫాతిమా,ఆశ వర్కర్లు వసంత,విజయలక్ష్మి,తల్లులు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# 17న వేములవాడ రాజన్న కోడెల పంపిణీ





వేములవాడ, అక్టోబర్,14, తెలంగాణ పత్రిక.

ఈ నెల 17వ తేదీన వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని 200 కోడెల జతలను శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం అర్హత కలిగిన రైతులు జిల్లా వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. కోడెలు పంపిణీ చేసే రోజున రైతులు ఆన్లైన్లో నమోదు చేసిన ఆయా సర్టిఫికెట్లు పత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. గురువారం ఉదయం వరకూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుని కోడెలు తీసుకు వెళ్లని వారు పత్రాలతో రావాలని కలెక్టర్ తెలిపారు.జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చునిస్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

## సర్పంచ్ గా గెలిచాక ఇచ్చిన హామీలను గాలికి వదిలితే రాజీనామా చేస్తాను... షోషల్ మీడియా లో వైరల్

మఠంపల్లి, అక్టోబర్ 14(తెలంగాణ పత్రిక)




స్థానికసంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే విధించడంతో సర్పంచ్ గా పోటీచేసే అభ్యర్థులు తమ ప్రచారకార్యక్రమాలను ఆపడంలేదు.వివరాల్లోకి వెళ్ళితే సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం భీమ్లాతండా కి చెందిన భూక్యా నరసింహనాయక్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు.తాను సర్పంచ్ గా పోటీచేసే సమయంలో ఇచ్చిన హామీలను మరస్తే గ్రామసభ జరిపి రాజీనామా చేస్తానని ఒక బ్రాండ్ పేపర్ పై రాసి షోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.ఇతరనాయకుల్లాగా తాను డబ్బులను, ఆస్తులను సంపాధించుకొనని ప్రమాణం చేశారు.గ్రామ ప్రజల సంక్షేమం కోసం 24గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. తన తండాలో ఏకుటుంబానికి ఆపద వచ్చిన డబ్బులు తీసుకోకుండా పనిచేస్తానన్నారు.తన తండా ప్రజలకోసం తాను 28సంవత్సరాలనుండి చేస్తున్న ఉద్యోగానికి వదులు కోవడానికి సిద్ధంగా ఉన్నానని అంశం అగ్రిమెంట్ లో చేర్చడంతో మండలంలో ఈ అంశం పెద్దచర్చంషానీయంగా మారింది.

## సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాలలో క్రీడా మైదానం ఏర్పాటు కు కృషి: పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్



సంగారెడ్డి అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో క్రీడ మైదానం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆదేశించారు . కళాశాల ప్రాంగణంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన క్రీడా మైదానం (స్పోర్ట్స్ గ్రౌండ్) ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు సూచించారు . మంగళవారం సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో పర్యటించారు . ఆర్ అండ్ బి (రోడ్స్ అండ్ బిల్డింగ్స్) ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి (డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ) జి జి హెచ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కలిసి కళాశాల ప్రాంగణంలో స్పోర్ట్స్ గ్రౌండ్ ఏర్పాటుకు కొరకు అవసరమైన స్థలం సర్దుబాటు మార్గాలపై సమీక్షించారు. . కళాశాల విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించేందుకు ఆధునిక సౌకర్యాలతో కూడిన క్రీడా మైదానం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక వికాసం,పెంపొందుతుందని తెలిపారు. మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న క్రీడా ప్రాంగణంలో క్రికెట్ ప్రాక్టీసింగ్ నెట్ కోర్టులు , వాలీబాల్ కోర్ట్ , త్రోబాల్ కోర్టు, బాస్కెట్‌బాల్ కోర్ట్ బ్యాడ్మింటన్ , వంటి క్రీడలకు అనువైన మల్టీపర్పస్ ప్లే గ్రౌండ్ రూపకల్పన చేయాలని జిల్లా క్రీడా అధికారి ఖాసీం భేగ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింలు , రవికుమార్ ,జి జి హెచ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాజన్న దర్శనాలపై ప్రభుత్వ నిర్ణయానికి బీజేపీ స్వాగతం

**–బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్**

వేములవాడ, అక్టోబర్, 14 తెలంగాణ పత్రిక.



శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల దర్శనాలను నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తూ ఇటీవల ఆందోళన చేపట్టిన భారతీయ జనతా పార్టీ, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించింది.భక్తుల మనోభావాలను దెబ్బతినకుండా ఆలయ ఆవరణలోనే దర్శనాలు, అర్జిత సేవలు కొనసాగించాలన్న పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ సూచనలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడం హర్షదాయకమని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ తెలిపారు.బుధవారం పట్టణంలోని ఆలయ పరిసరాల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఆలయ అభివృద్ధి పనులు కొనసాగడం అభినందనీయం. అన్నారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ భక్తులను రాజన్న దర్శనం నుండి దూరం చేయడం తప్పు” అని అన్నారు.భక్తుల విశ్వాసాలను కాపాడడం, హిందువుల మనోభావాలను గౌరవించడం బీజేపీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధికి మేమెప్పుడూ వ్యతిరేకం కాదు. కానీ అభివృద్ధి పేరుతో భక్తులపై అన్యాయం జరగకూడదు” అని పేర్కొన్నారు.భీమన్న ఆలయంలో అర్జిత సేవల మార్పులను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, అన్నారు మా పోరాటం ఇక్కడ ఉన్న లోకల్ కాంగ్రెస్ నాయకులకు అర్థం కాలేదు కానీ రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ వారికి అర్థమై మా పార్లమెంట్ సభ్యుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ సలహాలతో సమాలోచనలు జరిపి తీర్పు వెలువరించడం హర్షించదగ్గ విషయం అన్నారు దేవాలయాల నిర్మాణాల్లో కాంక్రీటు కాకుండా సంప్రదాయ రాతి నిర్మాణాలకే ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం మహేష్ పొన్నాల తిరుపతిరెడ్డి లింగంపల్లి శంకర్ సంటి మహేష్ రేగుల రాజ్ కుమార్ మెరుగు లక్ష్మణ్ ఎన్నింటి హనుమాన్లు వివేక్ రెడ్డి గుంటి కనకయ్య నరేందర్ శేఖర్ చిక్కుడు మల్లేశం జవాజి శేఖర్ జూకంటి అఖిల్ రేగుల శ్రీకాంత్ నామాల శేఖర్ బుర్ర మనీష్ గుడిసె మనోజ్ రేగుల సంతోష్ బిల్లా కృష్ణ బాలరాజు శేఖర్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

**–జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కాసమల్ల**

లక్షెట్టిపేట, అక్టోబర్ 14, తెలంగాణ పత్రిక:





నేటి బాలలే రేపటి పౌరులు అని జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కాసమల్ల అన్నారు. మంగళవారం లక్షెటిపేట పట్టణంలోని వైష్ణవి మహిళ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. మహిళలు సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని నిలబడాలని ఆయన సూచించారు. మంచి చదువులు చదువుకొని టాప్ పొజిషన్లో ఉన్నతమైన స్థానాల్లో ఎదగాలని బాలికలు గోల్ కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్షట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, న్యాయవాది గడికొప్పుల కిరణ్ , రహమతుల్లా ,రవీందర్ చాతరాజు శివ శంకర్, కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల కిరణ్ కుమార్ మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన ఫ్యాక్టరీలో యువకుడు మృతిపై సీఐ విచారణ

**–తోటికూలీలను వివరాలు అడిగి తెలుసుకున్న సీఐ**

చిగురుమామిడి,అక్టోబర్ 14(తెలంగాణ పత్రిక):



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ములకనూర్ గ్రామ శివారులోని శాతవాహన బ్రీడింగ్,హెచ్ ఆర్ ఎస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ నిర్మాణంలో భాగంగా పక్క రాష్ట్రాలకు చెందిన ఇద్దరు కూలీలు ఘర్షణపడిన ఘటనలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలో మంగళవారం తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్ ఫ్యాక్టరీ వద్ద విచారణ చేపట్టారు.పశ్చిమ్ బెంగాల్ కు చెందిన దాసో సొరెన్(33),ముస్లిం ఖాన్(35) అనే ఇద్దరు యువకులు రాత్రి పదిన్నర గంటల సమయంలో మొదటి అంతస్తులో డబ్బుల గురించి గొడవపడుతు ఇద్దరూ ఘర్శన పడుతుండగా దాసో సోరెన్ ను ముస్లిం ఖాన్ అనే యువకుడు కిందికి తోసేసాడు.దీంతో తలకు తీవ్ర గాయం కావడంతో కరీంనగర్ ఆస్పత్రికి తరలించగా అక్కడ మృతి చెందారు.అక్కడ పనిచేస్తున్న కాంట్రాక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన్న పోలీసులు విచారణ చేస్తున్నట్లు సీఐ వివరించారు. ప్రమాదం జరిగిన స్థలాన్ని అక్కడ పని చేస్తున్న కూలీల సమక్షంలో పరిశీలించి,వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మరో యువకుడు ముస్లిం ఖన్ డిశ్చార్జి అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని సీఐ సదన్ కుమార్ తెలిపారు.ఈ విచారణలో చిగురుమామిడి ఇన్చార్జి ఎస్ఐ స్వాతి ఉన్నారు.

## హైదరాబాద్‌లో ఐద్వా 14వ జాతీయ మహాసభలు - తెలంగాణలో మొదటిసారి

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక



అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 నుంచి 28 వరకు హైదరాబాద్‌లో జరగనున్నట్లు ఐద్వా జిల్లా అధ్యక్షులు జి. సునీత, కార్యదర్శులు నాయిని లలిత తెలిపారు. ఈ సందర్భంగా బీరంగూడలో ఐద్వా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ మహాసభల్లో దేశం నలుమూలల నుండి సుమారు 1000 మంది ప్రతినిధులు హాజరుకావడం విశేషం. నాలుగు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలను చర్చిస్తూ భవిష్యత్ కార్యాచరణ, మహిళా ఉద్యమాల దిశా నిర్దేశం చేయనున్నారు. జాతీయ సంఘం ఐద్వా మహిళల సమాన హక్కులు, విద్య, వైద్యం, బాల్యవివాహాల నిషేధం, వర్క్‌ప్లేస్‌లో లైంగిక వేధింపులు, స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు తదితర సమస్యలపై అనేక పోరాటాలు జరిపింది. మహాసభల సందర్భంగా మహిళల స్వేచ్ఛ, సమానత్వం, ఉపాధి, అధిక ధరలు, అణచివేతలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలను, బాలికలను చైతన్యవంతం చేసే సెమినార్లు, సదస్సులు, చర్చా గోష్టులు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మహిళా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు అభ్యుదయవాదులు, శ్రేయోభిలాషులు, సోదర ప్రజానీకం ఆర్థికంగా సహకరించాల్సిందిగా కూడా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుజాత, మల్లేశ్వరి, పద్మావతి, సరస్వతి, చుక్కాకుల సుజాత, లావణ్య, లక్ష్మి, శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడిలో ధమ్మ దీక్ష దినోత్సవం వేడుకలు

వాంకిడి, అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక):-





వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో భారతీయ బౌద్ధ మహా సభ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అక్టోబర్ 14 న ధమ్మ దీక్ష దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. 1956లో డా. బాబాసాహెబ్ భీం రావు అంబేద్కర్ 6 లక్షల మందికి బౌద్ధ ధర్మం లోకి మార్పు కలిగించిన పవిత్రమైన రోజు ఇది. ఈ సందర్భంగా బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ ప్రసంగించారు.నాగపూర్, చంద్రపూర్, వాంకిడి, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ లలో గతంలో నిర్వహించిన దీక్షల ప్రస్తావన చేశారు. కార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, త్రీ శరణం, పంచశీల ను సంఘం నాయకులు ఆలపించారు. బౌద్ధ మహాసభ మండల గౌరవ అధ్యక్షుడు జయరాం ఉప్రే చేత పంచశీల జెండా ఆవిష్కరించారు. బౌద్ధ మత స్వీకరణ రోజును పురస్కరించుకుని జయరాం ఉప్రే ను మైనారిటీ నాయకుడు నౌషద్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, రోషన్ ఉప్రే, సమాజ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ, రాజేశ్వర్ ఉప్రే, దుర్గం పెంటు ,శ్రీనివాస్, శ్యామ్ రావు దొండుజి మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిసిసి బజార్ హత్నూర్ మండల నాయకుడు చిన్నయ్య లను పరామర్శించినా





**–సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎస్. విలాస్**

**–జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్,**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి–తెలంగాణ పత్రిక– అక్టోబర్ 14:-

ఆదిలాబాద్ పట్టణ కార్యదర్శి కట్ట చంద్రమౌళి ఆధ్వర్యంలో రిమ్స్ మరియు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో అనారోగ్యం తో బాధపడుతూ అడ్మిట్ అయి చికిత్స పొందుతున్న సిపిఐ బజార్ హత్నూర్ మండల కార్యదర్శి ఆవుల రవీందర్ క్రాంతినగర్ కు చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు అల్లూరి మల్లేష్ మరియు బిసిసి బజార్ హత్నూర్ మండల నాయకుడు చిన్నయ్య లను పరామర్శించే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమం కు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎస్. విలాస్ ముఖ్యతిథిగా పాల్గొని రవీందర్, మల్లేష్, చిన్నయ్య, లను చాలా సేపు ఆప్యాయంగా పలకరించి మంచి చెడులు తెలుసుకొని మీరు ఎం బయపడద్దని మీ వెంట సిపిఐ పార్టీ ఉంది అని మనోధైరాన్ని చెప్పి ఆయా వార్డుల డాక్టర్ల తో మాట్లాడి రోగులకు మంచి ట్రీట్మెంట్ అందించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కట్ట కృష్ణ స్వామీ, కళ్ళేపెల్లి గంగయ్య, ఏఐటీయూసీ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు, మెడికల్ యూనియన్ జిల్లా నాయకులు MD వహీద్, రాము లు ఉన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# చెట్లు పెంచడమే భావితరాలకు గొప్ప బహుమతి

**-నిజామాబాద్ లో అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమం**

**-సిబిసి ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మ నాయక్**

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 14, (తెలంగాణ పత్రిక)

చెట్ల పెంపకమే భవిష్యత్ తరాలకు అందించే గొప్ప బహుమతి అని, మొక్కలు నాటి సంరక్షించుకుంటూ పర్యావరణాన్ని కాపాడుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ తెలిపారు.. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, క్షేత్ర కార్యాలయం, నిజామాబాద్ ఆధ్వర్యంలో నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కాలేజ్ ఆవరణలో మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా సిబిసి ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణంతో కూడిన భూమిని అందించటం మనందరి బాధ్యతగా గుర్తించాలని పేర్కొన్నారు. పర్యావరణం - ప్రగతిని




సమన్వయం చేసుకుని ముందుకు సాగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమౌతుందని, ఈ దిశగా విద్యార్థులంతా అమ్మ పేరిట ఒక మొక్క స్ఫూర్తిని వ్యాప్తి చేయటంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కులు నాటడమే కాకుండా, ఆ చాయా చిత్రాన్ని తీసుకుని #Plant4Mother హ్యాష్ ట్యాగ్ లను వినియోగించి సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన పర్యావరణాన్ని యధావిధిగా ముందు తరాలకు అందించాలని గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి రామ్ మోహన్ రెడ్డి అన్నారు.




ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం ద్వారానే మనిషి మనుగడ సరైన మార్గంలో ముందుకు సాగుతుందన్నారు. మన పూర్వీకులు అందించిన స్వచ్ఛమైన గాలి, నీరు, నేలను యధావిధిగా ముందు తరాలకు అందించడం తమ బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలి. పరిశుభ్రత, పచ్చదనంతో కూడిన ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు పునరంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సిసి ఆఫీసర్ డాక్టర్ ఎం రామస్వామి, సెంట్రల్ బ్యూర్ ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ అసిస్టెంట్ రసిద్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# రాజన్న ఆలయ అభివృద్ధిని బిజెపి అడ్డుకోవడం సిగ్గుచేటు: న్యాత నవీన్

**-నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు**

**-అభివృద్ధిపై కుట్రలు కుతంత్రాలు చేస్తే.. మీ ఇళ్ళను ముట్టడిస్తాం..!**

**-అభివృద్ధిని ఓర్వలేక పోతున్న బిజెపి నేతలను ప్రజలు సహించవద్దు**

**-మీరు అభివృద్ధిని అడ్డుకుంటే.. యూత్ కాంగ్రెస్ అడ్డుగోడగా నిలబడుతుంది**

**-రాజన్న ప్రధాన ద్వారం ముందు సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం**

వేములవాడ, అక్టోబర్,14, తెలంగాణ పత్రిక.

గత ప్రభుత్వాల హాయంలో గత పాలకులు చేయలేని వేములవాడ రాజన్న పునర్నిర్మాణ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వంలో సుమారు 150 కోట్లతో బీసీ నాయకుడు ఆది శ్రీనివాస్ చేస్తే బిజెపి నాయకులు ఓర్వలేకపోతున్నారని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు న్యాత నవీన్ విమర్శించారు. వేములవాడ రాజన్న ఆలయం ముందు బిజెపి నేతలు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని ఆయన



తీవ్రంగా ఖండించారు. మంగళవారం రాజన్న ఆలయం ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పాలకులు ఇచ్చిన హామీలు కూడా ప్రజలకు సక్రమంగా నెరవేర్చలేదని కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి చేస్తే సహించలేక అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటే యూత్ కాంగ్రెస్ అక్రమార్కులకు అడ్డుగోడగా ఉంటుందని స్పష్టం చేశారు. గృహ నిర్మాణం చేసుకుంటే ఇంట్లో ఉండి పనులు చేసుకునే పద్ధతి ఎక్కడైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధికి మీ సలహాలు సూచనలు ఇవ్వండి కానీ లేనిపోని కుట్రలు, కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోవడం మానుకోవాలని అన్నారు. కావలుసుకొని అభివృద్ధి అడ్డుకుంటే బిజెపి నేతల ఇళ్లను త్వరలో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రెటరీలు నాగం మురళి, లావుడ్య శేఖర్, నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ ఎన్నారం సాగర్, రూలర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రోమల ప్రవీణ్, అర్బన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, రూలర్ కోఆర్డినేటర్ ప్రసాద్,కో కోఆర్డినేటర్ సామల రజనీకాంత్, పట్టణ మైనార్టీ జనరల్ సెక్రెటరీ షాహిద్ పాషా,నక్క సాయి, షేక్ ఇర్ఫాన్, అక్కి సునీల్, కాసర్ల అరుణ్, సందెల శశి కుమార్, మ్యాదరి జాన్సన్, నేదురి రాకేష్,శివ,దీపక్, నవీన్ తదితర యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రాల నేపంతో మైనర్ బాలికపై లైంగిక దాడికి బాల్పడ్డ బాబా అరెస్ట్, రిమాండ్ తరలింపు

**-ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.**

**-నిందితునిపై ఫోక్సో కేసు.**

**-ప్రజలు మంత్రాలను, తంత్రాలను, బాబాలకు నమ్మవద్దని పోలీసుల సూచన.**

**-ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 14 :-

ఆదిలాబాద్ పట్టణానికి చెందిన మైనర్ బాలిక తరచూ అనారోగ్యానికి గురవుతూ ఉండటంతో, తన స్నేహితురాలు తండ్రి మంత్రాలతో, తంత్రాలతో తాయిత్తులతో నయం చేస్తానని నమ్మబలికి, బాధితురాలితో సహా బాధితురాలీ కుటుంబ సభ్యులను ఈనెల 9వ తారీఖున నిర్మల్ జిల్లా సోన్ నది సమీపంలో పలు పూజా కార్యక్రమాలు చేసి తిరిగి 11 వ తారీఖున ఆదిలాబాద్ పట్టణంలోని బాధితురాలి స్వగృహానికి తీసుకెళ్లడం జరిగింది. అదే రోజు రాత్రి నిందితుడు షేక్ కలీం బాధితురాలి ఇంట్లో బస చేసి, పూర్తిగా నయం కావాలంటే ఈరోజు రాత్రి ఒంటరిగా బాధితురాలితో పలు పూజా




కార్యక్రమాలు నిర్వహించాలని నమ్మబలికి కుటుంబ సభ్యులను వేరే గదిలో ఉంచి రాత్రి సమయంలో బాధితురాలు పై లైంగికంగా వేధింపులకు పాల్పడడం జరిగింది. ఆ సమయంలో బాధితురాలు కి "నీ సమస్యలన్నీ పోతాయి కుటుంబ సభ్యులకు చెప్పిన వారిని చంపేస్తానని" బెదిరించినట్లు మరుసటి ఉదయం బాధితురాలు తల్లిదండ్రులకు చెప్పగా, వెంటనే ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు



బాధితురాలి తల్లిదండ్రులు వచ్చి ఫిర్యాదు చేసిన సందర్భంలో.. ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో నిందితుడు షేక్ కలీం (మారేగావ్ గాదిగూడ మండలం) పై మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, లైంగిక దాడికి పాల్పడిన కారణంగా ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్ తెలియజేశారు. ప్రజలు మంత్రాలను, బాబాలను, తంత్రాలను నమ్మవద్దని, ఎలాంటి వైద్య సమస్యలు ఉన్న నిర్భయంగా గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు వైద్య రంగాన్ని సంప్రదించాలని సూచించారు. ఇలాంటి వారి పట్ల ఎవరైనా మోసానికి గురైన యెడల జిల్లా పోలీస్ యంత్రాంగానే నిర్భయంగా సంప్రదించవచ్చని తెలిపారు. నిందితు షేక్ కలీం పై దర్యాప్తు కొనసాగుతుందని అతని అరెస్టు చేసి ఈరోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

# హాస్టల్ భవనం సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం : ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేతాజీ రామవరం క్యాంపస్ లో ఉన్న 100 మంది విద్యార్థులకు నిర్మించబడిన హాస్టల్ భవనంను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ సందర్శించారు.ఈ హాస్టల్ భవనం ను ఉపయోగించుకొనుటకు అవకాశాలను పరిశీలించి, ప్రతిపాదనలు సమర్పించాలని బీసీ వెల్ఫేర్ ఎస్సీ వెల్ఫేర్ అధికారులను ఆదేశించడం జరిగినది. అదేవిదంగా వాటికనుగుణంగా ఇంజనీరింగ్ విభాగం వారు అంచనా లను రూపొందించాలని ఆదేశించారు.తదుపరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేతాజీ రామవరం ను కూడా పరిశీలించి అక్కడి భవనం లను వెంటనే మరమ్మత్తులు చేసే విధంగా ప్రపోజల్ ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను



ఆదేశించారు. తరగతి గదిలోని విద్యార్థులతో కాసేపు ముచ్చటించి, వారి నోట్ బుక్స్ ను పరిశీలించారు. పాఠశాలకు కావలసిన చిన్న చిన్న మరమ్మత్తులను స్కూల్ గ్రాంటు ను వినియోగించుకొని చేయించు కోవాలని, పాఠశాల పరిశుభ్రతను మొక్కల పెంపకాన్ని యాప్స్ స్వచ్ఛ మిత్రలతో ఎప్పటికప్పుడు చేయించాలని ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు.అదేవిధంగా ఉన్నత పాఠశాల యొక్క



స్థలమునకు సంబంధించిన హద్దులను నిర్ధారించి పెన్సింగ్ ఏర్పాటు చేసేలా చూడాలని కొత్తగూడెం తాసిల్దార్ కి సూచించారు. ఈ సందర్శనలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి శ్రీలత , బీసీ గురుకుల ఆర్సీఓ రాంబాబు, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులు, టీజీవీడీసీ ఇంజనీర్లు చారి, రాజగోపాల్ ప్రధానోపాధ్యాయురాలు ద్రౌపది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందును విజయవంతం చేయండి నరాల రుక్కారావు



మునగాల - ప్రతినిధి, అక్టోబర్ 14, తెలంగాణ పత్రిక

స్థానిక సంస్థలలో, విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య నిర్వహించు తలపెట్టిన రాష్ట్ర బందును విజయవంతం చేయాలని బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్కారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం బరాఖత్ గూడెంలో ఏర్పాటుచేసిన బీసీ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని పార్టీలు కూడా బీసీలను బలపరిచి రాజ్యాధికారం దిశగా నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ఈనెల 18 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు వాణిజ్య సంస్థలను తదితర రంగాలను బందు చేస్తున్నట్లు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బడేటి సత్యం, మాచర్ల కోటయ్య, బుర్రి హరిబాబు, అక్కెనపల్లి ఉపేందర్, సతీష్, నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలి

**-ప్రముఖ కవి కొండూరు పోతన్న**



ముధోల్:14అక్టోబర్(తెలంగాణ పత్రిక)

విద్యార్థులు ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలని "కొండూరు గుండె చప్పుడు" నరశతకం అంకురాలు" అనే పుస్తకాల రచయిత ప్రముఖ కవి కొండూరు పోతన్న(తెలుగు భాష బాషోపాధ్యాయులు) అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు తెలుగు భాషలోని సందేహాలను నివృత్తి చేశారు. పరీక్షల్లో వచ్చే మోడల్ పేపర్ పై అవగాహన కల్పించి శ్రద్ధగా చదవాలని అన్నారు అనంతరం పాఠశాల ప్రాంతాలయానికి పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన చార్యులు సారథి రాజు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలికను తల్లి కి అప్పగించిన ఆర్టీసీ నర్సంపేట డిపో ఉద్యోగులు



నర్సంపేట అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో ఉద్యోగులు కండక్టర్ కొలిపాక రాంబాబు, డ్రైవర్ శ్రీను డ్యూటీ లో మంగళవారం రోజు వరంగల్ బస్టాండ్ నుండి నర్సంపేట కి వచ్చుచున్న క్రమంలో స్కూల్ యూనిఫామ్ లో ఉన్న అమ్మాయి ని చూసారు. ఆమె ఉదయం ఇదే బస్సు ఎక్కి మళ్ళీ తిరుగు ప్రయాణం కొరకు అదే బస్సు ఎక్కింది. అనుమానం వచ్చి అమ్మాయిని వివరాలు అడగగా ఆమె గట్టి గీత మాధురి, వయస్సు 11స::రాలు, కొత్తగూడ మండలం ముస్మి గ్రామం అని చెప్పింది. స్కూల్ కి వెళ్లకుండా ఆమె వరంగల్ వచ్చింది. కండక్టర్, డ్రైవర్ అమ్మాయికి భోజనం పెట్టి వారి తల్లి ఫోన్ నెంబర్ అడిగి ఫోన్ చేసి సమాచారం అందింది నర్సంపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ ఆదేశానుసరం డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, అర్టీ హరిప్రసాద్ మరియు సూపర్ వైజర్ల సమక్షంలో అమ్మాయిని తల్లి కి అప్పగించడం జరిగింది. వారు డిపో అధికారులకు ధన్యవాదములు తెలియజేసారు.

## సాయికుమార్ మరణం గ్రామానికి తీరని లోటు

**-బిఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు కొల్లూరి రాజు**

**నర్సంపేట అక్టోబర్ తెలంగాణ పత్రిక**



దుగ్గొండి మండలంలోని స్వర్గీయ మాజీ ఎంపీటీసీ జిల్లెల్ల సాయికుమార్ మరణం గ్రామానికి తీరనిలోటు, వారి కుటుంబానికి శంభయ్యపల్లి గ్రామం తరుపున వారి సేవలను గుర్తించి మానవతా దృక్పథంతో 31600 ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

## మా యొక్క కుమార్తె వివా హామహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర మంత్రికి ఆహ్వాన పత్రిక



**సంగారెడ్డి అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండలం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ కూతురు వివాహానికి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనరసింహ గారిని ఆహ్వానించడం జరిగినది. 31. 10. 2025 నాడు మా యొక్క కుమార్తె నవ్య శ్రీ వివాహ మహోత్సవానికి మంత్రివర్యులు రావాలని ఆహ్వానం పెళ్లి పత్రికను ఇవ్వడం జరిగినది. కావున తమరు ఆశీర్వదించి పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, ప్రభాకర్ వైస్ చైర్మన్, భీమన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వినయ్ కుమార్ నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి పరిశీలకుడికి రాజేందర్ రావు ఘన సన్మానం

**-డిసీసీ కార్యాలయంలో ప్రెస్ మీట్ కు హాజరు..**



**కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 14:**

కరీంనగర్ డిసిసి, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం కోసం కరీంనగర్ విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకుడు శ్రీనివాస్ మానే (హంగల్ ఎమ్మెల్యే కర్ణాటక) ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణను మర్యాదపూర్వకంగా పూర్వకంగా కలిశారు. వారిద్దరితో పలు అంశాలపై చర్చించారు. అనంతరం డిసిసి కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో వెలిచాల రాజేందర్ రావు ఏఐసీసీ పరిశీలకులు, కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు.

## మంత్రిఉత్తమ్ ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సక్రునాయక్

**మఠంపల్లి అక్టోబర్ 14(తెలంగాణ పత్రిక)**



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం కొత్త దొనబండతండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాలోతు సక్రు నాయక్ మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి మండలంలో పార్టీ ఎదుగుదల, సంస్థగత ఎన్నికల అంశం పై చర్చించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట అల్లిపురం మాజీ సర్పంచ్ బోగాల పిచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే నాయిని కే డీసీసీ అధ్యక్ష పదవి కేటాయించాలి

**-50 వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అప్సర్ పాషా**

**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 14**



వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి మరోసారి హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు గా కేటాయించాలని 50 వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అప్సర్ పాషా అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గా కాంగ్రెస్ పార్టీకి సేవలు చేశారని, కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉన్నారని అప్సర్ పాషా తెలిపారు కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి డీసీసీ అధ్యక్షుడుగా అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని సయ్యద్ అప్సర్ పాషా డిమాండ్ చేశారు.

# పోతంగల్ లో ఘనంగా పోషణ మహోత్సవ కార్యక్రమం

**-బోధన్ సిడిపిఓ పద్మ ఆధ్వర్యంలో**

**పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 14.**

పోతంగల్ మండల కేంద్రంలోని సాయిబాబ ఫంక్షన్ హాల్ నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ సిడిపిఓ పద్మ ఎంపీడీవో చందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ.....అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఇచ్చే పౌష్టికరమైన ఆహార పదార్థాలను తీసుకావాలని సూచించారు. మహిళలకు పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రతి రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు యోగా



కార్యక్రమాలను ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు పోషణ మహోత్సవ కార్యక్రమంలో పలు రకాల యోగా ఆసనాలను చేయడం ద్వారా నిత్యం ఆరోగ్యంగా ఉంటారన్నారు. తప్పకుండా ప్రతి ఒక్కరూ యోగచేయలని ఆరోగ్యంగా ఉండాలని యోగ ఇన్స్ట్రక్టర్ జ్యోతి ఆశా కార్యకర్తలకు అంగన్వాడీ టీచర్లకు బాలింతలకు వివరించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చందర్, ఆరోగ్య సూపర్వైజర్లు సావిత్రి సుజాత సునీత పోషణ కోఆర్డినేటర్ నరేష్,అంగన్వాడీ సూపర్వైజర్లు కొమరవ్వ, శ్రీలత, వెంకటరమణ, టీచర్లు, కల్పన, బాల లక్ష్మి, సుజాత, స్వరూప,ప్రేమలత, శారద కోటగిరి ఉమ్మడి మండలాల సెక్టార్ అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు బాలింతలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల ప్రమాదాలపై ప్రజలకు అవగాహన

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఐనోల్, పెద్ద కంజర్ల గ్రామాలలో ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ఆరవ రోజు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వీధి వీధి తిరిగి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజలకు వివరించడంతో పాటు, అవగాహన పోస్టర్లు అతికారు. జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కళింగ కృష్ణ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థి దశలో జ్ఞానసంపాదనకు ఎక్కువ సమయం కేటాయించాలని, క్రమశిక్షణతో పట్టుదలగా చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని సూచించారు.



అలాగే, సమాజ విలువల పట్ల అంకితభావంతో ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళింగ కృష్ణ కుమార్ ప్రేరణాత్మక సందేశం ఇచ్చినందుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బేగంపేట, హైదరాబాద్ నుండి వచ్చిన జాతీయ సేవా పథకం చైర్మన్ ప్రొఫెసర్ కె.పద్మావతి, యూనిట్ 1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జీ.నరసింహులు, యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.మధుకర్ రావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అదేవిధంగా, పాఠశాల ఆవరణలో శాస్త్రీయ నృత్యం, జానపద సామాజిక అంశాలపై నాటకాలు ప్రదర్శించి, ప్రజల్లో చైతన్యాన్ని పెంచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి, యువ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో 17 నుంచి శ్రీ లలితా చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ఠాపన కుంభాభిషేకం

**విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 14, (తెలంగాణ పత్రిక)**

బాసరలోని శ్రీ శృంగేరి శంకరమఠం ఆధ్వర్యంలో శ్రీ లలితా చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ఠాపన కుంభాభిషేక మహోత్సవం అక్టోబర్ 17 నుండి 19, 2025 వరకు భక్తి పూర్వకంగా నిర్వహించబడనుంది..అక్టోబర్ 19వ తేదీ ఆదివారం ఆలయ కుంభాభిషేకం జగద్గురువులు శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారి కరకమలములచే వైభవంగా నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు చిట్టిమిల్ల హరిప్రసాద్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భవిష్యత్తులో ఈ ఆలయంలో వేదపాఠశాల, మహానంది, భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ, మరియు వసతి సదుపాయాలు ఏర్పాటు చేయబడనున్నాయని తెలిపారు. ఈ ఆలయం భవిష్యత్తులో మహా పుణ్యక్షేత్రంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిజామాబాద్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆలయం నిర్మాణం నిజామాబాద్ నగరంలోని లలిత ఆశ్రమ ఆలయ వ్యవస్థాపకులు కీర్తిశేషులు వేలేటి సుధాకర్ శర్మ గారి కోరిక మేరకు భక్తులు, ప్రముఖులు శృంగేరి మఠం సహకారంతో నిర్మించబడింది. ఆయన ఆత్మ సాక్షిగా ఈ ఆలయం రూపుదిద్దుకోవడం ఎంతో ఆనందదాయకం. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిష్ఠాపన కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య





నిర్వాహకులు వేలేటి రాజేందర్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు కొమ్మ సుధాకర్, మోటూరు వెంకటేశం, బచ్చు గోపాల్, ముత్యపు సంతోష్, శనిశెట్టి అభిషేక్, పి. సతీష్ రావు (బాసర మాజీ సర్పంచ్) తదితరులు పాల్గొన్నారు..

# ఆన్లైన్ సేవల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-విద్యార్థులకు భద్రత, అక్రమ రవాణా నివారణ పట్ల శిక్షణ**

**-విద్యార్థులు ఆన్లైన్ మోసాలకు, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలి**

**-కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్**

**కోదాడ : అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)**

కోదాడ పట్టణ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి స్టూడెంట్ సేఫ్టీ అండ్ యాంటీ ట్రాఫి కింగ్ అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం శిక్షణా శిబిరంలో విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల భద్రత అక్రమ రవాణా నివారణ అంశాల పట్ల అక్టోబర్ 14, 15 తేదీల 2, రోజులు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు




తెలిపారు. నడిగూడెం, చిలుకూరు, అనంతగిరి, మునగాల, కోదాడ మండలాల నుండి 49 మంది ఉపాధ్యాయులు పాఠశాలకు ఒక్కొక్కరు చొప్పున శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. శిక్షణలో ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు, విద్యార్థుల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, విద్యార్థులలో నైతిక విలువలు పెంపుదల విషయాల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజ్వల స్వచ్ఛందసంస్థ, హైదరాబాద్ సారధ్యంలో రిసోర్స్ పర్సన్స్, సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ వై .చంద్రయ్య, కె .కుబ్ర పి. పి . స్నేహలత , బడుగుల సైదులు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆన్లైన్ సేవలపట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి పాఠశాలకు సైక్రియాటిస్ట్ కౌన్సిలింగ్ నిర్వహణ ఏర్పాటు చేయాలని, సోషల్ మీడియా పైన ప్రభుత్వ నియంత్రణ అవసరమని, ఆఫ్లైన్ క్రీడలు, నైతిక విలువలు అవసరమని శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు అభిప్రాయాన్ని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, 5 మండలాల నుండి 49 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న నిందితులు అరెస్టు

**నర్సంపేట అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక**



గంజాయి రవాణా చేసి విక్రయిస్తున్న నిందితులు అరెస్ట్ ,వివరాల్లోకి వెళ్తే భుపాలపల్లి జిల్లా, టేకుమట్ల కు చెందిన 1) మారేపల్లి ప్రశాంత్ తండ్రి మహేందర్, వయస్సు: 21 సం. రాలు, వృత్తి : విద్యార్థి, బిట్స్ కళాశాల, యందు చదువుకుంటూ తన తల్లిదండ్రులు ఇచ్చే డబ్బులు తన జల్సాలకు సరిపోక సులువైన మార్గంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు సంపాదించాలని, ఎలాగైనా గంజాయి కొని దానిని విద్యార్థులకు అమ్మాలని, తన స్నేహితుడైన 2) వంచనగిరి విశ్వాస్ %ూ/రా% శ్రీనివాస్, వయస్సు 21 సం. రాలు, వృత్తి :విద్యార్థి, శ్రీరాంనగర్, రంగశాయిపేట, ఇద్దరు చాలాచోట్ల తిరిగిన గంజాయి దొరక్కపోవడంతో ఈ గంజాయిని మహారాష్ట్రలోని చంద్రాపూర్ నుండి నర్సంపేటకు తీసుకువచ్చి ద్వారకాపేట రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ వద్ద గంజాయి అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం రావడంతో, వెంటనే మా పోలీస్ సిబ్బంది వారిని పట్టుకొని వారి వద్ద 128 గ్రాముల ఎండు గంజాయి దాని విలువ సుమారు 6500/- ఒక మొబైలు ఫోన్ స్వాధీన పరుచుకొని సదరు ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేయనైనది.

# పూర్తిగా తగ్గుముఖం పట్టిన సీజనల్ వ్యాధులు

**-గతేడాది కంటే తక్కువగా డెంగీ, మలేరియా, టైఫాయిడ్ కేసులు..**

**-సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర్ రాజనర్సింహా సమీక్ష**

తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం ( అక్టోబర్ 14)

రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖాన్ల పనితీరు, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సోమవారం సెక్రటేరియట్‌లో ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత రెండేండ్లతో పోల్చితే, ఈ ఏడాది డెంగీ, మలేరియా, టైఫాయిడ్ తదితర కేసులు గణనీయంగా తగ్గాయని హెల్త్ సెక్రటరీ, డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తూ, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ రవీంద్ర నాయక్ మంత్రికి వివరించారు. గతేడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకూ చికున్‌గున్యా కేసులు 361 నమోదవగా, ఈ ఏడాది జనవర్ నుంచి సెప్టెంబర్ వరకూ 249 కేసులు మాత్రమే నమోదయ్యాయని వెల్లడించారు. ఇదే సమయంలో గతేడాది 226 మలేరియా కేసులు నమోదవగా, ఈ ఏడాది 209 కేసులు మాత్రమే వచ్చాయన్నారు. గతేడాది టైఫాయిడ్ కేసులు 10,149 నమోదవగా, ఈ ఏడాది 4600



మాత్రమే నమోదయ్యాయని అధికారులు వివరించారు.గతేడాదితో పోలిస్తే డెంగీ కేసులు 2900 తక్కువగా నమోదయ్యాయని అధికారులు తెలిపారు.ఈ మేరకు అధికారులు మంత్రికి నివేదిక అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల ప్రభావం తక్కువగా ఉండడం అభినందనీయమన్నారు. మొత్తంగా చూసినప్పుడు కేసులు తక్కువగా ఉన్నప్పటికీ, గ్రేటర్ హైదరాబాద్, మరో నాలుగైదు జిల్లాల్లో స్వల్పంగా కేసులు పెరిగాయని, ఆయా జిల్లాల్లో యాంటిలార్వల్ ఆపరేషన్‌ను విస్తృతం చేయాలన్నారు.ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయని, ఆయా జిల్లాల్లోని హాస్పిటళ్లలో పనిచేస్తున్న డాక్టర్లు, సిబ్బందిని అప్రమత్తం చేయాలని మంత్రి సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వాతావరణంలో వస్తున్న మార్పులు, ఆ మార్పుల వల్ల ప్రబలే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేసి, ప్రజలకు అవగాహన కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.వర్షాలు పడుతున్న జిల్లాల్లో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పర్యటించాలని మంత్రి ఆదేశించారు.ఇండ్లను పరిశుభ్రంగా ఉంచుకున్నట్టే, ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలను ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.ఇంట్లో, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు.ఒకవేళ సీజనల్ వ్యాధుల బారినపడితే, ప్రభుత్వ దవాఖాన్ల వైద్య సేవలను ఉపయోగించుకోవాలని మంత్రి కోరారు. ప్రభుత్వ దవాఖాన్లలో అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

# పంటలు ఎండుతున్న పట్టించుకునే నాధుడు కరువు

**-నెల రోజులుగా లిఫ్ట్ నీళ్లు రాక ఎండిపోతున్న పంటలు**

**-కాలిపోయిన లిఫ్ట్ ట్రాన్స్ఫర్మర్, రిపేరుకొచ్చిన మోటర్లు**

**-ఆకుపాముల కోదండరామస్వామి లిఫ్ట ఎత్తిపోతల పథకం పరిధిలోని రైతుల ఆవేదన**

మునగాల - ప్రతినిధి, అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక

పచ్చని పంటలు ఎండిపోతున్న పట్టించుకునే నాధుడు కరువు అవడంతో ఆరుగాలం కష్టపడి అప్పులు తెచ్చి వ్యవసాయం సేద్యం చేస్తున్న రైతులు అష్ట కష్టాలు పడుతున్న సంఘటన మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఆకుపాముల కోదండ రామస్వామి లిఫ్ట్ ఎత్తిపోతల పథకం పరిధిలో నెలకొన్నది, గతనెల రోజులుగా లిఫ్ట్ ట్రాన్స్ఫర్మర్ మరియు మోటర్లు కాలిపోవడంతో లిఫ్ట్ ద్వారా పంట పొలాలకు సాగునీళ్లు అందించడంలో అధికారుల నిర్లక్ష్యం మూలాన పచ్చని పొలాలకు సాగు నీళ్లు లేక, లిఫ్ట పరిధిలోని రైతులు ఈమధ్య కురిసిన వర్షం నీళ్లతోటే సాగుచేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారు, వందలాది ఎకరాల్లో వరిపంట పైరు పొట్టదశలో ఉండగా సాగునీళ్లు లేక భూమి నెర్రెలు తేలడంతో పచ్చని పొలాలు ఎండిపోతున్నాయి, ఇంత జరుగుతున్న స్థానిక అధికార యంత్రాంగం మరియు





లిఫ్ట్ నిర్వహకులు లిఫ్ట్ ట్రాన్స్ఫర్మర్ మరియు మోటార్లు రిపేరు చేసి సాగునీళ్ళు అందించడంలో నేటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి లిఫ్ట్ ట్రాన్స్ఫర్మర్ మరియు మోటర్లు రిపేరు చేయించి సాగునీళ్లు అందించి ఎండుతున్న పచ్చని పంట పొలాలను కాపాడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

**తక్షణమే సాగునీళ్ళు విడుదల చేసి ఎండుతున్న పంటలు కాపాడాలిగడ్డం విజయ్,**

కౌలు రైతు మునగాల గ్రామానికి చెందిన కౌలు రైతు గడ్డం విజయ్ ముకుందాపురం గ్రామ శివారులో 10 ఎకరాల పొలం కౌలుకు తీసుకొని సేద్యం చేస్తుండగా, గత నెల రోజులుగా నీళ్ల లేక తన పంట పొలం పూర్తిగా ఎండిపోయే దశలో ఉన్నదని, ఒకటి రెండు రోజుల్లో లిఫ్ట్ పంపుల ద్వారా సాగునీళ్లు విడుదల చేయకపోతే పొట్ట దశలో ఉన్న తన వరి పంట పూర్తిస్థాయిలో ఎండిపోతుందని ఇప్పటికే మూడు లక్షల రూపాయలు అప్పులు తెచ్చి తాను వ్యవసాయం చేస్తున్నానని తనలాగే సన్న చిన్న కారు రైతులు మరియు కౌలు రైతులు అనేకమంది సాగునీళ్లు లేక తమ పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని, కావున తక్షణమే స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మరియు అధికారులు స్పందించి లిఫ్ట్ మోటర్లు రిపేరు చేయించి సాగునీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.

# పాలకుర్తి నియోజకవర్గానికి నిధులు మంజూరు

**-24.30 కోట్ల బీటీ రోడ్లకు ఆమోదం**

**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషితో సాధ్యమైన మరో విజయం**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

నియోజకవర్గ అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి అంశాలపై పలు ప్రతిపాదనలు సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి యశస్విని రెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తూ, పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థన మేరకు తాండాలు, గూడాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని తెలిపారు. ఇందుకోసం రూ.24 కోట్ల 30 లక్షల విలువైన ప్రభుత్వ ఉత్తర్వుల (జీ.ఓ) ను మంత్రి ఎమ్మెల్యేకు



అందజేశారు. గతంలో రూ.6 కోట్ల నిధులు మంజూరైన నేపథ్యంలో మొత్తం రూ.30.30 కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించబడ్డాయన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఇది ఆరంభం మాత్రమే,ఇంకా మౌలిక వసతులు కూడా మెరుగుపడతాయన్నారు.అదే సమయంలో పాలకుర్తి నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాల్లో బంజారా భవనాల నిర్మాణం కోసం కూడా నిధులు మంజూరు చేయాలని ఆమె మంత్రిని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గిరిజనులు ఎక్కువగా ఉన్న పాలకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తాం అని పేర్కొన్నారు. వారి సామాజిక, సాంస్కృతిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని బంజారా భవనాలకు నిధులు కేటాయిస్థాం అని హామీ ఇచ్చారు.మంత్రి నిర్ణయంతో పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పట్ల నూతన ఉత్సాహం నెలకొంది. గిరిజన తాండాల అభివృద్ధి, రోడ్ల నిర్మాణం, సౌకర్యాల పెంపు వంటి అంశాల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి మరలా ప్రతిఫలించిందని స్థానిక ప్రజానీకం అభిప్రాయపడుతోంది.

# సాయికుమార్ మరణం దుగ్గొండి యువతకు తీరనిలోటు

**-దశదినకర్మ సందర్భంగా రక్తదాన శిబిరం**

**-మాజీ ఎంపీటీసీ సాయికుమార్ యాదిసభలో పలువురు నివాళులు**

నర్సంపేట అక్టోబర్ తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండల కేంద్రం మాజీ ఎంపిటిసి, జిల్లెల్ల సాయికుమార్ మరణం దుగ్గొండి మండల యువతకు స్థానిక ప్రజలకు తీరనిలోటని నర్సంపేట ఆర్టీసీ డిపో బీసీ సంఘం అధ్యక్షుడు కందికొండ మోహన్,పలువురు నేతలు అన్నారు.దుగ్గొండి మండలంలోని దేశాయిపల్లె గ్రామానికి చెందిన దుగ్గొండి మండల కేంద్రం మాజీ ఎంపీటీసీ జిల్లెల్ల సాయికుమార్ ఈ నెల 4 గుండెపోటుతో మరణించారు.కాగా సోమవారం దశదిన



కర్మ కాక్యక్రమం సందర్భంగా కుమారుడు జిల్లెల ఉమేష్ రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ నేపథ్యంలో సుమారు 30 మంది యువకులు రక్తదానం చేశారు.అలాగే సాయికుమార్ సంస్మరణ యాదిసభ ఏర్పాటు చేశారు.మాజీ మావోయిస్టు నేతలు భారతక్క,సిద్ది రాజు,మురళీ తో ప్రజాసంఘాలు,కుల సంఘాలతో పాటు వివిధ పార్టీల నేతలు నాయకులు పాల్గొన్నారు.సాయి కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బార్య రమ, కుమారుడు ఉమేష్, కుతురు లక్ష్మిప్రసన్నలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన చేసిన సేవలు జ్ఞాపకాలు గుర్తుకు చేశారు.ఈ కార్యక్రమాలలో జిల్లెల్ల శ్రీనివాస్,కందికొండ నవిన్, కందికొండ రాజు,మద్దూరి ప్రశాంత్, బూస రమేష్, బూస శోభన్, గాండ్ల సందిప్, వల్లె విజెందర్, బూస ప్రశాంత్, తుత్తూరు లవకుమార్,నల్లబెల్లి చిరంజివి, పెల్లి రాజశేకర్, జిల్లెల్ల మోహన్,మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీ నాయపోడు కొయ్య ముఖ తొడుగులు జియోగ్రాఫికల్ (జిఐ) రిజిస్ట్రేషన్



ములకలపల్లి అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదారం గ్రామం ములకలపల్లి మండలం లో గల నాయకపోడు ట్రైబల్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ నందు నాయకపోడు గిరిజన కళలు మరియు చేతి వృత్తులు జాతీయ గుర్తింపు పొందడానికి జియోగ్రాఫికల్ ఇండికేషన్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు దాకాలు చేసింది గురునానక్ ఇన్స్టిట్యూట్ టెక్నికల్ క్యాంపస్ (ఐ పి ఎఫ్ సి) మద్దతిస్తుంది భారతదేశ సంస్కృతిక వారసత్వాన్ని కాపాడటమే ఈ సంస్థ యొక్క నిబద్ధత సుభాజిత సాహో సీఈఓ అఫ్ ఐపీ సర్వీసెస్ ఎల్ ఎల్ పి అకౌంపినిడ్ ఎం శ్రీవత్స లీగల్ కౌన్సిలర్ జిఐ రిజిస్ట్రేషన్ కి కావాల్సిన డాక్యుమెంటేషన్ను పరిశీలించారు నాయకపోడు ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ అధ్యక్షుడు అంజన్ కుమార్ ఇలా వ్యాఖ్యానించారు జిఐ రిజిస్ట్రేషన్ మన సమాజానికి ఒక మలుపు అవుతుంది మా కళలు మరియు సంస్కృతిని రక్షించడమే కాదు భవిష్యత్ తరాలకు అందించడానికి సహాయపడుతుంది నాయకపాడు ముఖ చిత్రాలు ప్రకృతిలో లభించే ఫొనికి చెట్టు కలప నుండి తయారు చేస్తారు మరియు సహజ సిద్ధమైన రంగులను ప్రతిదీ చేతితో తయారు చేస్తారు నాయకపోడ్ గిరిజన ఆదివాసీ ముఖ్యంగా పూజించే భూలక్ష్మిదేవర,పంచ పాండవులు పోతురాజు, పెద్ద కొర్రాజులు,చిన్న కొర్రాజులు,పంది రాజు, అశ్వం గుర్రాపోతూ, లేడీ,సింగబోయిడు పూర్వీకుల సాంప్రదాయాలు ఆధ్యాత్మిక నమ్మకాలు మరియు ప్రకృతితో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల బుచ్చయ్య గారు మరియు గ్రామ పెద్దలు గనప సత్యనారాయణ గారు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో విద్యుత్ లైన్ మెన్..

**-రైతు నుండి 15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీకి దొరికిన వైనం**

తెలంగాణ పత్రిక అక్టోబర్ 14 (కల్వకుర్తి ప్రతినిధి)



వంగూరు మండలం మచినోనిపల్లి గ్రామానికి చెందిన రాజు తన వ్యవసాయ పొలంలో కొత్త ట్రాన్స్ ఫార్మర్ కొరకు గతంలో డిడి కట్టడం జరిగింది, అయితే ట్రాన్స్ఫర్మర్ బిగించడానికి వంగూరు లైన్మెన్ నాగేందర్ 20వేల రూపాయలను లంచం ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశాడు. అందులో 15 వేలకు బేరం కుదిరింది. రైతు రాజు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ రోజు వంగూరు విద్యుత్ కార్యాలయంలో లైన్మెన్ 15 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకోవడం జరిగింది. మహబూబ్ నగర్ జిల్లా ఎసిబి డిఎస్పి బాలకృష్ణ మాట్లాడుతూ అధికారులు లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 సంప్రదించాలని అన్నారు. లంచం తీసుకుంటుండగా పట్టుబడిన లైన్మెన్ నాగేందర్ ను రేపు నాంపల్లి ఎసిబి కోర్టులో ప్రవేశపెట్టబోతున్నట్లుఏసీబీ డిఎస్పీ తెలిపారు.

## ఐకేపీ కార్యాలయంలో పుస్తకాల అడిట్ నిర్వహణ



సదాశివనగర్, అక్టోబర్14(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ ఐకేపీ కార్యాలయంలో మంగళవారం 2025-2026 జులై నుంచి సెప్టెంబర్ సంవత్సరానికి గాను మండలంలోని ఐకెపి కార్యాలయంలో పుస్తకాల ఆడిటింగ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు ఆడిటింగ్ జిల్లా అధికారులు లెక్కల రికార్డులను సంక్షిప్తంగా పరిశీలించడం జరిగింది.2025-26 సంవత్సరంలో ఐకెపిలో నిర్వహించిన మహిళా సంఘాల లోను,రికవరీలు,పెండింగ్ బిల్లులు,బాకీ పడ్డ రుణాలు,దీర్ఘ,స్వల్పకాలిక రుణాలను ప్రతి ఒక్క అంశాల పైన నిర్వహించిన లెక్కల పుస్తకాలను ఆడిటర్ల ముందు ఉంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీపీఎం రాజయ్య,సిబిఓ మురళి మాధవరావు,అకౌంటెట్ రమేష్ ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన వ్యక్తికి 5లక్షలు ఎక్స్‌గ్రేషియా

కోడిమ్యాల అక్టోబర్ 14.తెలంగాణ పత్రిక.



కోడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామం 2018 సంవత్సరంలో విద్యుత్ షాక్ కారణంగా మృతి చెందిన శ్రీ చిలువేరు వెంకట్ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియా (ఆర్థిక సహాయం) అందించింది.శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి భార్య శ్రీమతి చిలువేరు అరుణకు రూ.5 లక్షల చెక్కును.టి ఎస్ ఎన్ పి డి సి ఎల్. సంస్థ తరపున చెక్కును అందజేశారు. చెక్కును బి. సుదర్శనం, సూపరింటెండింగ్ ఇంజినీర్, జగిత్యాల వారు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల.కె. గంగారాం, డి ఈ ఈ.(ఆపరేషన్),ఆర్.మహిందర్, ఏ డి ఈ. (ఆపరేషన్), మల్యాల హాజరయ్యారు. బాధిత కుటుంబానికి సాంత్వన తెలుపుతూ, సంస్థ తరపున అన్ని విధాలుగా మద్దతుగా ఉండబోతున్నామని అధికారులు తెలిపారు.

## మెడిటేషన్ మానసిక ప్రశాంతత నిస్తుంది




అక్టోబర్ 14 కౌనిజర్ల (తెలంగాణ పత్రిక)

కౌనిజర్ల మండలం బస్వాపురం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల నందు ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హరీష్ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మానసిక ఆరోగ్యం గురించి అవగాహన పెంచడానికి మానసిక ఆరోగ్య సమస్యలతో విద్యార్థులు బాధపడకుండా వారికి మనోధైర్యం పెంపొందించడానికి ఈషా ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ గిరిజన ఆశ్రమం పాఠశాల బాలురు రోజుకి పది నిమిషాలు మెడిటేషన్ చేయటం వలన మనలో ఉన్న మానసిక ఉల్లాసాన్ని పెంచడానికి చాలా ఉపయోగపడుతుంది చురుకుగా మెదడు పనిచేస్తుంది చదువులో విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఎల్.ధర్మ, బి.సక్కురం పిడి.కె. జయ రమణి తెలుగు, బి. సునీత ఎస్ జి టి, ఈ. భాస్కర్ మ్యాథ్స్, బి వీరన్న సోషల్ తదితరులు పాల్గొని మెడిటేషన్ అవగాహన సదస్సు విజయవంతం చేశారు.

## నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి తల్లాడ రైతు సంఘం



తల్లాడ తెలంగాణ పత్రిక అక్టోబర్ 14

స్థానిక తల్లాడ మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి వరి పంటలను పరిశీలించడం జరిగింది ఇందులో భాగంగా సంబంధిత రైతులు మాట్లాడుతూ పత్తి ఎకరాకు మూడు నుండి నాలుగు క్వింటాలు మాత్రమే వస్తుందని ఒక్క ఎకరానికి పత్తి కి 60000 పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే దశలో అధిక వర్షాల వల్ల పత్తి పూర్తిగా రాలిపోయిందని ఎకరాకు 40 నుంచి 50 వేలు నష్టం వాటిలిందని వరి పంట చేతికి వచ్చే దశలో వైరస్ వాతావరణ పరిస్థితుల వల్ల పంట మొత్తం ఎరుపు రంగు వచ్చి ఎకరాకు 30 వేలు పైగా నష్టం జరిగిందని రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు తెలిపారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా సర్వే చేయించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం రైతులను దోపిడీ చేసే పథకంగా మారిందని విమర్శించారు ఆదుకోవాల్సిన భీమా పథకం నుండి ప్రభుత్వం తప్పుకోవటం ప్రైవేట్ కంపెనీ చేతుల్లో వెళ్లడం వలన రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు సీనియర్ నాయకులు గుంటుపల్లి వెంకటయ్య అయినాల రామలింగేశ్వర రావు సత్తెనపల్లి నరేష్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

## చేగుంట తహసీల్దార్ హెచ్చరిక మీసేవ ఇంటర్నెట్ వాళ్లకు



మెదక్ జిల్లా చేగుంట మండల్ తెలంగాణ పత్రిక. 14/10/2025

చేగుంట మండలం తహశీల్దార్ కార్యాలయములో మండలములోని ఉన్న అన్ని మీసేవ మరియు ఇంటర్నెట్ సెంటర్ వారితో తహశీల్దార్. శివప్రసాద్ . మీటింగ్ పెట్టడం జరిగినది. వారి వద్దకి వచ్చిన దరఖాస్తుదారులను భూ భారతి, కళ్యాణ లక్ష్మీ మరియు ఇతర మీసేవ ధృవపత్రముల విషయములో దరఖాస్తూకు చెల్లించాల్సిన డబ్బులకంటే ఎక్కువ డబ్బులు వసులు చేయకూడదు. మీసేవ ధృవపత్రముల విషయములో దరఖాస్తూ చేసిన రెండు రోజులలో సంబందిత దరఖాస్తులు కార్యాలయములో ఇవ్వగలరు. భూ భారతి స్లాట్ బుక్ మరియు భూముల విషయములలో ఎవరు దలారులు, మధ్యవర్తిత్వం పనులు చెయ్యరాదు. ఎవరైనా వీటికి విరుద్దంగా చేసినచో చట్ట పరమైన చర్యలు తీసుకొని మీ యొక్క మీసేవ మరియు ఇంటర్నెట్ సెంటర్ల పై రిపోర్ట్ వ్రాసి పై అధికారులకు నివేదిక పంపుతామని హెచ్చరించనైనది.

# దొంగల ముఠా అరెస్టు..అభరణాలు స్వాదీనం

-నిందితులను రిమాండ్ కు తరలింపు.
-రాత్రి సెకండ్ షో సినిమాలు చూస్తూ...దొంగతనాలకు..
-నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక





నర్సంపేట, మహబూబాబాద్ జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యులు గల ముఠాను నర్సంపేట పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 2.2 తులాల బంగారం, 38 తులాల వెండి, ఐదు సెల్ ఫోన్లు, ఒక ఆటో, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు.ఐదుగురి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎసిపి రవీందర్ రెడ్డి తెలిపారు.నర్సంపేట డివిజన్ సహా పలు ప్రాంతాల్లో తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురి ముఠాను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసిపి రవీందర్ రెడ్డి తెలిపారు. గత ఆగస్టు నెల నుండి నర్సంపేట సబ్ డివిజన్ పల్లెతోపాటు మహబూబాబాద్ ప్రాంతాలలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను నర్సంపేట పోలీసులు రట్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి నర్సంపేట పోలీస్ స్టేషన్ లో ఏసీపీ ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేశారు.అనంతరం నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఎండీ. ఇమ్రాన్ అనే వ్యక్తి అతని స్నేహితుడు అదే జిల్లాకు ఆర్టీసీ కాలనికి చెందిన మాదాసు నవీన్ తో దొంగతనాలకు ప్లాన్ చేశారు.ఈ క్రమంలో వారికి అండగా ఉండేందుకు గాను నవీన్ భార్య మాదాసు భార్గవితో పాటు ఆమె బంధువులైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన బత్తుల రాజేశ్వరి,అదే జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం కొండై గూడెం గ్రామానికి చెందిన కుంజా విజయ ఇద్దరు అక్కలతో ఒక గ్రూప్ గా ఏర్పడిన ఈ ఐదుగురు నిందితులు తాళంవేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఏసీపీ రవీందర్ తెలిపారు. వీరిలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఎండీ. ఇమ్రాన్ సూత్రధారి కాగా, అదే జిల్లాకు ఆర్టీసీ కాలానికి చెందిన మాదాసు భార్గవి, నవీన్ లు అతనితో చేతులు కలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన బత్తుల రాజేశ్వరి, కుంజా విజయతో కలిసి రాత్రిళ్ళు దొంగతనాలకు పాల్పడ్డారు.నర్సంపేట డివిజన్ లో ఆగస్టు నెలలో ఖానాపురం మండలం బుధారావుపేటలో, సెప్టెంబర్ నెలలో నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డులో గల ఓ నగల షాపులో దొంగతననానికి పాల్పడినట్లు గుర్తించారు.మరో రెండు దొంగతనాలు మహబూబాబాద్ పట్టణంలో చేసినట్లు గుర్తించారు. దొంగతనాల్లో దోచుకున్న సొమ్ములో కొంత మేరకు అవసరానికి వాడుకున్నట్లు, మరికొంత ఆటో, ద్విచక్ర వాహనం కొనడానికి వాడుకున్నట్లు పోలీసులు తెలిపారు. దొంగతనానికి పాల్పడిన వాటిలో 2 తులాల 2 గ్రాముల బంగారం, 38 తులాల వెండి వీటి విలువ రూ.4 లక్షల 30వేలుగా పోలీసులు నిర్ధారించారు. వీటిలో 2 లక్షల 70 వేల వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. రూ . లక్షా ముప్పై వేలు రికవరీ చేసినట్లు స్పష్టం చేశారు. ఐదుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలిస్తున్నట్లు తెలిపారు.ఐతే ఈ ముఠా దొంగతనాలకు పాల్పడేముందు మొదటి ముద్దాయి మహమ్మద్ ఇమ్రాన్ అలియాస్ ఇమాం తన ద్విచక్ర వాహనంపై పగలు పూట రెక్కి నిర్వహిస్తాడు.రాత్రి ఐదుగురు ముఠా సభ్యులు తాళంవేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసే ముందు సెకండ్ షో సినిమా చూస్తారు.అనంతరం ఇండ్లల్లో చొరబడి దొంగతనాలకు పల్గడుతున్నట్లు తెలిపారు.పలు ఫిర్యాదుల మేరకు సీసీ కెమెరాలు సహకారంతో నిదితులను అరెస్టు చేసి విచారించగా వరుస దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నట్లు ఎసిపి రవీందర్ రెడ్డి తెలిపారు.బంగారం, వెండి ఆభరణాలతో తో ఐదు సెల్ ఫోన్లు,ఒక ఆటో,ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు దొంగలను అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు ఏసిపి రవీందర్ రెడ్డి వివరించారు.ఈ మీడియా సమావేశంలో నర్సంపేట టౌన్ ఎస్సై రవికుమార్,రూరల్ ఎస్సై అరుణ్ కుమార్,నర్సంపేట షీ టీమ్ ఎస్సై స్వాతి,హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ ఖాజం అలీ,నాగరాజు,కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు. వరుస దొంగతనాల పట్ల దర్యాప్తు చేస్తున్న క్రమంలో కానిస్టేబుల్ నాగరాజు చొరువ చాకచక్యంగా వ్యవహారిండం పట్ల ఎసిపి రవీందర్ రెడ్డి కానిస్టేబుల్ నాగరాజును అభినందించారు.

# టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ కు సన్మానం

-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక



పాల్వంచ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం అంబేత్కర్ సెంటర్ వజ్ర హొటల్ నందు నూతనంగా టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ గా నియమితులైన గద్దల రమేష్ కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సోమవారంఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమములో కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఏడవల్లి కృష్ణ, పిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతూ గద్దల రమేష్ నిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేశాడు, పార్టీ కోసం అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసేవారు,గతంలో పాల్వంచ మండల అధ్యక్షులుగా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యక్రమములో చురుకుగా పాల్గొనేవారు సభ్యత్వ నమోదు కార్యక్రమములో పాల్వంచ మండలంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు చేసిన ఘనత రమేష్ కి దక్కింది,అదే విధంగా రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర లో కూడా పాల్వంచ నుండి ప్రజలను అత్యధికంగా పాల్గొన్నారు అనేక కార్యక్రమాలలో రమేష్ తన యొక్క సత్త చాటుకుంటూ కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ముందుకెళ్లారు రమేష్ రాబోవు రోజుల్లో మరెన్నో పదవులు అదిరొష్టించాలని కోరారు. ఈ కార్యక్రమములో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిలాల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అశోక్ కాంగ్రెస్ జిల్లా నాయకులు,కొమ్మరాజు విజయ్, ఓబిసి మండల అధ్యక్షులు సోమయ్య, రాము నాయక్, ఐ ఎన్ టి యు సి బాలు నాయక్, యూత్ కాంగ్రెస్ సోమిశెట్టి భార్గవ్, కొత్తపల్లి సోమయ్య, గొడ్ల మోహన్రావు, దండోరా శ్రీను, కటుకూరి శేఖర్, జయరాజు, రవికుమార్, యాకన్న, సందీప్, సదా,ప్రవీణ్, ఇమాన్యుల్, లాల్ సింగ్, స్వాతి రెడ్డి, దమ్మపేట, అశ్వరావుపేట, అన్నపురెడ్డిపల్లి ములకలపల్లి, కొత్తగూడెం పాల్వంచ, సుజాతనగరం మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## పార్టీకి ప్రజలకు మధ్య సమన్వయకర్తగా పనిచేయడమే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ప్రధాన అర్హత

-జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష నియామక ప్రక్రియలో కార్యకర్తల ప్రజాభిప్రాయ కీలకమైనది.శ్రీనివాస్ మనె, ఎమ్మెల్యే, ఏఐసిసి పరిశీలకుల

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 14:




కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష నియామక ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులుగా జిల్లాకు విచ్చేసిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన హంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీనివాస్ మనె మరియు టిపిసిసి ఉపాధ్యక్షులు ఆత్రం సుగుణ, చిట్ల సత్యనారాయణ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమతు హుస్సేన్, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, ఊట్కూరు నరేందర్ రెడ్డి తో కలిసి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పత్రిక విలేకరులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మనె మాట్లాడుతూ దేశం మొత్తంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని సృష్టించింది, కిందిస్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నామినేటెడ్ పద్ధతిన నియమించకుండా క్షేత్రస్థాయిలో బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు విభాగాల అధ్యక్షులు ముఖ్య నేతలు పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేపట్టి ఎవరిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమిస్తే వారు ప్రజలకు అందుబాటులో ఉంటారో ప్రజా పాలనలో భాగస్వాములై సమన్వయకర్తగా పనిచేయగలుగుతారో, అలాంటి వారిని ఎన్నుకునే ఉద్దేశంతో ఈ నూతన పద్ధతికి శ్రీకారం చుట్టింది. ఈ నియామక ప్రక్రియ ఇప్పటివరకు ఐదు రాష్ట్రాలలో విజయవంతం అయింది, ఆరో రాష్ట్రంగా తెలంగాణలో ఈ ప్రక్రియ ప్రారంభించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో కూడా 22 మంది ఏఐసీసీ పరిశీలకులు, పిసిసి పరిశీలకులతో పాటు దేశం మొత్తంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని సృష్టించింది, కిందిస్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నామినేటెడ్ పద్ధతిన నియమించకుండా క్షేత్రస్థాయిలో బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు విభాగాల అధ్యక్షులు ముఖ్య నేతలు పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేపట్టి ఎవరిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమిస్తే వారు ప్రజలకు అందుబాటులో ఉంటారో ప్రజా పాలనలో భాగస్వాములై సమన్వయకర్తగా పనిచేయగలుగుతారో, అలాంటి వారిని ఎన్నుకునే ఉద్దేశంతో ఈ నూతన పద్ధతికి శ్రీకారం చుట్టింది. ఈ నియామక ప్రక్రియ ఇప్పటివరకు ఐదు రాష్ట్రాలలో విజయవంతం అయింది, ఆరో రాష్ట్రంగా తెలంగాణలో ఈ ప్రక్రియ ప్రారంభించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో కూడా 22 మంది ఏఐసీసీ పరిశీలకులు మరియు పిసిసి పరిశీలకులతో రాష్ట్రవ్యాప్తంగా నూతన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నియామక ప్రక్రియ కొనసాగుతున్నది, అందులో భాగంగా ఈరోజు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆశిస్తూ ఎవరైనా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది ప్రజా అభిప్రాయ సేకరణ ముగిసిన తర్వాత ఆ నివేదికను పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి సోనియాగాంధీ కి రాహుల్ గాంధీ కి ఇతర ముఖ్య నేతలకు అందజేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పిసిసి కోఆర్డినేటర్ మ్యాడం బాలకృష్ణ, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, శ్రావణ్ నాయక్,కొరివి అరుణ్ కుమార్, మడుపుమోహన్, పత్తి మధు, పురం రాజేశం, పత్తి కృష్ణారెడ్డి, ముస్తాక్,అబ్దుల్ రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జిఎఫ్ కరాటే పోటీల్లో ప్రవేట్ స్కూల్లో విద్యార్థుల ప్రతిభ

**-ప్రవేట్ స్కూల్లో విద్యార్థులురాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక**

**-ఒకినావా అకాడమి ఫౌండర్ అబ్దుల్ మన్నన్**

వేములవాడ,అక్టోబర్, 14, తెలంగాణ పత్రిక.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో జరిగిన కరాటే పోటీలలో రాజన్న సిరిసిల్ల ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులుప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఫౌండర్ అబ్దుల్ మన్నన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరాటే పోటీలు నిర్వహిస్తున్నాదన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి



కరాటే టోర్నమెంట్ ను గోదావరిఖని ఆర్సివో క్లబ్ లో ఆదివారం నిర్వహించగా, ఈ పోటీల్లో రాజన్న సిరిసిల్ల జట్టు నుండి అండర్ -17 విభాగంలో వేములవాడ పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ స్కూల్ భావివ్య, వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి నిర్మల స్కూల్ కు చెందిన ఘర్షిత్, షఫీక్ బంగారు పతకాలు సాధించి, రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కిడ్స్ కాన్వెంట్ చెందిన అండర్ -17 విభాగంలో పవన్ రాజ్, అండర్ 14 విభాగంలో అనన్య, వాణి విద్యాలయంకి చెందిన సూర్య ప్రకాష్ సిల్వర్ సాధించినట్లు పేర్కొన్నారు. విజేతలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అజ్మీర్ రాందాస్, జిల్లా ఎస్జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్, కిడ్స్ కాన్వెంట్ స్కూల్ కరస్పాండెంట్ దరక్షన్ వసిఫియా, నిర్మల స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ అర్సి, వాణి విద్యాలయం కర్రస్పాండెంట్ అనంతరెడ్డి, అభినందించారు.

# మృతిని కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన ప్రణవ్

**-కష్టకాలంలో ఉన్న వ్యక్తులను ఆదుకునే మంచి మనసున్న నాయకుడు ప్రణవ్-దా" మౌటం కుమారస్వామి**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(అక్టోబర్ 14)

హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితలప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాపూర్ లోని జక్కు బాలగౌడ్ మరణించగా అతని కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని వితరణగా ఇచ్చారు అదేవిధంగా మర్రి పెల్లి గ్రామానికి చెందిన కీసర రాములు ముదిరాజ్ మరణించగా వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా



కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్,,మౌటం కుమారస్వామి మాట్లాడుతూ కష్టకాలంలో ఎవరు ఉన్నా ఆదుకునే మంచి మనసు ఉన్న నాయకుడు ప్రణవ్ బాబు అని ఒడితల రాజేశ్వరరావు వారసత్వాన్ని పునికి పుచ్చుకొని రాజకీయాల్లో కి వచ్చిన ప్రణవ్ పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అనేక విధాలుగా సహాయం చేయటం జరిగిందని నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చేందుకే రాజకీయాల్లోకి రావడం జరిగిందని ఏ కష్టాలు వచ్చినా కూడా ఏ సమయంలోనైనా తన తలుపు తడితే సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటాడని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షుడు పోడేటి బిక్షపతి ఆకునూరి సాంబయ్య మరి పెల్లి కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్ చంద్రమౌళి గూడూరు గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్ మార్కా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆందోళనలకు దిగి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**-రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం**

**-బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి**

ముస్తాబాద్ అక్టోబర్ 14(తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో వేములవాడ రాజన్న ఆలయం యొక్క అభివృద్ధిలో భాగంగా దర్శనాలను భక్తులకు నిలిపివేస్తూ ఏకాంత సేవలు చేస్తూ అర్జిత సేవలు మరియు భక్తులు రాజన్న దర్శించుకునేదంతా భీమన్న ఆలయంలోకి మార్చడం అన్న విషయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ చేసిన ఆందోళనలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని స్వాగత్తిస్తున్నామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి అన్నారు.పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ యొక్క సూచనలను తీసుకొని హిందువుల మనోభావాలను దెబ్బ తినకుండా అదే రకంగా భక్తుల



యొక్క నమ్మకాలను వమ్ము చేయకుండా రాజన్న ఆలయ ఆవరణలోనే దర్శనాలను ఏర్పాటు చేస్తూ అదే రకంగా అర్జిత సేవలను కూడా ఏర్పాటు చేస్తూ రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేం ఆహ్వానిస్తూ ఉన్నామని,అదే రకంగా భారతీయ జనతా పార్టీ హిందువుల మనోభావాలు భక్తులను నమ్మకాల పట్ల విశ్వాసంతో చేసే కార్యక్రమాలు తప్ప అభివృద్ధికి ఎప్పుడూ భారతీయ జనతా పార్టీ ఆటంకం కాదని వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం యొక్క అభివృద్ధిని భారతీయ జనతా పార్టీ ఆహ్వానిస్తుంది కాంక్షిస్తుంది కానీ అందులో భాగంగా భక్తులకు రాజన్నను దూరం చేస్తాం అంటేనే భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు.భీమన్న ఆలయంలో అర్జిత సేవలను భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుంది కానీ మా యొక్క ఆందోళనను పార్లమెంటు సభ్యులు సూచనలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షదాయకం మరి దాన్ని భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తుందని అన్నారు.ఈ ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి,అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి,చిట్నీని శ్రీనివాస్ రావు,కమిటీకారి పద్మ,మండల ఉపాధ్యక్షుడు చికోటి మహేశ్,దీటి సత్తయ్య,పప్పుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం సిపిఐ పూర్తి మద్దతు

**-అక్టోబర్ 18న జరగబోయే బీసీ జేఏసీ బంద్‌లో పాల్గొంటామని నిర్ణయం**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 14 :

బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన స్టే నిర్ణయాన్ని వ్యతిరేకించి, బీసీ సంఘాల జేఏసీ నిర్వహిస్తున్న బంద్‌కు సిపిఐ(కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా) జిల్లా శ్రేణులు పూర్తి మద్దతు ప్రకటించారు. సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పార్టీ కార్యకర్తలను బంద్‌లో పాల్గొనాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నప్పటికీ హైకోర్టు స్టే ఇవ్వడం తగదని, వెంటనే రిజర్వేషన్ల అమలుకే సిపిఐ పార్టీ పూర్తి నిబద్ధతతో ముందుకు వస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో పీపుల్స్ హక్కుల కోసం ఈ నెల 18న బీసీ సంఘాల బంద్‌ను సిపిఐ శ్రేణులు విజయవంతం చేయాలని సూచించారు. కొన్ని అగ్రవర్ణ లాభాల కోసం బీసీ హక్కుల పోరాటాన్ని అణచి వేయాలని చూస్తున్నారని



విమర్శించారు. అవసరమైతే బీసీ సంక్షేమానికి పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టి కేంద్రం తమ చిత్తశుద్ధిని చాటుకొని ఆమోదించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీలపై 42% రిజర్వేషన్ అమలు చేయడంపై గత కొద్ది రోజులుగా ఆందోళనలు జరుగుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదని విమర్శించారు. హైకోర్టు ఇచ్చిన స్టే, స్థానిక బిల్లు అమలులో తార్కాణ్యాలు ఏర్పడడం వలన బీసీ సంఘాల ఆగ్రహం బంద్‌కు దారి తీస్తోందన్నారు. బీసీ సంఘాల తో కలిసి బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై నిరంతర ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. బీసీ రిజర్వేషన్లు పూర్తి అమలు అయ్యే వరకు సిపిఐ కార్యకర్తలు శాంతియుత, సంకల్ప పూర్వక పోరాటాలకు నాయకత్వం వహించి, బీసీ సంక్షేమానికి కావాల్సిన అన్ని రకాల సమాఖ్య కార్యక్రమాల్లో పాటుపడాలని ఉమా మహేష్ సూచించారు.

# మేడిపల్లి మండలం లో ప్రభుత్వ స్థలం లను కాపాడండి తాసిల్దార్ గారికి సిపిఐ పార్టీ వినతిపత్రం



**-జంట కార్పొరేషన్ లో ప్రభుత్వ స్థలాలను కాపాడండి**

**-భూకబ్జాదారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోండి**

**-సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక

మేడిపల్లి మండలం పరిధిలో జంట



కార్పొరేషన్ లో ప్రభుత్వ స్థలములను కబ్జాల నుంచి రక్షించాలని మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ మేడిపల్లి మండలం తహసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ నగర్ ఫేస్ 3 బిస్కెట్ గోదాం దగ్గర డబల్ బెడ్ రూమ్ దగ్గర హెచ్ పి పెట్రోల్ బంక్ వెనకాల ప్రభుత్వ స్థలంలో భూ కబ్జాదారులు అక్రమ నిర్మాణాలు చేయుచున్నారు కావున వీటిని వెంటనే శాఖ చర్యలు తీసుకొని వెంటనే తొలగించాలని భూకబ్జాలు దారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని లేనిచో మీ పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సిపిఐ పార్టీ నుంచి తెలియజేశాము.



COMMUNIST PARTY OF INDIA (CPI)
MEDIPALLY MANDAL COUNCIL

## రాయికల్‌లో స్ట్రీట్ వెండర్లకు డిజిటల్ ఆన్‌బోర్డింగ్

**-పోస్టాఫీస్ ఆధ్వర్యంలో స్కానర్ల పంపిణీ.**



రాయికల్ అక్టోబర్ 14 (తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్లకు డిజిటల్ ఆన్‌బోర్డింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోస్టాఫీస్ ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్లకు డిజిటల్ లావాదేవీల సౌలభ్యం కోసం స్కానర్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ప్రధాన అతిథిగా పాల్గొని,డిజిటల్ పద్ధతులు అవలంబించడం వల్ల వ్యాపారంలో పారదర్శకతతో పాటు ఆర్థిక లావాదేవీలలో సౌకర్యం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మా టి.ఎం.సి శరణ్య, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారిని కళ్యాణి, ఆర్పీలు,స్థానిక స్ట్రీట్ వెండర్లు పాల్గొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు పట్టణంలోని చిన్న వ్యాపారులకు డిజిటల్ యుగంలో అడుగుపెట్టే అవకాశాన్ని కల్పిస్తున్నాయని అధికారులు తెలిపారు.

## రోడ్లు మరమ్మతు చేపిస్తున్న ఎస్సై సంధ్య



ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 14:

మంగళవారం నాడు రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా ఏన్కూరు మండలం ఏన్కూరు ప్రధాన రహదారి ఎన్ఎస్పి కెనాల్ వంతెన లోని భగవాన్ నాయక్ తండా మరియు అక్కినాపురం తండా మధ్య ఏన్కూరు ప్రధాన రహదారిలో రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా, రోడ్డుపై ఉన్న మూరెడు లోతులో ఉన్న ప్రమాదకరమైన గుంతలను కంకరతో నింపి పూడ్చి వేయటం జరిగింది. ప్రమాదాలు జరగకుండా ఉండాలని, మరియు ఈ చౌరవ రోడ్డు భద్రతను పెంచడం మరియు ప్రజలకు మెరుగైన డ్రైవింగ్ అందించడం లక్ష్యంగా పెట్టుకుని రోడ్డు మరమ్మతులు చేయడం జరిగిందని ఎస్ ఐ సంధ్య తెలిపారు.

## ఉపాధ్యాయులకు సత్కారం విద్యార్థులకు స్టీల్ గ్లాస్ ల వితరణ

**-పదవ తరగతి 1999-2000 మిలీనియం విద్యార్థుల ఆధ్వర్యంలో**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 14

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో మిలీనియం (1999- 2000) పదవ తరగతి మిలీనియం విద్యార్థులు మంగళవారం రోజున చదువు చెప్పిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం వారు ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి నుండి పదో తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు 14000 రూపాయలు విలువగల గ్లాసులను విద్యార్థినీ విద్యార్థులకు రాగి జావా సేవించడం కోసం 560 స్టీల్ గ్లాస్ లను స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు మిలీనియం సభ్యుల చేతుల మీదుగా స్టీల్ గ్లాసులు అందించారు ఈకార్యక్రమంలో మిలీనియం తరపున చిట్టంపల్లి రాజు చల్ల రాజు గరిగంటి సతీష్,సాంబారీ లక్ష్మీనారాయణ, చేపూరి బాలకృష్ణ తోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మిలీనియం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత

చిట్యాల, అక్టోబర్ 14( తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలోని మండల పరిషత్ సెకండరీ పాఠశాల లో దాతలు,ఉపాధ్యాయుల ద్వారా సేకరించిన విరాళాలతో విద్యార్థినీ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను ఎంఈఓ కోడెపాక రఘుపతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమానికి దాతలు పొగళ్ల మహేందర్ రెడ్డి, దేవ వీరన్న, బొమ్మ శ్రీనివాస్,ఉపాధ్యాయు నీ ఉపాధ్యాయులు అందరూ కలిసి సుమారు రూ 60 వేల విలువైన డ్రెస్సులను కొనుగోలు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవనే గుర్తించి సహకరించిన దాతలను ఎంఈఓ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి, కూచన పెల్లి శ్రీనివాస్,బుర్ర సదయ్య, రామ్ నారాయణ, గడ్డం శంకర్, సూధం సాంబమూర్తి పీడీ, ఉస్మాన్ అలీ, నీలిమారెడ్డి, సరళ దేవి, విజయలక్ష్మి, కల్పన,సుజాత మౌనిక, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భోగి పండగతో దండారీ ఉత్సవాలు మొదలు



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 14 :-

ఆదివాసీ గోండులు దండారీ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. దీపావళి పండగకు వారం, 9రోజుల ముందు నుంచి ఆదివాసీ గోండులు, కొలాం గిరిజనులు సంస్కృతి, సంప్రదాయంగా భోగి పండగతో దండారీ ఉత్సవాలు మొదలు పెడుతారు. మంగళవారం బజార్హత్నూర్ మండలం అనంతపూర్ గ్రామానికి చెందిన గోండులు బోగి పండుగ చేసి దండారీ ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పటేల్ హిరాలాల్, మహాజన్ భీంరావ్, దేవరి జంగు, సిడాం మనిక్ రావ్ గ్రామస్థులు ఉన్నారు.

## కార్యకర్తల అభిప్రాయంతోనే డిసిసీ అధ్యక్షుడి నియామకం

-ఏఐసీసీ అబ్జర్వర్ మన్య శ్రీనివాస్



గంగాధర, అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక):

జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసీ) అధ్యక్షుని నియామకం పూర్తిగా కార్యకర్తల అభిప్రాయాన్ని ఆధారంగా చేపడతామని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అబ్జర్వర్ మన్య శ్రీనివాస్ వెల్లడించారు. మంగళవారం గంగాధర మండలం మధురానగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చొప్పదండి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, కార్యకర్తల అభిప్రాయాలను స్వయంగా సేకరించి, పార్టీ అధిష్టానానికి పంపుతామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడే వారికి ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు మరింతగా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పీసీసీ అబ్జర్వర్ ఆత్రం సుగుణ, డిసిసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, కూస రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జవ్వాజి హరీష్, పురుమల్ల మనోహర్, వన్నేల రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఏఐసిసి ఇన్చార్జ్ శ్రీ మహేంద్ర జీని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ బృందం



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడు నియమకం కోసం ఏఐసీసీ నియమించిన ఇంచార్జ్ శ్రీ మహేంద్రన్ జీని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ మంగళవారం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం అమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఖమ్మం రూరల్ మండలం తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ నాయకుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ మండల కాంగ్రెస్ బృందం పాల్గొని ఏఐసీసీ నియమించిన ఇంచార్జ్ శ్రీ మహేంద్రన్ జీ కి కలిసి జిల్లా అధ్యక్ష పదవిపై వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భానోత్ రంగా నాయక్ రామావత్ వెంకన్న నాగరాజు గుగ్గిళ్ళ అంబేద్కర్ బోడ నగేష్ బోడ రమేష్ గూగులోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## లింగన్నపేటలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన సెస్ డైరెక్టర్ నారాయణ రావు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 14

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటలో 14 మంది రైతులతో స్కీం ప్రొవిజన్ కింద కొత్తగా సాంక్షన్ కట్టించి నూతన ట్రాన్స్ఫారాన్ని ప్రారంభించారు రైతులు మాట్లాడుతూ సెస్ డైరెక్టర్ నారాయణ రావు ప్రత్యేక చొరవ తోనే ఈ నూతన ట్రాన్స్ఫుర్మర్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని నారాయణరావు రైతులకు అందుబాటులో ఉండి ఏ పనైనా పూర్తి బాధ్యతగా నేను తీసుకొని రైతులకు నాణ్యతమైన కరెంటు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు నారాయణరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# సమర్థులకే పార్టీ నాయకత్వ బాధ్యతలు

- ఏఐసీసీ పరిశీలకుడు మానే శ్రీనివాస్

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 14:

సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు సమర్థులను జిల్లా,బ్లాక్, మండల పార్టీ అధ్యక్షులుగా ఎంపిక చేయడమే సంఘటన్ సృజన్ అభియాన్ ఉద్దేశమని ఏఐసీసీ పరిశీలకుడు మానే శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి ఎంపిక కోసం మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్ లో పార్టీశ్రేణుల అబిప్రాయ సేకరణ కోసం నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పటిష్టవంతంగా పార్టీ నిర్మాణ బాధ్యతలు జిల్లా అధ్యక్షులకే అధికంగా ఉంటుందని, అందుకే సమర్థత గల నాయకునికే పార్టీ జిల్లా నాయకత్వ బాధ్యతలు అప్పగించాలన్నదే అధిష్టానం ఉద్దేశమన్నారు. కాంగ్రెస్ పార్టీ నూతనంగా ప్రవేశపెట్టిన నూతన విధానం పార్టీ పటిష్టతకు దోహదపడుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షుడి ఎంపిక మాదిరిగానే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపిక జరుగుతుందని ఆయన



వివరించారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ కోసం కష్టపడ్డవాళ్లకు పార్టీ తప్పకుండా గుర్తించి ఆదరిస్తుందన్నారు. ప్రజాప్రతినిధుల గెలుపు వెనక కార్యకర్తల కష్టం ఉంటుందని, వారు కష్టపడకుంటే నేతలెవరూ అందలమెక్కరన్నారు. వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లకుండా పార్టీ పటిష్టత కోసం అందరం కలిసి కట్టుగా పని చేయాలన్నారు. పార్టీకి నష్టం కలిగించే పనులకు దూరంగా ఉండాలని ఆమె హితవు పలికారు. త్యాగాల కుటుంబం నుంచి నేతగా ఎదిగిన రాహుల్ గాంధీ ఆలోచనా విధానం నుంచే సంఘటన్ సృజన్ అభియాన్ పుట్టుకొచ్చిందన్నారు. ఈ కొత్త విధానం పార్టీశ్రేణులకు మరింత మంచి జరుగుతుందన్నారు. సభాధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నివర్గాల వర్గాల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తున్నదన్నారు. ఘనమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవల్సిన బాధ్యతమ మనందరిపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా పారదర్శకంగా అధ్యక్షుని ఎంపిక జరుగుతుందన్నారు. ఇందులో ఎటువంటి అనుమానాలకు తావులేదన్నారు. పరిశీలకు నిర్మోహమాటంగా తమతమ అభిప్రాయాలు చెప్పుకోవచ్చన్నారు. ఆ సమావేశంలో టీపీసీసీ ప్రతినిధి చిట్ల సత్యనారాయణ, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి (మానకొండూర్), గోపగోని బస్వయ్యగౌడ్(శంకరపట్నం), బండారి రమేశ్(తిమ్మాపూర్), ముస్కు ఉపేందర్ రెడ్డి(గన్నేరవరం), ముక్కిస రత్నాకర్ రెడ్డి( బెజ్జంకి), కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి(ఇల్లంతకుంట)తోపాటు పార్టీ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏఐసీసీ పరిశీలకులు అశావహుల నుంచి అభిప్రాయాలు సేకరించారు.

## ఎన్ఎస్ఎస్ పీఓ లు సమాజ సేవలో విద్యార్థులను భాగస్వాములను చేయాలి కేయూ వీసీ ప్రతాప రెడ్డి

(తెలంగాణ పత్రిక ఆగస్టు 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం నగరంలోని గాయత్రి డిగ్రీ కళాశాల వేదికగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె. ప్రతాపరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల్లో సామాజిక సేవ పట్ల అవగాహన పెంచడం ప్రోగ్రాం ఆఫీసర్ బాధ్యత అని గుర్తు చేశారు. ఎన్ఎస్ఎస్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు ఇప్పుడు ఎన్ ఎస్ ఎస్ తో పాటు మేరా యువ భారత్ అనుసంధానమైంది అన్నారు. మై భారత్ ఎన్ఎస్ఎస్ అనుసంధానం వల్ల ఎక్కువ మంది విద్యార్థులను భాగస్వాములను చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ఎన్ఎస్ఎస్ పీఓ లు అందరూ గుర్తించి ఎక్కువ మంది విద్యార్థులను





సామాజిక సేవలో భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీఓ లకు అభినందనలు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఈసం నారాయణ మాట్లాడుతూ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు పెంచేందుకు యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని, ప్రతి యూనిట్ బాధ్యతగా పనిచేసి విద్యార్థులలో సామాజిక సేవ పట్ల అంకితభావంతో పనిచేయాలని తద్వారా గ్రామాలలో మరిన్ని సేవలను అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ , జిల్లా మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ , కొత్తగూడెం భద్రాద్రి జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆనంద్ బాబు , ప్రియదర్శిని డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ నవీన్ బాబు , గాయత్రీ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ కె సునీల్ కుమార్ , డైరెక్టర్ కుటుంబరావు , ఎన్ ఎస్ ఎస్ పీఓ ఎస్ జయప్రద , వివిధ కళాశాలల పీఓ లు పాల్గొన్నారు .

## గంభిరావుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

-విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన విధిగా పర్యటించాలి.. ఎస్పీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 14

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభిరావుపేట పోలీస్ స్టేషన్ మంగళవారం రోజున జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు,స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు,శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని,ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని అధికారులకు ఎస్పీ సూచించారు ఈసందర్భంగా



ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు.విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటిస్తు ప్రజలలో తస్సబంధాలు మెరుగు పర్చుకుంటు గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని ఆదేశించారు.పెట్రోలింగ్ సమయంలో రౌడి షీటర్స్ లని తనిఖీ చేయాలని,ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అనిల్ ,సిబ్బంది ఉన్నారు.

# త్రిమూర్తి సీడ్స్ వారి రైతు అవగాహన సదస్సు

-రైతు ప్రతి పంట పైన యాజమాన్యం పాటించాలి.

-5544 బెస్ట్ సీడ్స్ నెంబర్ వన్.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 14.

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం,వడపర్తి గ్రామం దగ్గర రైతు సంకూరి వీర కుమార్( 9866894228) వ్యవసాయ పొలంలో నాలుగు ఎకరాలు త్రిమూర్తి సీడ్స్ వారిTMRH 5544 రకం ఎకరాలు సాగు చేశాడు, మంచి దిగుబడి రావడంతో కంపెనీ ప్రతినిధులు డిస్టిక్ ఇంచార్జ్ మల్ల మధు ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు



నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ త్రిమూర్తి సీడ్స్ 5544 రకం చాలా బాగుంది అని ఒక్కొక్క కంకి సుమారు 450 వరకు గింజలు ఉన్నాయని ఎకరాకు 45 క్వింటాల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతు ఆశ బాగా వ్యక్తం చేశాడు ఈ సందర్భంగా రైతుని కంపెనీ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది రైతులు పాల్గొన్నారు. ఈ రకం సీడ్స్ డీలర్ ఈపొద్దటూరి రాజేశ్వర్ సీడ్స్ -ఫెర్టిలైజార్స్ మార్కెట్ యార్డు భువనగిరి షాపులో అందుబాటులో ఉంటాయని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగ నీరు రోడ్డు పాలు....

-పైపులైన్ పరిశీలించిన మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్..

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 14:

న్యూ బోయిన్ పల్లి బాపూజీ నగర్ చౌరస్తాలో మంచినీటి పైప్ లైన్ లో లీకేజీ ఏర్పడడంతో గత వారం రోజులుగా మంచినీరు వృధాగా రోడ్డు ఫాలో అవుతుంది. రోడ్డు గుండా పాడుతున్న మంచినీరు ఆ పక్కనే ఉన్న తమ అపార్ట్మెంట్ లోకి వచ్చి చేరుతుండడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అపార్ట్మెంట్ వాసులు మండిపడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కంటోన్మెంట్ బోర్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్ బాపూజీ నగర్ చౌరస్తాలో నెలకొన్న పరిస్థితులను పరిశీలించి, సమస్యను బోర్డు వాటర్ వర్క్స్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ దృష్టికి మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్ తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వెంటనే పైప్లైన్ మరమ్మతు పనులను పూర్తిచేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర సెమినార్కు ఎంపికైన తిరుమలాయపాలెం ఉపాధ్యాయులు

-తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి వారి మొదటి గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ రాష్ట్ర సెమినార్ కు ఎంపికైన

-పెసర ప్రభాకర్ రెడ్డి ఆర్టికల్ ఎంపిక

(తెలంగాణ పత్రిక ఆగస్టు 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ మరియు తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి వారుసంయుక్తంగా నిర్వహిస్తున్న విద్యార్థుల విద్యా పనితీరు మరియు కెరీర్ ఎంపికలపై కౌన్సెలింగ్ ప్రభావం అనే అంశంపై ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర సెమినార్ కు పెసర ప్రభాకర్ రెడ్డి రాసిన ఈరోజు నేర్చుకోండి - రేపు నాయకత్వం వహించండి అనే ఆర్టికల్ ఎంపిక అయింది. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర సెమినార్కు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, మేధావుల నుండి మొత్తం 105 పరిశోధన ఆర్టికల్స్ తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలిలి కి అందినాయి. వీటిని నిపుణుల బృందం క్షుణ్ణంగా పరిశీలించి 30 మందిని ఎంపిక చేసింది. ఈ ఎంపిక చేసిన వారిలో ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం, తిరుమల పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న పెసర ప్రభాకర్ రెడ్డి ఈరోజు నేర్చుకోండి - రేపు నాయకత్వం వహించండి అని ఆర్టికల్ ఎంపికైంది అని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి డైరెక్టర్ శ్రీ రమేష్ ఉత్తర్వులు పంపినారు. ఎంపికైన అభ్యర్థులు తమ పేపర్స్ ను ఈనెల 15వ తారీకు అనగా బుధవారం తెలంగాణ రాష్ట్ర విద్యా శిక్షణ మరియు పరిశోధన మండలి వారి కార్యాలయంలోని గోదావరి ఆడిటోరియంలో తమ తమ పేపర్స్ ను విద్యావేత్తలు ,మేధావులు, అధికారుల ఎదుట ప్రజెంట్ చేయాలని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి వారు గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ పై నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర సెమినార్కు పెసర ప్రభాకర్ రెడ్డి వ్యాసం ఎంపిక కావడం పట్ల తిరుమలాయపాలెం మండలం ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ వరంగల్ ఆర్ జెడి సత్యనారాయణ రెడ్డి ఎంఈఓ శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నరేందర్, నాగేశ్వరరావు, ఉమాదేవి, శ్రీనివాసరావు, రఘుబాబు, ప్రసాద్, గోపమ్మ, హనుమంతు, హమీద్, శేషఫని, కృష్ణకళ, శోభన, విజయలక్ష్మి, శ్రీదేవి, శ్యాం కుమార్, తదితరులు అభినందనలు తెలిపారు.

# డిగ్రీ ఫస్ట్ ఇయర్ విద్యార్థులపై ఫీజుల భారాన్ని తగ్గించాలి... పి డి ఎస్ యు

-కాకతీయ యూనివర్సిటీ VC ప్రతాప్ రెడ్డి కి వినతి

-ఫీజులు తగ్గించకపోతే ఆందోళన చేపడుతాం..

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పీజీ కళాశాలలో కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రతాప్ రెడ్డి కి వినతిపత్రం అందజేయడం జరిగింది పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ కేయూ పరిధిలో డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను తగ్గించాలని పిడిఎస్యు గోకనపల్లి మస్తాన్ ప్రభుత్వాన్ని కోరారు కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్,ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలో డిగ్రీ కోర్సులు 2025-26 ప్రవేశాలు పొందిన ఫస్ట్ ఇయర్ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు వివిధ రకాల ఫీజులను ప్రభుత్వం భారీగా పెంచి పేద విద్యార్థులపై భారాన్ని మోపింది అని అన్నారు. ఒక్కో విద్యార్థికి రిజిస్ట్రేషన్ ఫీజు గతంలో 80 ఉండగా ఇప్పుడు 1200 రూపాయలకు పెంచారు. రికగ్నేషన్ ఫీజు గతంలో 400 ఉండగా ఇప్పుడు 800 కు ఐ యు డి ఎఫ్ ఫీజు గతంలో 60 ఉండగా ఇప్పుడు 300 కు ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఫీజు గతంలో 50 ఉండగా ఇప్పుడు 200 కు పెంపుదల చేసి విద్యార్థులపై తీవ్ర భారాన్ని మోపారు. ఒక్క పరీక్ష ఫీజు మాత్రమే 750 గతంలో మాదిరిగానే యధావిదంగా కొనసాగిస్తున్నారు.గతంలో ఒక్కొక్క విద్యార్థి ఆయా అన్ని రకాల ఫీజుల కింద 1340 చెల్లించేవారు.ఇప్పుడు ఏకంగా ఆ ఫీజులు అన్ని కలిపి 3,250 కి పెంపుదల చేశారు.గతం కంటే ఒకేసారి ఒక్కో విద్యార్థిపై 1910 రూపాయలు ఫీజు భారం పడుతుంది. ఒకేసారి ఇంత భారీ మొత్తంలో పెంచిన ఫీజులతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, పేద విద్యార్థులు ఏమాత్రం కట్టలేనటువంటి ఫీజుల భారాన్ని విద్యార్థులపై ప్రభుత్వం మోపడం సరికాదని తక్షణమే ప్రభుత్వం పున:ర ఆలోచించి ఫీజుల భారం తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఖమ్మం డివిజన్ కార్యదర్శి రాము అభి అజయ్ చందు వేణు రాజశేఖర్ సతీష్ తదితులు పాల్గొన్నారు

# బాలికలు చదువుతోపాటు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

-జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ నాగమణి

కామారెడ్డి, అక్టోబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లామహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ గర్ల్ చైల్డ్ డే ను పాల్వంచ జడ్పీహెచ్ఎస్ స్కూల్లో నిర్వహించడం జరిగినది ఈ సందర్బంగా బాలిక పేరు మీద వచ్చిన ముఖ్య అతిథులు ఒక్కొక్క మొక్కను నాటడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ టి నాగరాణి మాట్లాడుతూ బాలికలకు ఉన్న హక్కులు చట్టాలను గురించి వివరించడం జరిగినది అదె విదంగా న్యాయ పరమ గ ఉన్న ఏయ అనుమానలు వారు తిరుస్తాం అని చెప్పడము జరిగినది . ట్రైని డిప్యూటీ కలెక్టర్ రవితేజ గారు మాట్లాడుతూ బాల బాలిక ల మధ్య జెండర్ ఈక్వాలిటీ సంబందించి అవగాహన ఎవ్వలి అని ఆడ పిల్లలను అన్ని రంగాలలో సమాన అవకాశాలు ఉండాలి అన్నారు. జిల్లా మహిళా సంక్షేమ అదికరి మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువు తో పాటు భయం లేకుండా ఉన్నత శికరాలు అదిరోహించాలీ అని కల్పన చావ్లా, సునీత విలియమ్స్ లాంటి ఎంతో మంది ల అంతరిక్ష ప్రయాణం వరకు సాగాలి అని అన్నారు ఈ కార్యక్రమ లో బాగంగా జిల్లా మహిల సాదికరత కేంద్రము వారు బేటీ బచావో బేటీ పడవో పథకము లో బాగంగా విద్యార్థులకు స్యానిటరి ప్యాడ్ లు ముక్య అతిత్తుల చేతుల మీదు గా అందించారు ఈ సందర్బంగా ఋతు స్రావం సంబందిచిన అంశాలు విద్యార్థులకు సూచించారు అనంతరము ఇంటర్నేషనల్ గర్ల్ చైల్డ్ దే ను పురస్కరించుకొని నిర్వహించిన గేమ్స్ లో విజేతలకు బహుమతులు అందించి , బ్రున హత్యలకు వ్యతిరేకం అనే పోస్టర్ ఆవిష్కరణ జరిగినది ఎంపీడీవో ఎంఈఓ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో అతిధులు గా దోమకొండ సి డి పి ఓ రోచిశ్మ పాల్వంచ ఎమ్ ర్ ఓ హిమ బిందు , యం పి డి ఓ శ్రీనివాస్ మండల ప్రత్యేక అదికరి శ్రీపతి గారు మరియు జిల్లా మహిళా సాదికరత కేంద్రం సిబ్బంది సఖి బాల రక్ష బావన్ సిబ్బంది జిల్లా న్యాయ సేవ సమితి సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు మొదలగు వారు పాల్గొన్నారు .

# కామారెడ్డి జిల్లాలోమద్యం షాపులకు 193 దరఖాస్తులు

-జిల్లా ఎక్సైజ్ సూపర్ ఇంటెండెంట్ హనుమంతరావు

కామారెడ్డి ,అక్టోబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో 39 మద్యం షాపులకు మంగళవారం నాటికిమద్యం షాప్ ల దారాఖాస్తుల ప్రక్రియ 193 దరఖాస్తులు వచ్చాయని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంతరావు తెలిపారు.2025-2027 సంవత్సరానికి మద్యం దుకాణాలకు మొత్తం (193) దరఖాస్తులు రావడం జరిగింది. కామారెడ్డి స్టేషన్ ఫరిది లో మొత్తం 15వైన్ షాప్లకు గాను 54దరఖాస్తులు వచ్చాయి. దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం8 వైన్ షాప్లకు 32దరఖాస్తులు వచ్చాయి. ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 07 వైన్ షాప్లకు 25దరఖాస్తులు వచ్చాయి. బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 09వైన్ షాప్లకు గాను 44దరఖాస్తులు వచ్చాయి. బీచుకుందా స్టేషన్ పరిధిలో మొత్తం 10వైన్ షాప్లకు గాను 38దరఖాస్తులు వచ్చాయి. ఈ రోజు వరకు కామారెడ్డి జిల్లాలో 49వైన్ షాప్ లకు 193దరఖాస్తులు వచ్చాయని జిల్లా ఎక్సైజ్ సూపర్ ఇంటెండెంట్ హనుమంతరావు తెలిపారు.

# డి సి సి, కాంగ్రెస్ అధ్యక్ష పదవి బెల్లం శ్రీనివాస్ కు ఇవ్వాలని ఏఐసీసీ ఇన్చార్జ్ శ్రీ మహేంద్ర జి కి వినతి పత్రం అందజేసిన జిల్లా కాంగ్రెస్ బృందం

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ తిరుమలాయపాలెం మండలానికి చెందిన బెల్లం శ్రీనివాస్ గారు గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ వస్తున్నారు. గత ఆరు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం మండల పార్టీ అధ్యక్షుడుగా ఎనలేని కృషి చేసి మంచి మెజారిటీనీ అందించారు. వారు ప్రత్యక్షంగా మండల ప్రజల మనసు గెలిచి సొసైటీ డైరెక్టర్ గా, ఎంపిటిసీగా,సర్పంచ్ గా, జెడ్పీటీసిగా విజయం సాధించారు తెలంగాణ రాష్ట్ర జెడ్పిటిసిల సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు . గత పదేళ్లుగా అధికార పార్టీకి చెందిన వారు అనేక ఇబ్బందులకు గురి చేసిన, ఎన్నో ప్రలోభాలకు యత్నించినా, పార్టీ మార్పు కోసం ప్రయత్నించినా, నమ్ముకున్న కార్యకర్తల కోసం, కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ కోసం, పార్టీ మారకుండా పార్టీకి సేవ చేస్తున్నారు. గత జిల్లా పరిషత్ ఎన్నికల్లో డబ్బు, అధికారాన్ని అడ్డుపెట్టుకున్న, జిల్లాలో గెలిచిన మూడు స్థానాల్లో తిరుమలాయపాలెం మండలం నుంచి 900 ఓట్ల మెజారిటీ తో కాంగ్రెస్ జెండా ఎగరేశారు.బెల్లం శ్రీనివాస్ సేవలకు తగిన గౌరవం ఇచ్చి ఇంకా మరింత సేవాలందించటానికి కాంగ్రెస్ అధిష్టానం డీసీసీ పదవి ఇవ్వాలని దరఖాస్తు ను అందజేశారు ఈ పొంగులేటి క్యాంపు ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి ప్రముఖ న్యాయవాది రామ సహాయం అరవింద్ రెడ్డి మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ షేక్ కరీం నల్లబెల్లి లింగన్న అజ్మీర బాలాజీ ఉపేందర్ సుదర్శన్ ఖాదర్ బాషా వెంకటేశ్వర్లు షేక్ నజీర్ మండల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కల్లు గీత కార్మిక సంఘం వలిగొండ మండల 4వ మహాసభను జయప్రదం చేయండి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 14.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఈనెల 18వ తేదీన సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగే కల్లుగీత కార్మిక సంఘం వలిగొండ మండల మహాసభను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మికసంఘం రాష్ట్ర కమిటి సభ్యులు మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు లు పిలుపునిచ్చారు ఈరోజు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కల్లుగీత కార్మికులను కలిసి కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం, కోశాధికారి పలుసం స్వామి, నాయకులు రేఖల లక్ష్మీనారాయణ కొండూరు సత్తయ్య ,గ్రామాలలోని సొసైటీ అధ్యక్షులు కల్లుగీత కార్మికులు పాల్గొనడం జరిగింది.

# పరంజ్యోతి భగవాన్ ఆలయంలో అన్నదానం



కామారెడ్డి, అక్టోబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భగవాన్ ఆలయం కామారెడ్డిలో మంగళవారం రోజున ఆరోగ్య పూజ సందర్భంగా శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ల దివ్యపాదుకలకు అభిషేకం మరియు అర్చన నిర్వహించడం జరిగింది మరియు పూజ అనంతరం భక్తులకు పరంజ్యోతి భగవతీ భగవానులకు సమర్పించిన సోమజలాలను ఆరోగ్య తీర్థముగా భక్తులకు అందజేయడం జరిగింది పూజ అనంతరం అన్న ప్రసాదా వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దాదాపుగా 200 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది నేటి అన్న ప్రసాద వితరణ కామారెడ్డి వాస్తవ్యులు శ్రీమతి మురికి భాగ్యమ్మఅన్న ప్రసాద వితరణ దాతలుగా ముందుకు రావడం జరిగింది ఇట్టిమహత్కార్యంలో అన్న ప్రసాద వితరణ దాతగా ఈ దంపతులు ముందుకు వచ్చి అన్న ప్రసాద వితరణచేయడం అభినందనీయం శ్రీ పరంజ్యోతి మానవ సేవా సమితి పక్షాన వారికి వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఇలాంటి మహత్కార్యం లో పాల్గొనడానికి దాతలు ముందుకు రావలసిందిగా మానవ సేవ సమితి పక్షాన దాతలకు ఇదే మా ఆహ్వానం అన్నదాత సుఖీభవ ఈ కార్యక్రమంలో భక్తులు సేవకులు పాల్గొన్నారు.

# 17న అతిథి అధ్యాపక పోస్టులకు ఇంటర్వ్యూలు

లక్షెట్టిపేట, అక్టోబర్ 14, తెలంగాణ పత్రిక:



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు ఈ నెల 17న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్ సి ఓ షేరు శ్రీధర్, ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం లు తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో పీజీ లో 55 శాతం మార్పులు కలిగిన వారు అర్హులన్నారు. నెట్, సెట్ పీహెచ్డీ లతో బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వారి యొక్క సర్టిఫికెట్లతో 17న కళాశాలలో నిర్వహించే డెమో క్లాసులకు హాజరు కావాలన్నారు.

# రేషన్ డీలర్స్ సంఘం ఆర్థిక సాయం

చిగురుమామిడి,అక్టోబర్ 14(తెలంగాణ పత్రిక)



చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బురికి హనుమంతు ఇటీవల మృతిచెందారు.ఈ నేపథ్యంలో మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.తోటి రెషన్ డిలర్ హనుమంతు కుటంబానికి అండగ ఉంటామని వారు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు, తాళ్లపల్లి భాస్కర్ కార్యదర్శి తాళ్లపల్లి సుజాత తిరుపతి దుస్స రాజమణి జవ్వాజి రాములు రావుల బ్రహ్మం కాటం అనిల్ వివిధ గ్రామాల రేషన్ డీలర్స్ పాల్గొన్నారు.

# కూతురిపై అత్యాచారం చేసిన తండ్రికి ఏడేళ్లు జైలు శిక్ష

కామారెడ్డి ,అక్టోబర్ 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కూతురిపై అత్యాచారం చేసిన తండ్రికి ఏడేళ్ల జైలుశిక్ష విధిస్తూ కామారెడ్డిజిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్ తీర్పునిచ్చారు. జైలు శిక్షతో పాటు రూ.30వేల జరిమానా విధించారు. వివరాల్లోకి వెళ్తే.. ఈ ఏడాది జనవరిలో సంక్రాంతి సెలవుల్లో భాగంగా బాన్సువాడలోని ఓ హాస్టల్లో విద్యార్థులు స్వగ్రామాలకు వెళ్లారు. తిరిగి జనవరి 18న విద్యార్థులంతా హాస్టల్కు చేరుకోగాఓ విద్యార్థిని మాత్రం మూడురోజులు ఆలస్యంగా హాస్టల్కు వచ్చింది. అయితే అదేరోజు ఈ విద్యార్థినిని మెడికల్ చెకప్కు తీసుకెళ్లాలని ఆమె బాబాయ్ కోరాడు. దీంతో అనుమానం వచ్చిన హాస్టల్ హెడ్మాస్టర్ విద్యార్థిని ప్రత్యేకంగా పిలిచి మాట్లాడగాసంక్రాంతి సెలవుల్లో ఇంటికి వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన తండ్రి బలవంతంగా తనపై అత్యాచారం చేశాడని తెలిపింది. వెంటనే హెడ్ మాస్టర్ పోలీసులకు ఫిర్యాదు చేయగాపోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల విచారణలో విద్యార్థిని తండ్రిని నేరస్తుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు. విచారణ అనంతరం పోలీసులు కోర్టులో సాక్షాధారాలు సమర్పించారు. సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి వరప్రసాద్ నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్ష రూ.30వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

# 143 అనాధ శవాలకు ఇందూరు యువత చివరి మజిలీ

-మరో రెండు శవాలకు అంత్యక్రియలు



నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 14, (తెలంగాణ పత్రిక)

నిజామాబాద్ లోని ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ మానవత్వం చాటుతోంది.. ఒకటి కాదు రెండు కాదు ఇప్పటివరకూ 143 అనాధ శవాలకు అంత్యక్రియలు జరిపించింది.. కరోనా లో కూడా పెద్ద మనసు చాటి ధైర్య సాహసాలతో చివరి మజిలీ కి తోడుగా నిలిచారు సంస్థ సభ్యులు.. మంగళవారం కూడా నిజామాబాద్ నగరంలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన గుర్తు తెలియని రెండు అనాధ శవాలకి దేవి దియేటర్ ప్రక్కన గల సార్వజనిక్ స్మశాన వాటికలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు.. 1వ ఠాణా పోలిస్ సిబ్బంది అనుమతితో ఈ అంత్యక్రియలను సంప్రదాయ పద్ధతిలో జరిపారు.. ఈ రెండింటితో ఆ సంఖ్య 143 కు చేరుకుంది.. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, కోశాధికారి జయదేవ్ వ్యాస్, దర్శనం రాజు,మద్ది గంగాధర్, రవి,నరేష్ రెడ్డి, 1వ ఠాణా పోలిస్ సిబ్బంది రాజ్ గోపాల్ పాల్గొన్నారు..

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన



కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 14.

కోటగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కోటగిరి ఎస్సై సునీల్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై మాదకద్రవ్యాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమం సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ....విద్యార్థులు గంజాయి సిగరెట్లకు మత్తు పదార్థాలకు అలవాటు పడి ఆరోగ్యాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు. చెడు అలవాట్లకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థినిలు విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రుల కోరిక నెరవేర్చి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్, కళాశాల అధ్యాపకులు పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి
-వ్యవసాయ శాఖ,మిల్లర్స్,సివిల్ సప్లయ్ అధికారులతో అవగాహన సదస్సు

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక):-





ధాన్యం సేకరణలో అక్రమాలకు తావ్వివకుండా,రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా కొనుగోళ్ళు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో వానాకాలం పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి కొనుగోలు కేంద్రాల అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు,మిల్లర్స్,సివిల్ సప్లయ్ అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజన్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే విషయంలో అక్రమాలకు తావిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు.జిల్లాలో 34 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,దాదాపు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని,జిల్లాలో 6 లక్షల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా,పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు.అధికారులు,ధాన్యం సేకరణ ప్రక్రియలో బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.అన్ని శాఖలతో పరస్పర సమన్వయం పెంపొందించుకుని వరి ధాన్యం కొనుగోళ్ళు సజావుగా జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు.ప్రతి కొనుగోలు కేంద్రానికి తప్పనిసరిగా అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేస్తూ,ఆ కేంద్రంలోనే ధాన్యం కోనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి కేంద్రంలోనూ తాగునీరు,తగిన నీడ వంటి కనీస వసతులు అందుబాటులో ఉండాలని,నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి,శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.పచ్చి ధాన్యం కోయకుండా రైతులను,హార్వేస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలన్నారు.ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని,ధాన్యం ఎగుమతులు,దిగుమతులు వెంట వెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు.అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు,గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని,బాగా ఆరబెట్టిన,శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు.తూకం యంత్రాలు,గ్రెయిన్ క్యాలిపర్స్,తేమ కొలిచే యంత్రాలు వంటివి సరిపడా అందుబాటులో ఉండాలన్నారు.క్రాప్ బుకింగ్,ధాన్యం సేకరణ వివరాలను వెంట వెంటనే నమోదు చేస్తూ,రిజిస్టర్లను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు.ట్రక్ షీట్లలో అవకతవకలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తున్నామని,అయితే గన్నీ బస్తాల పంపిణీ ఇష్టారీతిన కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి ధాన్యం తరలించిన రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్లకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని,ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని,క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో డీఎస్ఓ వనజాత,సివిల్ సప్లైస్ డీ.ఎం హరీష్,డీసీఓ సుధాకర్,జిల్లా వ్యవసాయ అధికారి ఉష,వ్యవసాయ శాఖ అధికారులు,మిల్లర్స్ కొనుగోలు కేంద్రాల అధికారులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న ములకలపల్లి రాయల్ ఫంక్షన్ హాల్ లో జరిగే గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా 4 వ మహాసభలను విజయవంతం చేయండి

-మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి.
-గ్రామ పంచాయతీ కార్మికుల కు ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు తక్షణమే చెల్లించాలి.
-గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు చిక్కుల శ్రీను, గంటా శ్రీనివాసరావు

ములకలపల్లి అక్టోబర్ 14 తెలంగాణ పత్రిక



ఈ నెల 18 తేదిన శనివారం ములకలపల్లి రాయల్ ఫంక్షన్ హాల్ లో జరిగే గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ 4వ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కార్యదర్శులు చిక్కుల,శ్రీను గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. గ్రామ పంచాయతీ కార్మికుల కు ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల కు వేతనాలు పెంచాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారించడంలో విఫలం అయిందని గ్రామ పంచాయతీ కార్మికుల అంటే ప్రభుత్వానికి ఎందుకు అంత కక్ష సాధింపు చర్య పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, మట్టి ఖర్చులు 50 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మహా సభలు అతి ముఖ్యమైన మహా సభలు ఈ మహా సభలలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారానికి భవిష్యత్తు పోరాటాలకు రూప కల్పన చేస్తారని ఈ మహా సభలలో గ్రామ పంచాయతీ కార్మికులు అతిధిక సంఖ్య పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కోశాధికారి వర్క రుక్మధరావు, నాయకులు మేకల రమేష్, పసుపులేటి రామారావు, కమ్మంపాటి నాగరాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్లేడు “సిఎస్ఐ” చర్చి పదో వార్షికోత్సవం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలోని సిఎస్ఐ చర్చి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని పదో వసంతం లో అడుగుపెట్టిన సందర్భంగా గ్రామంలో క్రైస్తవ సంఘం ఆనందోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ పాస్టర్ రెవరెండ్ పరిమళరావు (అయ్యగారు) రేఖ (అమ్మగారు) ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దేవుని ఆశీర్వాదాలతో చర్చి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహిళలు, పురుషులు, యువత, చిన్నారులు ఏసు ప్రభువుకు గీతాలు సమర్పించి, చర్చిని పండుగ వాతావరణంగా మార్చారు. పాస్టర్ మాట్లాడుతూ, “ఈ దేవాలయం విశ్వాసుల ప్రేమ, ప్రార్థనలతో నిర్మించబడింది. పదో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ చర్చి దేవుని కృపతో మరింత సేవా కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా ప్రార్థిద్దాం” అన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు జరిపి, విశ్వాసులు సమిష్టిగా దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. వేడుకల అనంతరం రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేసి అందరూ ఆనందంగా భోజనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కీసర సంకీర్తన రెడ్డికి మహిళ సంఘస్తులు చేతుల మీదుగా సన్మానం చేశారు. కార్యక్రమంలో పాస్టర్ సెక్రటరీ గండమల్ల సుందరరావు, సువార్త సేవకులు గడమల్ల యేసయ్య, రిపోర్టర్లు కామల్ల వీరయ్య, మెట్టు రుద్రరాజు, కామల్ల కిరణ్, గండమల్ల రవీందర్, నేతగాని అక్షయ్, కామల్ల రామన్న, సైదులు, సందీప్, నేతగాని సురేష్, సంఘస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక శ్రీమంతాలు,అన్న ప్రసాలు

అక్టోబర్ 14 ఖమ్మం నగరం (తెలంగాణ పత్రిక)






ఖమ్మం అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు గోపాలపురం సెక్టార్ పరిధిలో పోషణ మాసం సందర్భంగా షెడ్యూల్ ప్రకారం ప్రీ స్కూల్, ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాల్లో సంయుక్తంగా ఆటల పోటీలు మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు సామూహిక శ్రీమంతాలు మరియు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ప్రీ స్కూలుకు సంబంధించిన యాక్టివిటీ మెటీరియల్ ను ప్రదర్శించడం జరిగింది పిల్లలు వివిధ ఫ్యాన్సీ డ్రెస్సుల్లో ప్రదర్శనలలో పాల్గొన్నారు వివిధ పౌష్టిక ఆహారాలు ప్రదర్శన చేయడం జరిగింది ఐసిడిఎస్ యాక్టివిటీ సింబల్స్ రంగోలి ద్వారా ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీపీవో మాట్లాడుతూ గర్భిణీ సమయంలో జాగ్రత్తలు ప్రీస్కూల్ ప్రాధాన్యత పౌష్టికాహారం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 9వ డివిజన్ కార్పొరేటర్ షేక్ జాన్బి, సిడిపిఓ బి, వీరభద్రమ్మ, సూపర్వైజర్ ఎం.కోటేశ్వరి, బ్లాకు కోఆర్డినేటర్ లలిత మరియు పన్నులు ఏఎన్ఎం,ఆశ, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు